శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౨౯. { విక్రమ మార్గశిరఫాల్గునమాసములు. } సంచిక ౫-౬.



కా కి నా డ :

పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-౦-౦.

1940 డిశెంబరు-1941 మార్చి.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౨౯. { విక్రమ మార్గశిరఫాల్గునమాసములు. } సంచిక ౫-౬.



కాకినాడ:

పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోస్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-౦-౦.

1940 డిశెంబరు-1941 మార్చి.

విషయసూచిక.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౨౯. { విక్రమ మార్గశిరఫాల్గునమాసములు. } సంచిక ౫.౬.

కీ. శే. కళాప్రపూర్ణ జయంతి రామయ్యపంతులుగారు.

శ్రీ పిఠాపురం మహారాజాగారి సందేశము.

శ్రీ జయంతి రామయ్యపంతులుగారు మాకు చిరకాలమిత్రులు. నిరుపమానపాండితీసంపన్నులు. ఆంధ్రసాహిత్యపరిషత్తు సంస్థాపనకు మూలపురుషులువారే. శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటువునకు గౌరవసంపాదకులుగనుండి శ్లాఘనీయమగు సేవఁజేసిరి. ఆంధ్రసారస్వతమునకు వీరాచరించిన సేవ యమూల్యము.

శ్రీ పిఠాపురం యువరాజాగారి విచారము.

శ్రీ జయంతి రామయ్యపంతులుగారి మరణవార్త నాకత్యంత విచారము గొల్పుచున్నది. మాకుటుంబమునకు వారెంతయో సన్నిహిత స్నేహితులగుటచే వారిమరణమువలన మాకు తీరనినష్టము వాటిల్లినది. శ్రీ పంతులుగారు గొప్పవిద్వాంసులు సాహిత్యపరులు. వారిమరణము వలన సాహితీప్రపంచమునకు గొప్ప లోటుగలిగినది. ఇది యెన్నటికిని భర్తీచేయుట కష్టతరము. (ఆంధ్రపత్త్రికనుండి.)

కీ. శే. జ. రామయ్యపంతులుగారు.

ఆంధ్రసాహిత్యపరిషత్ప్రతిష్ఠాపకులలో నొకరును, నిరంతరవాఙ్మయసేవాధురంధరులును, వివిధగ్రంథనిర్మాతలును, కళాప్రపూర్ణ బిరుదాంకితులునగు (శ్రీ) జయంతి రామయ్యపంతులుగారు 9-2-41 తేదిని దివంగతులగుట మిక్కిలి సంతాపకరమగు విషయము. ఆంధ్రదేశచరిత్రమునందును, వాఙ్మయమునందును, వీరి యద్వితీయసేవనుగూర్చి తెలియని యాంధ్రులుండు టరుదనియే మానమ్మకము. కీ. శే. గిడుగు రామమూర్తిపంతులుగారి వ్యావహారికభాషావాదమును నిరసించుచు, గ్రాంథికభాషోద్ధరణమునకై వీరు తమజీవితసర్వస్వమును ధారపోసియున్నారు. ఆ సందర్భమున వీరిపేరు ఆంధ్రదేశమునందంతటను మాఱుమ్రోఁగియుండుట సర్వజనైకవేద్యము.

వీరు అమలాపురముతాలూకా ముక్తేశ్వరగ్రామమున 18-7-60 ని జన్మించిరి. జననంబాదిగఁ బదునాల్గు వత్సరములవఱకు వీ రచ్చటనే యారాధ్యబ్రాహ్మణులగు చాగంటి వీరభద్రయ్యగారియొద్ద విద్యను నేర్చి, తరువాత నాంగ్లవిద్యాభ్యాసమునకై వీరి యన్నయగు పేరయ్యశాస్త్రిగారి ప్రోత్సాహమున రాజమహేంద్రవరమునకుఁ జనిరి. అట 1882 వ పట్టపరీక్షయందు తీర్ణులై, పీఠికాపురమున మహారాజావారిపాఠశాలయందు 1884 వఱకుఁ బ్రధానోపాధ్యాయులుగ నుండి, న్యాయవాదిపరీక్షకుఁ జదువుటకై మదరాసునకు వెళ్లిరి. న్యాయవాదిపరీక్షయందు తీర్ణులై, మదరాసు ప్రభుత్వమువారి రివిన్యూశాఖయందుఁ బ్రవేశించి యచిరకాలముననే 'డిప్యూటీకలెక్టరు' ఉద్యోగమును బడసి, 1911 వ సంవత్సరప్రాంతమున మూఁడు సంవత్సరములు ప్రెసిడెన్సీమేజస్ట్రేటుపదవియందుండి, 1917 సంవత్సరమున నుపకారవేతనమును బొందిరి.

వీరు మండలాధికారిగ వేర్వేఱు జిల్లాలయందుండుకాలమున వీరాంధ్రదేశమునఁగల పెక్కుశాసనములకుఁ బ్రతిబింబములఁ దీయించి "ఎపిగ్రాఫియా యిండికా" మున్నగు పత్త్రికలయందుఁ బ్రకటించియుండిరి ప్రథమమున 1891 సంవత్సరమున కాటయవేముని తొత్తరమూడి శాస

నమును బ్రకటించి, తరువాత యిమ్మడి నరసింహరాయల దేవులపల్లి శాసనము, యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము, మల్లాపుర శాసనము, నందంపూడి శాసనము మొదలగువానిని చారిత్రకవిషయపరిశోధనలతోఁ బ్రకటించియుండిరి. మఱియుఁ బ్రాచీనాంధ్రశాసనములఁగల పద్యములనమకూర్చి యాంధ్రమునఁ శాసనపద్యమంజరి యను గ్రంథమును రెండుభాగములుగఁ బ్రకటించియుండిరి. ఇది భాషాస్వరూప మెఱుంగఁ గోరువారికి మిక్కిలి నుపయోగకరము. మఱియు నిటీవల గవర్నమెంటు శాసనపరిశోధకశాఖవారి కోరికపైన దక్షిణదేశపుటాంధ్రశాసనములఁ బదియవసంపుటముగఁ బ్రకటించుటకు మొదలుపెట్టిరి. అది యిప్పుడు ముద్రణము నందుచున్నది. శ్రీ పంతులుగా రాగ్రంథమునకు విపులమగు పీఠికను వ్రాయు ప్రయత్నములోనుండఁగనే కీర్తిశేషులగుట యాంధ్రుల దురదృష్టమని చెప్పనగును. ఆంధ్రదేశచరిత్రరచనమున కీ. శే. కొమఱ్ఱాజు లక్ష్మణరావుగారు, శ్రీ రామయ్యపంతులుగారు, కీ శే. చరిత్రచతురానన చిలుకూరి వీరభద్రరావుగారును ముఖ్యులు. వీరి చారిత్రకపరిశోధనలను, పద్ధతులను గైకొనియే నేఁటి యువకులు పరిశోధనల జరుపుచున్నట్టు మనకందఱకును దెలిసినవిషయమే. వీరు తాము సంపాదించిన శాసనప్రతిబింబములలోఁ గొన్నిటిని ఆంధ్రవిశ్వవిద్యాలయమునకుఁ, గొన్నింటిని సాహిత్యపరిషత్తునకును, మఱికొన్నింటిని ఆంధ్రేతిహాసమండలివారికి నొసంగియున్నారు.

వీరు మదరాసున బ్రెసిడెన్సీమేజస్ట్రేటు పదవియం దున్నప్పుడు శ్రీ శ్రీ శ్రీ పీఠికాపురము మహారాజావారిని, బొబ్బిలి, వేంకటగిరి సంస్థానాధీశ్వరులను బ్రోత్సహించి, వంగీయసాహిత్యపరిషత్తురీతి నాంధ్రదేశమున నొకసాహిత్యపరిషత్తు నేర్పఱిచి యమూల్యమగుముద్రితాముద్రిత గ్రంథసంచయమును సంపాదించిరి. మఱియు నాంధ్రభాషకు సమగ్రమగు నిఘంటు వెద్దియును లేకుండుటచే, నద్దానిని రచింపఁజేసి ప్రచురించుటకై శ్రీ శ్రీ శ్రీ పీఠికాపురాధీశ్వరుల యుదారమగు ధనసాహాయ్య

మున నిఘంటు రచనా సంఘము నేర్పఱచిరి. వీరి కార్యదీక్షవలనను, శ్రీరాజావారి యౌదార్యమువలనను శ్రీసూర్యరాయాంధ్ర నిఘంటువు ముద్రణభాగ్యము నందుటయేగాక యందు రెండు సంపుటములు వెడలియున్నవి. మూఁడవది ముద్రణము నొందుచున్నది. నిఘంటురచనావిషయమై వీరు ముఖ్యసంపాదకులుగ నుండి కిట్టెలు, గండర్టు మొదలగు సుప్రసిద్ధనిఘంటుకారులయత్నమును దృక్పథమున నునిచికొని యద్వితీయమగు శ్రద్ధతో విషయపరిశోధనము గావించుచు నిఘంటునిర్మాణమును సాగించియున్నారు. నిఘంటునిర్మాణపద్ధతినిగూర్చి Dravidian Lexicography అను గ్రంథమునుగూడ రచించియున్నారు. ఆమహోద్యమము పూర్తికాకుండఁగనే శ్రీ పంతులుగారు కీర్తిశేషులగుట యాంధ్రులకు సంతాపకరమగు రెండవ విషయము.

మఱియు నాంధ్రసాహిత్య పరిషత్ప్రతిష్ఠాపనము మొదలు వీరు కార్యనిర్వాహకసభాధ్యక్షులుగానుండి పరిషత్కార్యముల నతిదీక్షతో నిర్వహించుచు, వివిధామూల్యగ్రంథప్రకటన మొనర్చుచు, సాంవత్సరిక సభల జరుపుచు, సారస్వతచర్చలఁ బాల్గొనుచు తమజీవితమును గడపియున్నారు. నన్నెచోడుని కాలనిర్ణయము, అఱవమునఁగల వింతయక్కరము, బమ్మెరపోతన, భీమకవి జన్మస్థానము, కాకతీయులు క్షత్రియులా? మున్నగు విషయములను గూర్చి పరిషత్పత్త్రికయం దమూల్యములగు వ్యాసరాజములఁ బ్రకటించుటయేగాక యాంధ్రభాషాచరిత్రమున కుపయోగకరములగు రాయవాచకము, ప్రతాపచరిత్రము, తొండమాన్వంశావళి మున్నగుచారిత్రకగ్రంథములను, కవిజనాశ్రయము, ధాతుమాల, బాలసరస్వతీయము, లక్షణసారసంగ్రహము మొదలగు లక్షణగ్రంథములను, చంద్రభానుచరిత్రము, విప్రనారాయణచరిత్రము మొదలగు ప్రబంధములను బత్త్రికలోఁ బ్రకటింపఁజేసిరి. వీరి ప్రోత్సాహమువలనను, నిరంతరకార్యదీక్షవలనను ఆంధ్రసాహిత్యపరిషత్తు, ఆంధ్రవాఙ్మయప్రపంచమునకుఁ దనశక్తికొలఁదిభాషాసేవను జేసియున్నది. పరిషత్తున కొకవిపు

లమగు భవనమును నిర్మాణమొనర్చి, యితోఽధికభాషాసేవకై ధనము సంపాదించి యీసంస్థ నద్వితీయముగ నొనర్పవలెనని పలుమాఱు స్మరించుచు వీరు భౌతికదేహమును విడనాడిరి. ఆంధ్రులు తమదేశమునందును భాషయందును నభిమానమును వహించి శ్రీ పంతులుగారి యాశయములఁ గొనసాగింతురని యాశించుచున్నాము.

శ్రీ రామయ్యపంతులుగారు కేవలము విమర్శకవ్యాసములు వ్రాయుటయేగాక యాంధ్రభాషాకవిత్వమును జక్కఁగ నలవఱచుకొని పెక్కుగ్రంథములను రచించియున్నారు. అందు, ఉత్తరరామచరితము, చంపూరామాయణము, అమరుకమును జక్కని పద్యగద్యముల వీరాంధ్రీకరించియున్నారు. మఱియు ముక్తీశ్వరశతకము, బాలరామాయణమును రచించియుండిరి. కవిపోషకులై, శ్రీ అల్లంరాజు సుబ్రహ్మణ్యకవిగారిచే సమకూర్పఁబడిన చాటుధారాచమత్కారసార మను గ్రంథమును ముద్రింపించిరి. సుప్రసిద్ధకవీశ్వరులును కింకవీంద్రఘటాపంచాననులునగు శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు తాము 'జయంతి'యను గ్రంథమును రచించి వీరి కంకిత మొనర్చిరి. మఱియు నాధునికాంధ్రభాషనుగూర్చి ఆధునికాంధ్రవాఙ్మయవికాసవైఖరియను గ్రంథమును రచించి, యాధునికరచయితలను విమర్శించియున్నారు.

క్రీ. శ. 1911 సంవత్సరమునుండియు కీ. శే. శ్రీ గిడుగు రామమూర్తిపంతులుగారిచే వ్యావహారికభాషావాదము ప్రోత్సహింపఁబడినది. వారియనుచరులు వారివాదముతోఁ దృప్తినొందక గ్రామ్యవాదమును లేవఁదీసిరి. ఆయావాదములను సవిమర్శముగ ఖండించుచుఁ బండితప్రకాండు లందఱును పెక్కు విమర్శనవ్యాసములను గ్రంథములను వ్రాసి యట్టివ్యావహారికభాషను పాఠశాలలలోఁ బ్రవేశపెట్టకుండఁగ దొరతనమువారి యుత్తరువును బొందఁగలిగిరి. ఆవాదోపవాదముల శ్రీపంతులుగారు తమ యావచ్ఛక్తిని వినియోగించుటయేగాక Defence of Literary Telugu అను నొక గొప్పవ్యాసమును వ్రాసి ప్రకటించియుం

డిరి. వ్యావహారికభాషావాదులగు శ్రీగిడుగురామమూర్తిపంతులుగారి సిద్ధాంతములఁ వారియనుచరులుసైత మంగీకరింపక, గ్రామ్యభాషను స్వేచ్ఛారచనమును జేయఁదొడఁగిరి. అటు లల్లకల్లోలముగనున్న కాలమున శ్రీపంతులుగారిప్రోత్సాహముచే నీయాంధ్రసాహిత్యపరిషత్తు గ్రాంథికభాషకై యథాశక్తి కృషిసలిపియున్నది.

మఱియు శ్రీపంతులుగారు శాస్త్రపారిభాషికపదములపట్టికను గొంతవఱకు సిద్ధముచేసి పరిషత్పత్త్రికయందుఁ బ్రకటించి యుండిరి. ఆంధ్రమహాభారతమునందలి పదముల యనుక్రమణికనుగూడ వ్రాయించియుండిరి. పూనా భండార్కరు ఇన్‌స్టిట్యూటువారి మహాభారతప్రకటనమువలెనే యాంధ్రమహాభారతమును బరిశోధించి, పాఠభేదములతో నవొప్పెత్తించుటకు ఉద్యోగపర్వమును సిద్ధమొనర్చిరి. ధనాభావముచేత నాప్రయత్నమునుండి విరమింపవలసివచ్చినది. పైమూఁడు విషయములనుగూర్చి యాంధ్రభాషాభిమానులు శ్రీరామయ్యపంతులుగారి యాశయములను గొనసాగించుటకై తీవ్రమగు యత్నము సలుపవలసియున్నది. పరిషద్భాండాగారమున ఆంధ్రమహాభారతమునకుఁ బెక్కువందలప్రతులు గలవు. ఆయావ్రతుల సవిమర్శముగఁ బరిశోధించి మహాభారతమును బ్రకటించినచో, నాంధ్రులు తమకర్తవ్యమును నిర్వహించినవారగుదురు. అందులకు ధనసహాయము, పండితసహాయముఁ గావలసియున్నది. పూనావారివలె మహాభారతప్రకటననిధి నేర్పఱచి దానితోఁ గార్యనిర్వహణ మొనర్పవలసియున్నది. కేవలము ఆంధ్రసాహిత్యపరిషత్తుగాక, యాంధ్రులందఱును భాషావిషయమున నేయే పద్ధతులఁ గృషిసలుపవలసియున్నదో బాగుగ నిర్వచించి యందులకు వలయుపరికరముల సమకూర్చి శ్రీరామయ్యపంతులుగారు కృతకృత్యులైరి. వారి ప్రయత్నముల మనసునం దుంచుకొని, వానిని నిర్వహించుట యాంధ్రభాషాభిమానులముఖ్యకర్తవ్యము. ఆయావిషయముల మనకందఱకును మార్గదర్శకులై తమజీవితము నాదర్శప్రాయముగ భాషాసేవయందే

గడపిన శ్రీరామయ్యపంతులుగారిధన్యజీవితము మనకుఁ జిరస్మరణీయమై యున్నది. వారియుద్దేశానుసార మాంధ్రభాషాభిమానులు కృషిసల్పి కృతకృత్యులగుదురుగాక. శ్రీవారియాత్మకు పరమేశ్వరుఁడు శాంతినొసఁగును గాక—

జ య ం తి రా మా ర్య స్మృ తిః.

శ్లో. జయన్తి వంశాంబుధి పూర్ణచంద్రో
రామాహ్వయో హ్యాంధ్రకలాప్రపూర్ణః
కర్తా కృతీనా మపహాయ ధాత్రీం
దివం గతో హంత విధేర్బలేన॥

శ్లో. అనన్యసాధారణమస్తి యస్య
పాండిత్య మాంధ్ర్యాం విబుధైకవేద్యం
ప్రవర్తనం యస్య కలంకహీనం
రామాహ్వయో హంత దివం గతోఽసౌ॥

శ్లో. శ్రీసూర్యరాయాంధ్రనిఘంటుకార్య
భారం వహన్ మూర్ధని వార్ధకేఽపి
స్వీయాంధ్రభాషోద్ధరణాభిమానం
ప్రాదర్శయ ద్రామమిమం వినా కః॥

శ్లో. పుత్రీమి వాంధ్రసాహిత్య సభాం యః పర్యపాలయత్
స హంత త్రిదివం ప్రాప్తో రామ స్సంత్యజ్య తామపి॥

శ్లో. ఆంగ్లేయభాషా మధిగమ్య పూర్ణం
ప్రాప్యాధికారం ఖలశాసనార్హం
ధర్మేణ భూఖండ మపాలయ ద్యో
దివం గతో హంత స రామయార్యః॥

శ్లో. కుశాగ్రవ త్సూక్ష్మమతి ర్యదీయా
శక్తా గ్రహీతుం క్షణతోఽస్యశక్తిం
స హంత యాతో దివ మగ్రజన్మా
రామాక్షరద్వంద్వపవిత్రనామా॥

శ్లో. జ్ఞాత్వా స్వయం కుశలబుద్ధితయా యథార్థ
భావం సమాదృతసనాతనధర్మమార్గః
ఆదర్శతా ముపగతస్సకలప్రజానాం
రామాహ్వయో విజయతే భువి కీర్తికాయః॥

మ. రమణీయాంధ్రనిఘంటురూపమున సూర్యారాయభూమీంద్రుకీ
ర్తి మహీమండలమందు నిల్పితివి నాదివ్యప్రబంధంబు స్వ
ర్గమునందున్ నెలకొల్పఁగా వెలయు వేరమ్మంచు నింద్రుండు ప
త్రముఁ బంపన్ దివి కేఁగినాఁడవొకొ విద్వత్సంశ్రయా రామయా!

చిదంబరశాస్త్రీ
కావ్యకలానిధిః, శతావధానీ
శ్రీసూర్యరాయాంధ్ర నిఘంటుకార్యస్థాన ప్రధానపండితః.
పిఠాపురము.

స్మృతి.

శ్లో. జయంతివంశోద్భవ ఆర్యసమ్మత
స్సనాతనో రామయనామకో మణిః
అలభ్య ఆసీద్బ్భవిమర్త్యలాసతో
విధే, ఇదం క్లేశకరం మహాత్మనామ్॥

శ్లో. జయన్తి రామాఖ్యసుధీన్ద్రచన్ద్రమ
స్త్వదీయకీర్త్యాహ్వయచన్ద్రికేయమ్
దివాపి రాత్రావపి దివ్యరోచిషా
ప్రకాశతే చిత్రమిదం ధరాతలే॥

శ్లో. శ్రీసూర్యరాయాంధ్ర నిఘంటురాంధ్ర
సాహిత్య సంసచ్చ భవత్సమజ్ఞామ్
అపారమేధావిభవంచ నూన
మాచంద్రతారం ప్రకటీకరోతు॥

కం. పరిషత్తు నిఘంటువునా
కరయఁగఁగొమరితయుఁ గొడుకు నను నీమాటల్
మఱపునకు రావు; తావక
సరసతర్కున్ మేర కలదె చర్చింపంగన్.

సీ. ఆంధ్రదేశమునందు నావిర్భవించిన
మనుజమాత్రుఁడు నిన్ను మఱవఁగలఁడె
ఆంధ్రసరస్వతియనుఁగుల నఁటిన
మనుజమాత్రుఁడు నిన్ను మఱవఁగలఁడె
ఆంధ్రశాసనములం దభిరుచి గలిగిన
మనుజమాత్రుఁడు నిన్ను మఱవఁగలఁడె
ఆంధ్రశబ్దార్థమ్ములం దిచ్ఛగలిగిన
మనుజమాత్రుఁడు నిన్ను మఱవఁగలఁడె

గీ. ఈవు మము వీడినంతనే యేము నిన్ను
మఱతుమే, యాంధ్రుఁడొకఁడైనఁ బరఁగునేని
నినుఁదలఁచి యింటదీపంబు నిలుపు; నిక్కన్;
మేమి నీపుణ్యము జయంతిరామయార్య !

పిసుపాటి విశ్వేశ్వరశాస్త్రి.

స్మరణము.

సీ. కంట వత్తిడుకొని కనుపెట్టితినిగదా
సూర్యరాయనిఘంటుకార్యములను
చిదిమిపెట్టినబంట్లఁ జేర్పించితినిగదా
పండిత మండలీపదవులందు
పట్టుఁగొమ్మనుగాఁగఁ బాటించితినిగదా
పీఠికాపుర మహీభృద్బిడౌజు
కోటానఁగోటులఁ జాటించితినిగదా
సంస్కృతాంధ్ర విమర్శసమయములను
గీ. ఇంక నేనున్న లేకున్న నేమియనుచు
నాత్మఁదలపోసి యరిగితో యమరపురికి
నాంధ్రసాహిత్యతనుజ దుఃఖాబ్ధిమునుఁగ
రమ్యగుణభూషణ ! జయంతి రామయార్య !
సీ. నీపేరువిని గుండెనీరయి వ్యవహార
వాదులు దుఃఖాబ్ధినీఁదలేదె
నీజాడఁగని గుండెనీరయి గ్రామ్యవా
దులు సందుగొందులఁ దూఱలేదె
నీమాటవిని గుండెనీరయి చిల్కచ
దువులవారు మదిని నవయలేదె
నీచూపుఁగని గుండెనీరయి డాబుల
రాయలు నోళులు మూయలేదె
గీ నిన్నుఁబోలిన దక్షుండు నీవదక్క
పరుఁడులేఁడని విబుధులు పలుకుచుండ్రు
అట్టి నినుఁగోలుపోయిన యట్టియాంధ్ర
భూమి దురదృష్టమేమందు ? రామయార్య !

సీ. ప్రాచీనశాసన పరిశీలనవిభూతిఁ
జూపినా వజ్ఞతఁ బాపినావు
ఆంధ్రమహాభారతాన్వయ నైపుణిఁ
జూపినా వజ్ఞతఁ బాపినావు
సరసాంధ్రసాహిత్య పరిషదాస్థానంబుఁ
జూపినా వజ్ఞతఁ బాపినావు
సూర్యరాయనిఘంటు సూక్తిరత్నాద్రిని
జూపినావజ్ఞతఁ బాపినావు
గీ. చెప్పలేనంత యుపకృతిచేసినాఁడ
వాంధ్రసాహిత్య సామ్రాజ్యమలరుకొఱకు
పలుకులిఁక నేల నీకింక బ్రహ్మపదము
ధామమగుఁనుగాత జయంతిరామయార్య!

విద్వాన్, శతావధాని.
పిసుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి.

జయంతి రామయ్యపంతులుగారినిర్యాణము.

సీ స్వర్గంబునకుఁజనె సంస్కృతాంధ్రాంగ్లభా
షాతత్త్వసార విచక్షణుండు
పరమపదించె నుత్తరరామచరితాది
సద్గ్రంథరచనావిశారదుండు
సురలోకమునకేఁగె సూర్యరాయాంధ్ర ని
ఘంటు నిర్మాణైక కార్యదక్షి
నిర్యాణమొందెను నిఖిలభాషాశాస
నోద్ధరణ గుణమహోదయుండు

గీ. అమరపురము నధిగమించె నమలయశుఁడు
తరలినాఁడాంధ్ర భాషాపితామహుండు
కీర్తిశేషుఁడయ్యెను బుధకీర్తనీయుఁ
డస్తమించె జయంతి రామయ్యాభిధుఁడు.

గీ. ఉన్నతోద్యోగపదవిఁ బెంపూనినాఁడు
చేయఁదగిన భాషాసేవఁ జేసినాఁడు
రాజసన్మానితుండయి గ్రాలినాఁడు
పరమధన్యుండు రామయపండితుండు.

గీ. విత్తముండినఁ బొసఁగదు వితరణంబు
వితరణము గల్గనేని సద్విద్యసున్న
యన్నిటఁ బ్రసిద్ధుఁడైన జయంతి రామ
యార్యుఁడక్కట! స్మరణీయుఁడయ్యె నేఁడు.

ఉ. పండిత పక్షపాతివని, పండిత ముఖ్యుఁడ వీవటంచు, ను
ద్దండ కళాప్రపూర్ణబిరుదంబున కుందగుఁదంచుఁ, బండితా
ఖండలు లెల్ల నిన్నుఁ గడుగౌరవ మొప్ప నుతించుచుండ, నీ
వుండెడ బాపెనయ్యొ కృపఁజూపఁగ నెంచక రామయాభిధా.

గీ. ఎట్టులైనను ధన్యుండవీవు, ముక్తి
మార్గముంజూఱఁగొంటివి మాన్యచరిత!
వేదవేద్యుఁడా పరమేశు విమలచరణ
సన్నిధిని శాంతిఁబొందుము శాశ్వతముగ.

దాసరి లక్ష్మణస్వామి.

రామయపంతుల నిర్యాణము.

చ. అయయో! గతించిపోయెనె జయంతికులాబ్ధిసుధామరీచి రా
మయబుధుఁడింతలోనె కలవాయెనెయక్కట! యాంధ్రవాణికిం
బ్రియతనయుండొకండిఁకను బెంపఱిపోయెనె! గ్రాంధికాంధ్రవా
ఙ్మయమున కాశ్రయం బవ్వర! కాలునకుం గసితీఱిపోయెనే!

క. విక్రమసంవత్సరమా!
యక్రమముగఁ జేరపార్థమైచనఁగా నీ
విక్రమవిశేషమును నీ
ప్రక్రియ నుత్తములమీఁదఁ బఱపందగునా!

చ. పదచలనంబొనర్పుటకె భారముగాఁ గనుపట్టి పైపయిం
గదిసినవార్ధకస్థితిని గానకుజందను బాటవంబు ప్ర
క్కదలినరామయార్యుఁడు నిఘంటువిమర్శనకార్యభారముం
వదలఁడొకప్డు డీతనికి భాషపయింగల తీపదెట్టిదో!

సీ. సముదాత్తమతినాంధ్ర సాహిత్యపరిషత్తుఁ
గన్నబిడ్డంబోలెఁ గాచినాఁడు
సంస్కృతాంధ్రాంగ్లభాషల లెస్స శోధించి
పలువిశేషంబులు దెలిపినాఁడు
కడుశ్రమంబడి ప్రాఁతవడిన శిలాశాస
నమ్ములఁ బ్రకటమ్మొనర్చినాఁడు
గుప్తదానముల సంతృప్తులఁగావించి
విద్వత్కవుల గారవించినాఁడు
బాసకై జీవితము ధారపోసినాఁడు
ప్రభులచేఁ బ్రజలచే మెప్పు వడసినాఁడు
చిరము మనినాఁడు త్రిదివంబుచేరినాఁడు
భవ్యశీలుండు రామయపండితుండు.

చ. బ్రతికినయంతకాలమును బాయనిదీక్షఁ ద్రిలింగభాషకు
న్నతిఁగలిగింపఁ బాటుపడినాఁడు, విమర్శకతాకళాప్రవీ
ణత నుతిగొన్నవాఁడు చసనాఁ డజరామరకీర్తిమూర్తియై
కృతమతిరామయార్యుని గుఱించి యిఁకనవ్వగవంగనేటికిఁ.

ఖండితారాధ్యుల నాగభూషణకవి.

మః విస్మడివరము.

సంస్మరణము.

చ. తనువుల్ చేష్టలుదక్కె నీమరణవార్తవిన్న మాబోంట్లకో
యనఘా! తావక పాండితీబలసముద్యత్సంస్థ లేరీతి, న
ట్టన వాపోవునో? వాని భావిగతి కట్టా! మొట్టలో నీవిఁకం
బునరావృత్తి నివర్తకంబగు పదంబుం జేరి భోగింపఁగన్.

సీ. కాలగర్భమున దుర్గతిబ్రుంగిపడియున్న
ప్రాచీనశాసనప్రతతి రక్ష
పల్లెటూరుల బూజుపట్టి యట్టుకలపై
నల్లాడు తెల్గుకావ్యముల రక్ష
భయవిహ్వలత నిరాశ్రయత దిక్కులుచూచు
నతిపవిత్ర సలక్షణాంధ్రి రక్ష
ప్రాక్తనవిజ్ఞానరాశిబీజమునిల్పు
నకలుషామ్నాయపాఠకుల రక్ష
యిన్నిరక్షలుకూడియు నిట్టియెడల
దావకనిధుంటు సంపూర్తిదనుక నీకుఁ
బ్రాణభిక్షవెయొసంగి నిల్పంగనేర
వక్కటా! దైవగతి యనాహతముగాదె?.

ఉ. ధన్యుఁడవీవు; తెల్గుకవితాసతి మెచ్చిన సత్కవీంద్రమూ
ర్ధన్యుఁడవీవు; గ్రాంథికవిధాననిధానమునిల్పి చన్న స
మ్మాన్యుఁడవీవు; వాఙ్మయవిమర్శక ! నిన్ను నుతింప సాహితీ
స్తన్యములాను మాదృశుల శక్తి యిదెంత? జయంతిరామయా !

మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి.

శ్రీ కళాప్రపూర్ణ

శ్రీ జయంతి రామయ్యపంతులు స్మృతి.

గీ. ఎల్లకాలము బ్రదుకలేఁ డేనరుండు,
గాని రామయపంతులు పూనినది, ని
ఘంటు వొకకొంతమాత్రము కడమయుండ
నకటా కీర్తికాయుఁడై యరిగె దివికి.

సీ. అవతరించెను జయంత్యభిధానవెలనాఁటి
వైదిక బ్రాహ్మణాన్వయమునందుఁ
బఠియించె నాంధ్రాదిభాషలతో హూణ
భాష బియ్యేబియల్ పట్టమొదవఁ
జేసెఁ బై యధికారు'లాసెబాసనఁ' గలె
క్టరుగ నుండి జనోపకారవితతి
సలిపెఁ దెలుంగు భాషకుసేవ ముఖ్యాన
నావిమాత్రముగల్గు సంతవట్టు
చేసెను జమీందార్లతో స్నేహ, మెనుబ
దేండ్లుపైదాఁటి జీవించెనెపుడు కవుల
పండితుల గోష్ఠి మెలఁగె డబ్బాటుస్వర్గ
పురికి రామయపంతులు పోయె నకట.

సీ. పలుకఁడు మితిమీఱి, పలికినన్ దల కొట్టు
కొనిపోవుఁగాక పల్కును నిజంబు
నీయఁ జెల్లరకు నట్లిచ్చిన దేమాత్ర
మేనిఁ బాత్రతమున్న యెంచియిచ్చు
గాంచఁడన్యం బెడిగాంచిన నేవ్యవ
హారమందేని న్యాయంబె తీర్చు
వ్రాయఁడెయ్యదివృథా, వ్రాసినతీర్పు ము
ల్లోకమ్ము లేకమై సోఁకఁజాల
దనెడు శాశ్వతకీర్తి మిన్నంది వెలుఁగ
లెక్క సేయకెవ్వరిని కలెక్టరీ నా
నర్చె ముప్పదియేండ్లు పెన్షనుగ్రహించెఁ
బలుక నౌనె రామయ్యపంతులుచరిత్ర.

చ. ఎనుబది రెండువత్సరము లేకవిధంబగు రాజభోగముల్
గనియెఁ ద్రిలింగభాష కుపకారము దానయి చేయఁగల్గినం
తనుమతిచేసిచూపెఁ గవితాసుత రామునకిచ్చెఁగాని య
న్యునకొసఁగండు రామయబుధోత్తముఁ డెట్టి మహానుభావుఁడో.

సీ. గ్రాంథికాంధ్రమ్మురక్షణ మెంచి నెలకొల్పె
సాహిత్యపరిషత్తు శ్రమము నెంచ
కాంధ్రభాషకు సద్దమటు సూర్యరాయని
ఘంటువొనర్పఁ గంకణముగట్టెఁ
విశ్వవిద్యాలయ వివిధసభ్యపదంబు
లొందెఁ బల్మఱు విసువొదవుదాఁక
ననఘు "కళాప్రపూ"ర్ణాంకమ్ముఁబూనెఁ "గ
విత్వవిశారద" బిరుదుతోడ
అమరుకావ్యంబు, బాలరామాయణంబు
భోజరామాయణము భవభూతి రామ

చరిత తెలిఁగించి యాంధ్రభాషాలతాంగి
భూషితను జేసె రామయబుధవరుండు.

శా. కాసవ్యాధి చిరంబు రక్కసివలెన్ గాయంబునన్ గల్గు మాం
సాసృగ్జ్ఞాదులఁ బీల్చుచున్నను, జరావ్యాప్తిన్ గృశుండయ్యున్, నిరా
యాసప్రక్రియ నాంధ్రవాఙ్మయరహస్యంబుల్ గనంజాలు మే
ధాసారంబున రామయార్యునకు భేదం బబ్బ దొక్కింతయున్.

ఉ. తిట్టిరి పెల్చ నోరి కసిదీఱఁగ రామయపంతులిల్లు వా
కట్టయి గ్రామ్యభాష కపకారమొనర్చె నయంచుఁ గాని యె
వ్వట్టున రామయార్యుఁడటు భాషకు శాశ్వతసేవ చేసి యం
దిట్టివిభేదమున్నదని యించుక కార్యము చేసి చూపిరే.

మ. ఎవరేమన్న సహించి మానసము తానేకాగ్రతన్ నిల్పి సూ
ర్యవిభూత్తంసుక రావలంబనమునన్ రంజిల్లఁగా నాంధ్రభా
ష వరిష్ఠంబగు కోశమున్ బడయఁదీక్షన్ బూని రేయుంబవల్
స్థవిరుండయ్యుఁ దపంబు సేసెఁగద యాశ్వాసాంత మేకాకృతిన్.

చ. కలుగఁగవచ్చు సంతతియధికారమొసర్చినవారు; భాషకున్
గలుగఁగవచ్చు రక్షణమొనర్చెడి యంకటివారు, వేదవే
త్తలఁదగుమన్ననన్ దనువుదాతలు గల్గఁగవచ్చుఁ గాని యి
ట్టులఖిలసద్గుణాప్తిఁ బొగడ్తఁ గన రామయకే తగున్ గదా.

ఉ. భారతమాంధ్రమందు వనపర్వములో నొకకొంత చెప్పి భ
ట్టారకుడ స్తమించె ననుటన్ దలపించె; నిఘంటుభాగముల్
దీరిచి రెండు; మూఁడవది తీర్చుచు స్వఃపురిఁ జేరు రామయో
దారు స్మరించినన్, దలఁప నాంధ్రకవిత్వ విశారదాంకమున్.

చ. ద్రవిడము కన్నడంబెఱిఁగి దైవతభాషఁ గలట్టి మర్మముల్
వివిధము లాకళించి, కబళించి తెలుంగును హూణభాషయున్
బ్రవిమలరీతి నన్నిట నిరామయసాహితిఁ గన్న మేటి నేఁ
డెవఁడుగలండు రామయబుధేంద్రుఁడు దక్కఁ మఱొక్కఁ డెయ్యెడన్.

ఉ. పుట్టినవారలెల్లఁ జనిపోవక మానరుగాని భాషకుం
బట్టముగట్ట సూర్యనరపాలసమాఖ్యనిఘంటుసృష్టికై
పట్టినపట్టు పూర్ణమయి పండఁగనుండ ధరిత్రిఁ బాసి యి
ప్పట్టున రామయార్యుఁడు దివంబున కేఁగుట యెంత ఘోరమో.

సీ. తన చేతిమీఁద నిల్చిన యాంధ్రసాహిత్య
పరిషత్తు భువి నెంతవఱకుఁ దనరు
సూర్యరాయనిఘంటు వర్యమర్యముఁ బోల్కి
నాంధ్రంబు నెందాక నలరఁజేయు
స్వయముగా శోధించు శాసనంబులు దేశ
చరిత నెందాఁకఁ బోషకములగును
తన తెనిఁగించు నుత్తరరామ చరితాది
కృతు లెందనుక బుధస్తుతిఁ జెలంగు
నంతదాఁక జయంతి రామయ్యపంతు
లుర్వి లేఁడను టెట్లు? మృత్యువ్రతదీయ
పాంచభౌతికతను వాహించుఁగాక
తదచలితకీర్తి గాత్రమ్ముఁ దాఁకఁగలదె?

ఉ. ఆతఁడవాప్తకాముఁడు చిరాయువు పూర్ణధనుండు గౌరవో
పేతుఁడు, పుత్రవంతుఁ డొకయింతకలోపము లేనివాఁడె, కా
నీ తనయంతవాని నొకనిన్ మన కీయక పోయె సాహితీ
మాతకు నేది దిక్కనుచుమాత్రము చింతనుగాంతు మెంతయున్.

ఆ. వె. ముందు నీవొ నేనొ పండెదమన్నట్లు, ల
ర్ధాంగలక్ష్మి పోయి యకట! నాల్గు
నెలలు గాకమున్నె యిలఁ బాసిచనె రామ
యార్యుఁ డెట్టి ధార్మికాగ్రసరుఁడో.

గీ. శాంతి గల్గుత రామయపంతు లంత
రాత్మ కేలోకమున నున్న న స్మదనుశ
యంబున నటంచుఁ బల్కు మాత్రంబె కాని
యస్మహాత్మున కేమి సేయంగఁ గలము.

వెంపరాల సూర్యనారాయణశాస్త్రి.

ఆర్యనిర్యాణమ్.

---

౧. వాణీ యస్య శ్రవణసుఖదా సాంప్రదాయాభిరామా
జ్ఞానం యస్య ప్రకటిత మభూత్ తత్త్వనిర్ణేయవాదే
యత్ప్రావీణ్యం నిరుపమ మహో సర్వతన్త్రస్వతన్త్రం
విద్వాన్ సోఽయం దివ ముపగతో రామయార్యో వదాన్యః.

౨. సాకల్యం యోఽపర దసదృశీ మాంధ్రసాహిత్యవిద్యాం
యః ప్రఖ్యాతః సునిశితమతి ర్వ్యాణకిద్యాప్రసక్తే
యో హ్యాక్షేపాన్ పరజనకృతాన్ వారయామాస తూర్ణం
విద్వాన్ సోఽయం దివ ముపగతో రామయార్యో దయాళుః.

3. య స్సంజాతో మహతి విమలే శ్రోత్రియాణాం కుటుమ్బే
సూత్తీర్ణో యః ప్రథమగణితో న్యాయశాస్త్రే ప్రశస్తే
వ్యజ్ఞాసీ ద్యో ద్రవిడవిషయాం భారతీం జాగరూకః
యో గైర్వాణీ మపిచ దనఘః కన్నడీం వాచ మీడ్యాం.

౪. తేజోరాశి ర్నభసి లసతే సారసాప్తస్తు సూర్యః
ఆంధ్రే దేశే విబుధవినుతో రామయార్య స్సుకీర్తిః
ద్వా వేవైతౌ నిరుపమరుచీ దర్శయన్తౌ పదార్థాన్
నాస్త్యే వానో ర్దివి భువి సమ స్తత్ప్రభావానుకారీ.

౫. యస్యార్యస్య ప్రథిత మభవ జ్జీవితం శీలపూతం
యో౽ంబా మాంధ్రీం సుమనసముపదాం పూజయామాస భక్త్యా
యే నార్యేణ వ్యరచి మధురం పావనం కావ్యజాతం
తం విద్వాంసం కథ మిన వయం విస్మరామో వరేణ్యం.

౬. ఆత్మాభిమాన తేజస్వీ స్వీయధర్మపరాయణః
అసమానయశోరాశీ రాజరాజప్రపూజితః.

౭. గ్రాంథికాంధ్రసముద్ధర్తా శుభాషాశిలిరార్యమా
ప్రాచీనశాసనానాం చః సంపాదనపరాయణః

౮. విమర్శకవరో ధీరో పండితారాధనే రతః
సంస్థాపకశ్చ సంకర్తీ శ్రాంధ్రసాహిత్యసంసదః.

౯. సూర్యరాయాంధ్ర కోశస్య నిర్మాణ నిపుణస్సుధీః
రాజతాం దివ్యభోగైస్సో జ్ఞానానన్దమయో౽వ్యయః.

సాహిత్యవిశారద కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రి.

శ్రీ॥ శే॥ జయంతి రామయ్యపంతులుగారు.

కట- కటా- 1941 సంవత్సరము ప్రారంభమునందే మనదురదృష్టముచేత నాంధ్రమహాపురుషులలో నిద్దఱిని దనపొట్టఁ బెట్టుకొనినది. ఆ సేతుహిమాచలపర్యంతమైనభరతఖండమునందంతట రాజకీయవిషయములలో మిక్కిలి పేరుపడిన న్యాయపతి సుబ్బారావుపంతులుగారిని గడచిన జనవరి 5 వ తేదీని కబళించినది. ఆంధ్రమహాజను లాదుఃఖము నుండి పూర్తిగా బయటబడి తేఱుకొనకమునుపే, యీఫిబ్రవరి 9 వ తేదీని శ్రీ జయంతి రామయ్యపంతులుగారిని మ్రింగివేసినది. రామయ్యపంతులుగారికిని, నాకును రమారమి 40 సంవత్సరములనుండి పరిచయము కలదు. అందుచేత నామహాపురుషునిగూర్చి నే నెఱిఁగిన విషయములఁ

గొన్ని యిందు వ్రాయుట విధియని యీచిన్నివ్యాసము వ్రాయుచున్నాను. రామయ్యపంతులుగారు తూర్పుగోదావరిమండలియందలి ముక్తీశ్వరనివాసులు, కౌశికగోత్రుఁడు. వెలనాటివైదికబ్రాహ్మణుఁడు. కృష్ణయజుర్వేది ఆపస్తంబసూత్రుఁడు. ముక్తీశ్వరగ్రామము గోదావరికి పడమటియొడ్డున, కోటిపల్లిగ్రామమునకు నెదురుగానున్నది. అక్కడి దేవుని పేరు ముక్తీశ్వరస్వామి.

వీరితల్లిదండ్రుల సంతానములో రామయ్యగారు మూఁడవవారు. కొమాళ్లలో రెండవవారు, తండ్రిగారిపేరు రామయ్యగారు, తల్లిగారి పేరు సోమమ్మగారు, ఈయన అన్నగారిపేరు వీరయ్యశాస్త్రిగారు. వీరు జన్మించిన 21వ దినమున తండ్రిగారు ఈయనను దనపినతండ్రిగారికి దత్తపుత్రునిగా నిచ్చిరి. ఈయన వెనుకటి రౌద్రినామసంవత్సరము, ఆషాఢబహుళఅమావాస్యనాఁడు అనఁగా 1860 సం॥ జూలై 18వ తేది బుధవారమునాఁడు సూర్యోదయకాలమున జన్మించిరి. కాఁబట్టి యీ మృతినొందినకాలమునాఁటికి 81 సంవత్సరములు.

ఈయనకు రమారమి 6 సం॥న అక్షరాభ్యాసము ఉపనయనము కూడ నయినవి. బాల్యమున రామయ్యగారు ముక్తీశ్వరముఁలోనున్న తెలుఁగుబడిలోనే విద్యాభ్యాసము చేసిరి. వీరి ప్రారంభగురువు గుత్తిందీవి గ్రామనివాసియైన చాగంటి వీరభద్రయ్యగా రను నొక యారాధ్యబ్రాహ్మణుఁడు. ఆదినములలో వీరు బాలరామాయణము, నమరకోశమును వల్లించిరి. ఆదినములలో పలకలుగాని, పలకపుల్లలుగాని లేవు. వ్రాఁత తాటియాకులమీఁద నినుపగంటములతో వ్రాయుచుండెడివారు. 1870 సం॥న నాపాఠశాల సర్కారువారి గ్రాంటుసహాయము పుచ్చుకొను పాఠశాలగా మార్పఁబడినది. అందు రెండు తరగతు లుండినవి. వానిలో నెక్కువ తరగతిలోనే రామయ్యగారిని వేసిరి. ఆయన యాపాఠశాలలో కొంచెమే నేర్చుకొనిరి. 1874 సం॥వఱకు విద్యయనెడిది నేమియు లేకయే స్వగ్రామమునఁ గాలము గడపిరి. ఆసం॥న నొక

మార్పు జరిగెను. ఈమార్పే రామయ్యగారి భవిష్యజ్జీవితమునకు ముఖ్యాధారము. ఈయన అన్నగారగు పేరయ్యశాస్త్రిగా రప్పటికి రాజమహేంద్రవరపు కళాశాలలోఁ జదువుకొనుచు, వేసవికాలపుసెలవులలో ముక్తీశ్వరము వెళ్లిరి. ఆసెలవుదినములలో పేరయ్యశాస్త్రిగారు తమ్మునకు నింగ్లీషు నేర్పిరి. ఆస్వల్పకాలములోనే రామయ్యగారు కుశాగ్రబుద్ధియగుటచే నింగ్లీషులోఁ గొంతజ్ఞానము సంపాదించిరి. సెలవులతరువాత వీరిని రాజమహేంద్రవరము తీసికొనివెళ్లి, టవున్ మిడిల్ స్కూలులో అప్పర్ ఫోర్తుతరగతి, బి. డివిజనులోఁ జేర్పించిరి. ఇది 1874 సం॥ జూలై నెలలో జరిగెను. ఆకాలమున రామయ్యగారికి మంత్రిప్రగడ వెంకటరత్నముగారు గురువులు. ఈయన మనదేశమున జిల్లాకలెక్టరు మొదలైన గొప్పపదవుల నధిష్ఠించిన మంత్రిప్రగడ నరసింహాముపంతులుగారి పినతండ్రి.

అక్కడ నొకసంవత్సరము చదివినతరువాత రాజమహేంద్రవరములో కళాశాలలోఁ జేరిరి. ఆకాలములో ఎడ్వర్డుపార్ మెట్ కాఫ్ దొరగారు ఆకళాశాలప్రధానోపాధ్యాయులుగా నుండిరి. ఆకళాశాలలో చదివి, రామయ్యగారు 1877 సం॥న మెట్రిక్యులేషను పరీక్షకు వెళ్లి మొదటితరగతియందు త్తీర్ణులైరి. అంతతో చదువుమానక రామయ్యగారు నేటియింటరుమీడియటుకు సరియైన ఎఫ్ యేకు చదివి యీపరీక్షలోకూడ మొదటితరగతిలో 1879 లో నుత్తీర్ణులైరి. ఆకాలమున ఎఫ్ యే పరీక్షలో నుత్తీర్ణులైనవారికి నుపాధ్యాయపదవులు సులభముగ దొరకెడివి. రామయ్యగారుకూడ నుపాధ్యాయపదవిలో బ్రవేశింపవలెనని ప్రయత్నించిరి, కాని మెట్ కాఫ్ దొరగారు వీరి తెలివితేటలకు మెచ్చి బి. ఏ. కూడ ప్యాసుచేయించవలెనని యుద్యోగప్రయత్నముమానిపించి బి. ఏ. తరగతిలోఁ జేర్చుకొనిరి. బి. ఏ. తరగతిలోఁ జదువుచున్న 2 వ సం॥న రామయ్యగారి బుద్ధివిశేషము వ్యక్తీకరించునట్టి యొక్క విశేషము జరిగెను. బ్రహ్మసమాజమతప్రబోధకుఁడైన పండిట్ శివనాథశాస్త్రి

గారు బ్రహ్మమతప్రచారము నిమిత్తమై 1881 సం॥న రాజమహేంద్ర వరము విజయముచేసి యాంగ్లేయభాషలో జనులు సమ్మోహితమగునట్లు అతిగంభీరోపన్యాసము లొసఁగిరి. ఆకాలమున షార్టుహేండు రైటింగు అను క్లుప్తలేఖనము లేదు అందుచేత నట్టిమహోపన్యాసములైనను స్థిరముగా నుండుటకు వీలులేకపోయెడిది రామయ్యగారు విద్యార్థిగా నుండి యాయుపన్యాసములకుఁబోయి, క్లుప్తలేఖనము రాకపోయినను, రూళ్ల పెనిసిలు కాగితము పుచ్చుకొని వారియుపన్యాసము లన్నిటిని సరిగా, వ్రాసి చెన్నపురము యింగ్లీషుపత్రికలకుఁ బంపిరి. పత్రికలలో వానిని జదివినవారు శివనాథశాస్త్రిగారి యుపన్యాసములు సంపూర్తిగా, నే కొంతయు లేక సంపూర్ణముగఁ బ్రకటింపఁబడినవని మెచ్చి సరిగా ప్రకటింపఁబడినవని, యవి యెవ్వరు వ్రాసిరని వాకబుచేసిరి. బి. ఏ. తరగతి విద్యార్థి జయంతి రామయ్యగారు వ్రాసిరని తెలిసినతరువాత నీచికిలి కన్నుల చిన్నవాడే నా యింత బుద్ధివిశేషములతో నింత గంగాప్రవాహమువంటి యీమహోపన్యాసము వ్రాసెనాయనియాశ్చర్యముపొందిరి. రామయ్యపంతులుగారు చిన్నతనమునఁ గన్నులు చికిలించెడివారని యెఱిఁగినవారు చెప్పెదరు రామయ్యగారు 1880-81 సం॥లో బి. ఏ. కుఁ జదివి 82 సం॥లో బి. ఏ. 2 వ తరగతిలోఁ గృతార్థులైరి. ఆకాలమున రాజమండ్రి కళాశాలలో యింగ్లీషు, తెలుఁగుగాక, గణితశాస్త్రమును, తర్కశాస్త్రము (లాజిక్కు) మాత్రమే నేర్పెడువారు. రామయ్యగారు తర్కశాస్త్రము తీసికొని కృతార్థులైరి. రాజమండ్రి కళాశాలలో బి. ఏ. పరీక్షలో నుత్తీర్ణులైనజట్టులో వీరిది మూఁడవది. మొదటి జట్టులోనివారు జయంతి పేరయ్యశాస్త్రిగారు, బసవరాజు గవర్రాజుగారు, గరికపాటి సుబ్బారాయుఁడుగారు, మంతెపూడి కామేశ్వరరావుగారు. 1882 సం॥రం జూలైలో రామయ్యగారు పిఠాపుర సంస్థానములో స్కూలునకుఁ బ్రధానోపాధ్యాయులుగా వెళ్లిరి. ఆయన వెళ్లినప్పటి కది మిడిల్‌స్కూలుగా నుండెను.

1883 సం॥లో ఆస్కూలులో మెట్రిక్యులేషను క్లాసు స్థాపించి ముగ్గురినో, నలుగురినో పరీక్షకుఁ బంపిరి. వారిలో నిద్దఱు కృతార్థులైరి. ఆకాలమున మెట్రిక్యులేషను పరీక్షకు విద్యార్థులను బంపుట కిప్పటివలె హిరణ్యాక్షవరములవంటి కఠినని బంధనలు లేవు.

1883 సం॥న రామయ్యపంతులుగారికి వివాహమైనది. నరసాపురము నివాసులైన నుదురుపాటి లక్ష్మీనరసయ్యగారి జ్యేష్ఠపుత్త్రిక, లక్ష్మీదేవమ్మగారిని వివాహమాడిరి. ఈమె మిక్కిలి అదృష్టవంతురాలై రామయ్యగారి చెట్టఁబట్టినది మొదలు, మిక్కిలి సుఖపడి పంతులుగారు పోవుటకు ముందుగా నేయామె 3 మాసములక్రిందటఁ కాలధర్మము నొందెను.

1884 సం॥రం ఆరంభమున రామయ్యగారు తన యుపాధ్యాయ పదవిని వదలిపెట్టి, బి ఎల్. పరీక్షకుఁ జదువుకొనుటకు చెన్నపట్టణము వెళ్లిరి. 1884-85 సం॥లో బి. ఎల్ చదువుకొని 1886 సం॥ లో బి. ఎల్ పరీక్షలో ను త్తీర్ణులైరి. ఆకాలమున చెన్నపురమునకు రైలుమార్గము లేకపోవుటచేత మదరాసునకు వెళ్లఁదలచినవా రందరుకూడ, కాకినాడలో స్టీమరుమీఁద నెక్కి వెళ్ళవలసినదే. ఆపొగవోడ 3 వ నాఁడు చెన్నపురముఁ జేరెడిది. రామయ్యగారీపొగవోడపయనములో నొకసారి ఓడమీఁదనుండి జారి సముద్రములోఁ బడిపోయిరఁట. ఓడకప్తాను పైనుండిచూచి చప్పుచప్పున మెట్లు దిగి వచ్చి జుట్టుపట్టుకొని మునిఁగి తేలుచున్న రామయ్యగారిని బ్రతికించెనఁట. ఇప్పటివలె విద్యార్థులకు జోడితలలేయున్నపక్షమున రామయ్యపంతులుగారు నాఁడు జలగండము పాలైయుందురు. ఆయనజుట్టే మహోపకారముచేసి ప్రాణము రక్షించినది. గొప్పపరీక్షలలో ను త్తీర్ణులై మహాపదవుల నాక్రమించి యాంధ్ర సారస్వతమునకు, సంఘమూలమున మాతృదేశమునకు, మహోపకారముఁజేయుటకు నుద్దేశింపఁబడిన యీమహాపురుషుఁడు జలగండముపాలై పోవునా? భగవంతుఁడు తనసంకల్పము నెరవేర్చుకొనక మానునా?

ఈ బి. ఎల్ తరగతిలోఁ చదువునప్పుడు శ్రీ దురుశేటి శేషగిరిరావు పంతులుగారు, యిటీవల హైకోర్టుజడ్జిపనిచేసిన పి. ఆర్. సుందరయ్యరు గారు, హైకోర్టుజడ్జిగానుండిన సదాశివయ్యరుగారి తమ్ములైన పరమే శ్వరయ్యగారును, రామయ్యగారికి సహాధ్యాయులుగా నుండిరి. రామ య్యగారికి మొదటినుండియు యావజ్జీవము న్యాయవాదిగా నుండవలెన నియు, శేషగిరిరావుపంతులుగారికి గవర్నమెంటు ఉద్యోగము చేయవలె ననియుఁ గోరికలుండెడివఁట, కాని యాకోరికలు తారుమారైనవి. రామ య్యగారు గవర్నమెంటుకొలువులోఁ జేరిరి. దురుశేటి శేషగిరిరావుపంతు లుగారు న్యాయవాదిగా నుండిరి. 1886 సం॥న గోదావరిజిల్లాకు థామ్సన్ దొరగారు కలక్టరుగా నుండిరి. ఆయనదగ్గర జంధ్యాల పార్వతీశ్వరశాస్త్రి గారు హుజూరు శిరస్తదారుగా నుండిరి. అదివఱకు ఆంగ్లేయభాషలో గొప్ప పరీక్షలయందు ఉత్తీర్ణులుకాని సామాన్యజనులు గవర్నమెంటుకొలువులోఁ జేరి మెజస్ట్రీటు, తహసిల్దారులై, లంచగొండులై జనులను బాధించు చుండెడివారు. ఇంగ్లీషువిద్యాపారంగతులైన విద్యార్థులను జేరఁదీసి యుద్యోగము లిచ్చి బాగుచేసినయెడల లంచగొండితనము తగ్గిపోవునని థామ్సన్దొరగారికిని, వారి శిరస్తదారువారికిని, నేకాభిప్రాయము కలి గెను. తదనుసారముగా థామ్సన్దొరగారు రామయ్యపంతులుగారిని పిలిపించి, ఒక్కమారుగా రు 60- లు ఉద్యోగము నిచ్చిరి. అలాగుననే పెద్దిభొట్ల వెంకటప్పయ్యగారికిని, కల్లూరి జగన్నాథముగారికిని దొరగారు తగిన యుద్యోగముల నిచ్చిరి.

శ్రీ రామయ్యపంతులుగారు త్వరలోనే యింగ్లీషు హెడ్క్లర్కై 1890 సం॥న శిరస్తదారై 1891 సం॥న నరసాపురము డిప్యూటీ కలెక్టరుగా వెళ్లిరి. ఇంత త్వరలో గొప్పపదవి నాక్రమించినవారు నరుదుగా నున్నారు. థామ్సన్ దొరగారిచేత మొట్టమొదటఁ గొలువులోఁ జేర్చుకొనఁబడిన బి. ఏ. లు, న్యాయమార్గముగానె వ్యవహరించిరిగాని

తరువాతతరువాతఁ జేరిన బి. ఏ. లు కొందఱు తాము చదివిన కళాశాలకును తమకు పట్టా లిచ్చిన విశ్వవిద్యాపీఠమునకును, సత్ప్రతిష్ఠ కలుగునట్లు లంచగొండులై నీతిఁదప్పి వర్తించిరని వ్రాయుటకు విచారకరముగానున్నది. పండితరాయలువారు చెప్పిన యొక శ్లోకమునకుఁ దాత్పర్య మిప్పుడు స్ఫురణకు వచ్చుచున్నది. దుర్జనుఁడు యెంత చదువు కొన్నను సాధువు కానేరఁడు. ఎట్లన నీటిలోఁ బడవేసిన వస్తువు క్రమముగా మెత్తపడును. మైనాకపర్వతము అనేకవేలలక్షల సంవత్సరములు నీటిలో నున్నను మెత్తపడుటకు మాఱుగా గట్టిపడినది. ఇదియే పండితరాయలువారు వ్రాసిన శ్లోకమునకుఁ దాత్పర్యము. అలాగునసే దుర్జనుఁడు సజ్జనుఁడు కాఁడు. మఱింతయెక్కువ దుర్జనుఁ డగును. రామయ్యపంతులుగారు నరసాపురము డిప్యూటీకలక్టరైనది మొదలుకొని యే కొన్నిదినములో తప్ప, డిప్యూటీకలక్టరు పదవియందే యుండిరి. కాకినాఁడ, రసులుకొండ, విశాఖపట్టణము, నరసారావుపేట,బళ్లారి, అనంతపురము, కడప మండలములోని జమ్మలమడుగు, చిత్తూరిమండలములోని చంద్రగిరి మొదలగు తావులలో డిప్యూటీకలక్టరు పదవి చేసి, ఎక్కడ పనిచేసినను నగ్నిహోత్రమున నొకకాలు, మంచిగంధమున నొకకాలు బెట్టినట్లు న్యాయపథమును దప్పకుండ వ్యవహరించి గవర్నమెంటువారి మెప్పును, ప్రజల మెప్పును బడసిరి. 1911 సం॥న రామయ్యపంతులుగారిని గవర్నమెంటువారు చెన్నపురములో ప్రెసిడెన్సీ మెజస్ట్రీటుగా నియమించిరి. అక్కడకూడ వారు గొప్పపేరు సంపాదించిరి. అక్కడ నున్నప్పుడే బంగాళములో వంగీయసాహిత్యపరిషత్తువంటి ఆంధ్రసాహిత్యపరిషత్తును స్థాపించి మాతృభాషాసేవ చేయవలెనని సంకల్పము కలిగెను. ఆసంకల్పము త్వరలోనే కార్యరూపమును వహించెను.

1911 సం॥లో పరిషత్తు స్థాపింపఁబడెను. శ్రీ పిఠాపురము మహారాజావారు, శ్రీ వెంకటగిరి మహారాజావారును, శ్రీ బొబ్బిలి

మహారాజావారును గొప్పగొప్ప విరాళము లిచ్చి పరిషత్తునకు స్థాపకు లైరి. వారందఱు నిచ్చిన విరాళములచేతనే పరిషత్తున కిప్పుడు రమారమి రు 20,000/- రూపాయలు మూలధనముగా నున్నది. ఇది యంతయు రామయ్యపంతులుగారి కృషివలనను మహారాజుల యౌదార్యదేశాభిమానములవలనను నేర్పడినది.

ఈ పరిషత్పక్షమున పత్త్రిక నొకటి రామయ్యగారు ప్రకటించుచున్నారు. అది యిప్పటికిని సాగుచున్నది. పరిషత్తుయొక్క కార్యనిర్వాహకవర్గమునకు రామయ్యపంతులుగారు మొదటినుండియు, ఆమరణాంతము అధ్యక్షులుగా నుండిరి. ఈ పరిషత్తు నేటేట నాంధ్రదేశమున నొక ముఖ్యపట్టణమున సమావేశపఱచి, భాషావిషయమునను, సారస్వతవిషయమునను సుప్రసిద్ధపండితులచేత మహోపన్యాసము లిప్పించి రామయ్యపంతులుగారు ఆయాప్రదేశములకు వెళ్లి, సభలను జయప్రదముగా జరిపించుచుండెడివారు. సభలు జరిగెడుగ్రామములలో సన్మానసంఘ మేర్పడి వచ్చిన పండితులకు భోజనసౌకర్యములు చేయుచుండినను రామయ్యగారు తాము వేరే బసచేసి, తమ సొంతడబ్బు ఖర్చుపెట్టి పండితులను తమ బసకు రావించి, తమ పంక్తిని భోజనము పెట్టి సరదాగా కాలము గడపుచుండెడివారు. పండితగోష్ఠి వారికి మిక్కిలి యిష్టము. పరిషత్తు వారికి నిజమైన పుత్రికగా నుండినది. దాని యభ్యుదయము, తమయభ్యుదయమువలె వారు భావించుకొనుచుండెడివారు. ఒక సంవత్సరము పరిషత్తు నెవరు పిలుకపోవుటచే వారిస్వగ్రామమైన ముక్త్యేశ్వరములోనే వారి స్వంతడబ్బు ఖర్చుపెట్టి పరిషత్సభ జరిపిరి.

1933 సం॥న పరిషత్తును వారు రాజమహేంద్రవరములో జరుప నిశ్చయించిరి. అప్పుడు మొదట నుత్సాహముతో జరుపుదుమన్న వారు కొంచెము వెనుదీయుటచే రామయ్యపంతులుగారు తమస్వంతడబ్బు ఖర్చుపెట్టి రాజమహేంద్రవరములో సభ జరిపెదనని నాపేర వ్రాసిరి. అది న్యాయము కాదని నాకుం దోఁచినందున రాజమహేంద్రవరములోనే

సభ జరుపఁబడునని నేను వారిపేర వ్రాసితిని. రాజమహేంద్రపురనివాసులైన మద్దాల వెంకటచలముగారు, డాక్టరు పాలకోడేటి గురుమూర్తిగారు పూనుకొని ఆసంవత్సరము సభ జయప్రదముగా జరిపించిరి. రాజమహేంద్రపురనివాసులకు భాషాభిమానము కలదని రామయ్యపంతులుగారు సంతోషించిరి. రామయ్యగారికి మొదటినుండియు నాంగ్లేయభాషలో ఆక్సుఫోర్డు డిక్షనరీ వంటి సంపూర్ణనిఘంటువు తెలుఁగులోఁగూడ నుండవలెనని సంకల్పము కలదు. ఆసంకల్పమును వారు శ్రీ పీఠాపురము మహారాజావారితో మనవి చేయఁగా నాంధ్రభోజులు, అభినవకృష్ణదేవరాయలు అను సార్థకబిరుదములు వడసిన శ్రీ పీఠాపురము మహారాజావారు నిఘంటువును నిర్మింపవలసినదనియు దానికిఁ గావలసిన ధన మంతయుఁ దామొక్కరే భరింతుమనియు, వాగ్దానముచేసి, ప్రోత్సాహపఱచిరి. ఆవాగ్దానము ప్రకార మిప్పటికి రమారమి లక్షరూపాయలు దానికొఱకు వినియోగపఱచిరి. ఇప్పటికి నిఘంటు 2 సంపుటములుగా నచ్చుపడి వెలువడినది. మూఁడవ సంపుటము అచ్చుపడుచున్నది. మఱి రెండు సంపుటములగునేమో యని యూహించుచున్నాము. నిఘంటునిర్మాణకార్యమున మొట్టమొదట వేదము వెంకటరాయశాస్త్రిగారు నియమింపఁబడిరి; నిఘంటుకార్యాలయము మొట్టమొదట చెన్నపురమునందున్నను పీఠాపురము మార్పబడినది. తరువాత బ్ర॥శ్రీ॥ శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారు, కూచి నరసింహము పంతులుగారు, పురాణపండా మల్లయ్యశాస్త్రిగారు. చర్ల నారాయణశాస్త్రిగారు మొదలగు మహాపండితులు నిఘంటువు నిర్మించిరి.

పరిషత్కార్యస్థానము మొదట చెన్నపురమున నున్నను ఇటీవల 1925 సం॥న కాకినాఁడకు మార్చఁబడి, శ్రీ మహారాజావారి ప్రాతతాణాకచేరీలో నెలకొల్పఁబడియున్నది. ఈ పరిషత్కార్యాలయములో గొప్ప పుస్తకభాండాగారము నున్నది తాటియాకుల గ్రంథములే

రమారమి 5 వేలున్నవి. ముద్రితగ్రంథములకూడ నించుమించుగా 5 వేలున్నవి. ఇటువంటి గ్రంథభాండాగారము తెలుగుదేశమందెచ్చటను లేదని చెప్పుట యతిశయోక్తిగాదు. పరిషత్తునకు శ్రీమాన్ కిళాంబి రాఘవాచార్యులు ఎం. ఏ. బి. ఎల్. గారును; వింజమూరి వెంకన్నపంతులు ఎం. ఏ. గారును కార్యదర్శులుగా నుండి యెక్కువ శ్రద్ధతో బనిచేయుచున్నారు. ఇది స్థాపించిన కొలఁదికాలముననే పరిషత్తునకు, శ్రీ కొత్తపల్లి సూర్యరావుగారు మేనేజరుగా నుండి దీని యభ్యుదయము కొఱకు నిరంతరాయముగా పాటుపడిరి. వారు మూఁడు సంవత్సరముల క్రిందట కాలధర్మము నొందిరి.

వారిమరణమువలనఁ బరిషత్తునకుఁదీరని లోటు వాటిల్లినదని చెప్పుట సత్యమునకు దూరముగాదు. ఇటువంటి గొప్పపరిషత్తు స్థాపింపఁబడి ముప్పదిసంవత్సరములైనను నేటికిని స్వంతగృహము లేకపోవుట మిక్కిలి శోచనీయము. ఆంధ్రమహాజనులు ధనము ప్రోగుచేసి పరిషత్తునకు స్వగృహము కలుగఁజేయుటయే రామయ్యపంతులుగారి యెడల వారికృతజ్ఞత జూపుటకు ముఖ్యాధారము. రామయ్యపంతులుగారి దేశసేవ పరిషత్స్థాపనతో మఁగియలేదు. చిన్ననాఁటనుండియు పూర్వరాజుల తామ్రశిలాశాసనములు తెప్పించి ప్రకటించుట వారికిఁగుతూహలము. వారు సెలవుమీఁద స్వగ్రామములో నున్నపుడు రెడ్డిరాజైన కాటయవేమభూపాలుని తొత్తరమూడి శాసనము వారికి లభించినది. శాసనములలోని విషయములు పూర్వకాలపువి యగుటచే నాలిపి తెలియుట కష్టము. వానికి మసివేసి శ్రమ పడినగాని యవి పఠనయోగ్యములు కావు రామయ్యపంతులుగారిట్టి శాసనములు రమారమి 1200లు శోధించి వానిలోని విషయములు వ్రాసిరి. అందులో 400లు ఆంధ్రవిశ్వవిద్యాపీఠమునకుఁ బ్రకటనార్థమిచ్చిరి. రామయ్యపంతులుగారు శాసనపరిశోధనములో మిక్కిలి నిపుణులని తెలిసికొని యిండియాగవర్నమెంటువారు యాంధ్రదేశపుశాసనములు 800లు పరిష్కారమునిమిత్తము

వారియొద్దకుఁ బంపిరి. పంతులుగారు వానినన్నిటిని శోధించి, యుపోద్ఘాతములు, లఘువ్యాఖ్యానములు వ్రాసి గవర్నమెంటువారికిఁబంపించిరి. అవి ముద్రితములై సంపుటములుగా స్వల్పకాలములో రావచ్చును. రామయ్యపంతులుగారికి మొదటినుండియు గ్రాంథికభాషయే గ్రంథములలో నుండవలెనేగాని, వ్యావహారికభాష యుండఁగూడదని యభిప్రాయము. 1912-13 సం॥లో విద్యార్థులు పరీక్షలలో ప్రశ్నపత్రముల కుత్తరములు వ్రాయునప్పుడు వ్యావహారికభాష నుపయోగించునట్లు తగునేర్పాటు చేయించవలసినదని గవర్నమెంటువారిని వేఁడుచు గిడుగురామమూర్తిపంతులుగారు మొదలగు కొందఱు ప్రయత్నము చేసిరి. రామయ్యపంతులుగారు వారిప్రయత్నములను ప్రతిఘటించి వ్యావహారికభాష యుండఁగూడదనియు, గ్రాంథికభాష యుండవలయుననియు, తీర్మానము చేయించి కృతకృత్యులయిరి. ఆసందర్భమున గ్రాంథికభాషాసంరక్షణ మనుపేర డిఫెన్సు ఆఫ్ లిటరరి తెలుఁగు అన్న గ్రంథమును యింగ్లీషులో వ్రాసిప్రకటించిరి.

రామయ్యపంతులుగారు తొత్తరమూడి శాసనముగాక మఱికొన్ని శాసనములను గూడ వెలిబుచ్చిరి. అందు నందంపూడిశాసనమొకటి. ఈశాసనము రాజమహేంద్రవరము పాలించిన రాజరాజమహారాజు నారాయణభట్టునకు నందంపూడిగ్రామ మగ్రహారముగా నిచ్చిన సంగతి తెలియఁజేయుచున్నది. ఈ నారాయణభట్టు మహాభారతము తెనిగించినప్పుడు నన్నయభట్టునకు యీశాసనము సంస్కృతములో రచియించినవాఁడు నన్నయభట్టు. సహాయపడి తోడ్పడినమహాకవి పండితుఁడు. నందంపూడి తూర్పుగోదావరీమండలిలో ముంగండకు మిక్కిలిదగ్గరగా నున్నది

మఱియొక ముఖ్యమైనశాసనము దేవులపల్లి శాసనము. ఈశాసనమును ప్రకటించి రామయ్యపంతులుగారు చరిత్రశోధకులకు గొప్ప సంశయముఁ దీర్చిరి. ఎట్లనఁగా విజయనగరసామ్రాజ్యమును మొదట

సంగమవంశపురాజులగు బుక్కరాయ-హరిహరరాయలు మొదలగు వారు-శతాబ్దముకంటె నధికముగాఁ బాలించిరి. వారితరువాత మఱియొక వంశపురాజులు రాజ్య మాక్రమించిరి. కాని వారెవరో తెలియలేదు. వారితరువాత తుళువవంశపురాజులు దేశ మాక్రమించిరి. అందు మొదటివారు కృష్ణదేవరాయలతండ్రియగు నరసింహదేవరాయలు. సంగమవంశమునకు తుళువవంశమునకు నడుమనున్న వంశమేదో తెలియక చరిత్రకారులు కొంతకాలము సంశయావస్థలో నుండిరి. రామయ్యగారు ప్రకటించిన దేవ్రులపల్లిశాసనము వల్ల నీసంగమతుళువ, వంశముల నడుమ సాళువ వంశరాజులు విజయనగరసామ్రాజ్యము పరిపాలించినట్లు తేల్చెనది. ఈవంశమునకు నిద్దరురాజులే పరిపాలించిరి. అందు ముఖ్యుఁడు సాళువగుండ నరసింహరాజు, ఈతఁడు పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవివలన జైమినిభారతమును నంకితముగాఁ బడసెను.

తుళువవంశపు నరసింహదేవరాయలు సాళువనరసింహరాజు నొద్ద సేనాపతిగా నుండి యాతనియనంతరము రాజ్య మాక్రమించినట్లు తేలుచున్నది. మఱియొకటి మల్కాపురశాసనము. ఇదికాకతీయనృపులలో నగ్రగణ్యుఁడైన గణపతిదేవుని శాసనము. దీనివలన కాకతీయులచరిత్రయే కాక, ఆనాఁటిజనుల యాచారవ్యవహారములుకూడఁ దెలియుచున్నవి. మఱియొకటి యుద్ధమల్లుని బెజవాడశిలాశాసనము. ఈశాసనమువలన గొప్ప విషయ మొకటి తేలినది. తెలుఁగుకవిత్వమును నన్నయభట్టారకుఁడే ప్రారంభించెననియును, నంతకుఁబూర్వము తెలుఁగుపద్యములే లేవనియు గొప్పప్రవాదము కలదు. ఈశాసనమువలన నావాదము కేవలప్రమాదజనితమని తేలుచున్నది. ఏలయన నీశాసనములోఁగొన్ని తెలుఁగుపద్యము లున్నవి. యుద్ధమల్లుఁడు చాళుక్యవంశస్థుఁడు. రాజరాజునకు నన్నయభట్టునకు మిక్కిలిఁ బూర్వుఁడు, అతఁడు వ్రాయించిన శాసనములో పద్యములుండుటచేత నన్నపార్యునికంటెను, నాంధ్రభారతముకంటెను ముందు తెలుఁగుకవిత్వ మున్నదని స్పష్టపడుచున్నది.

ఈవిధముగా రామయ్యపంతులుగారు చారిత్రశోధకులకు, వాఙ్మయశోధకులకు తమశాసనప్రకటనములవలన సంశయవిచ్ఛేదముచేసి మహోపకారము చేసిరి. ఇవిగాక రామయ్యపంతులుగారు పెక్కువిషయములను గుఱించి వ్యాసములు వ్రాసి పరిషత్పత్త్రికలోఁ బ్రకటించిరి. అందొకటి కడపమండలములో జమ్మలమడుగుతాలూకాలోని పెదముడియము గ్రామముఁ గుఱించి. ఈగ్రామమును రామయ్యపంతులుగారు ముదివేము గ్రామమని నిర్ణయించిరి. ఈముదివేముగ్రామము తెలుఁగునాఁడున చాళుక్యవంశముస్థాపించిన విష్ణువర్ధనుని జన్మస్థానము. ఈవిష్ణువర్ధనునిబట్టియే చాళుక్యవంశపు రాజులకు విష్ణువర్ధనులని బిరుదుకలుగుచుండెను.

మఱియొక వ్యాసము నన్నచోడునికాలముఁగుఱించి. ఇతఁడుకుమారసంభవమను మహాప్రబంధమును తెనుఁగులో వ్రాసెను. ఇతఁడొక రాజు. ఈరాజు నన్నయభట్టునికన్నఁ బూర్వుఁడని కొందఱు వాదించిరి. రామయ్యపంతులుగారు బహుపరిశోధనలు చేసి నన్నిచోడుఁడు నన్నయభట్టునకుఁదరువాతివాఁడని సహేతుకముగా నిర్ణయించిరి. వీరితోపాటు, వీరేశలింగముపంతులుగారును కొమర్రాజు లక్ష్మణరావుగారును అదే నిర్ణయమునకు వచ్చిరి. మఱియు బమ్మెరపోతరాజుయొక్కయు, వేములవాడభీమకవియొక్కయు నివాసస్థానములగూర్చియు రెండు వేరువేరు వ్యాసములు వ్రాసిరి. బమ్మెరపోతరాజు కడపమండలములోని ఒంటిమెట్ట గ్రామనివాసియని కీ॥ శే॥ వావిలకొలను సుబ్బారావుగారు హోరాహోరీగా వాదించి, తమవాదము నిలుపఁదలచి కొన్నిగ్రంథములు వ్రాసిరి. ఆవాదము సరియైనది కాదనియు బమ్మెరపోతరాజకవి, యేకశిలానగరమను సంస్కృతనామముగల ఓరుగల్లు పురవాసియని, బహుహేతువులుచూపి సిద్ధాంతీకరించిరి.

ఇట్లే వేములవాడ భీమకవి నివాసస్థానము, తూర్పుగోదావరి మండలములోని దాక్షారామసమీపముననున్న వేములవాడయని లోకులు చెప్పుకొనుచుండిరి. అది నిజము కాదని, నిజామురాజ్యములోని

మఱియొక వేములవాడ భీమకవి నివాసస్థానమని బహుకారణములు చూపి నిర్ణయించిరి. ఈనిర్ణయము బహుయుక్తియుక్తముగా నున్నది. పంతులుగారు పరిషత్పత్త్రికకు నిటువంటి వ్యాసములు చాల వ్రాసిరి. ఇవన్నియు నచ్చువేయించినపక్షమున నొక సంపుట మగును. అది వాఙ్మయసేవకులకు మిక్కిలి నుపయోగించును. పంతులుగారు పరిషత్తు భాండారమందున్న కొన్నిగ్రంథములకు సంపాదకులుగా నుండి ప్రకటించిరి. అందు మొదటిది కవిజనాశ్రయము. ఇది యాంధ్రచ్ఛందోగ్రంథములలో మిక్కిలిఁ బురాతనమైనది. దీనిని వేములవాడభీమకవి రచించెనని జనానువాదము కలదు. దీనికి పంతులుగారు విపులమైన పీఠికకూడ వ్రాసిరి.

మఱియొకటి రాయవాచకము. ఇది కృష్ణదేవరాయలకాలములో విజయనగరసామ్రాజ్య వ్యవహారమెట్లు జరిగెనో యావిషయమును తెలియఁజేయును. మూఁడవది శాసనపద్యమంజరి. ఇది రెండు భాగములు కలది. ఆంధ్రదేశమునందు దొరకిన శాసనములలోని పద్యములు తీసి వానిని సందర్భానుసారముగా వ్యాఖ్యానములు వ్రాసి పంతులుగారు ప్రకటించిరి. ఈవిధముగాఁ దెలుగు భాషకు వాఙ్మయమునకుఁ జేసినసేవ యపారము. ఉద్యోగవశమున వారెక్కడికి వెళ్ళినను నక్కడ నున్న శాసనములకొఱకు వెదకుకొనుచు వానిని సంపాదించి లోకమునకు వెల్లడిచేయుచుండిరి. తన వ్యవహారధర్మమునం దెంతమాత్రము పొలుపోలక, ప్రజానురంజనముగాఁ బరిపాలనచేయుచు నవకాశము కల్గినప్పు డెల్ల గ్రంథములను శాసనములను పరిశోధించుచు వారు భాషాసేవ చేసిరి. పంతులుగారికి పుత్త్ర, పుత్త్రికాసంతానము లేదు. అన్నబిడ్డలే కన్నబిడ్డలుగా వారు భావించిరి. అన్నగారైన పేరయ్యశాస్త్రిగారికి నలుగురు కొమాళ్లు. అందు జ్యేష్ఠుఁడు జయంతి శ్రీరామమూర్తిపంతులుగారు. ఈయన బి. ఎల్ పరీక్ష యందుఁ గృతార్థులై డిస్ట్రిక్ట్‌మునసఫ్ గా కొంతకాలము పనిచేసి తరువాత సబుజడ్జీగా

నుండి నాలుగైదుసంవత్సరములక్రిందట పింఛను పుచ్చుకొనిరి. ఈయన గవర్నరుజనరల్‌గారి కార్యనిర్వాహకవర్గములోఁ గొంతకాలము సభ్యుఁడుగా నుండిన బయ్యా నరసింహేశ్వరశర్మగారి యల్లుఁడు, పేరయ్యశాస్త్రిగారి రెండవకుమారుఁడు రంగనాయకులుగారు, యీయన రామచంద్రపురములో న్యాయవాదిగానుండి బాల్యమునందే మృతినొందిరి. ఆయన ప్రథమభార్యకుమార్తెను రామయ్యపంతులుగారు భార్యయును దగ్గరకుఁదీసి మిక్కిలి ప్రేమతో పెంచి, గంజాంమండలములోని ఆస్కాగ్రామనివాసులైన అప్పికట్ల తుంబునాథరావుగారి కుమారుఁడైన అప్పికట్ల సీతారాఘవరావుగారి కిచ్చి వివాహ మొనర్చిరి. వారు బి. ఎల్. పరీక్ష ప్యాసై చెన్నపురమునందు హైకోర్టులో న్యాయవాదిగా నున్నారు. పేరయ్యశాస్త్రిగారి మూఁడవకుమారుఁడు బాలకృష్ణమూర్తిగారు. ఈయన నరసాపురములో న్యాయవాదిగా నున్నారు. నాలుగవ కుమారుఁడు జయంతి సోమశేఖరరావుగారు. ఈయనకూడ బి.ఎల్. పరీక్షయందు కృతార్థులై రాజమహేంద్రవరములో న్యాయవాదులుగా నున్నారు. అన్నకొడుకులకు, చిన్నతనమునందే పితృవియోగ మగుటచే రామయ్యపంతులుగారు వారి కందఱకు విద్యాబుద్ధులు చెప్పించి, గొప్ప పరీక్షలలో నుత్తీర్ణులఁజేసి కుటుంబమునకు మహోపకారముఁజేసిరి. పంతులుగారు కడపటి దినములలో అనఁగా 1940 సంవత్సరములో నొక కుమారుని పెంచుకొనిరి. ఆపిల్లవాఁడు, పంతులుగారిభార్యకు దగ్గిరబంధువుఁడు. ఆయనపేరుబుచ్చిరామశర్మ. పంతులుగారి కన్నతండ్రిపేరు తన పెంపుడు తండ్రిపేరు వచ్చునట్లు నామకరణము చేసిరి. ఆదత్తునకుఁ దన అన్నమునిమనుమరాలు అనగా, అప్పికట్ల సీతారాఘవరావుగారి కుమార్తె నిచ్చి వివాహముచేసిరి. 1920 సంవత్సరమున మన దేశమునకు వచ్చిన రాజకీయసంస్కరణములనుబట్టి గోదావరి, కృష్ణా మండలములపక్షమున పంతులుగారు ఢిల్లీశాసనసభకు సభ్యులుగా నిలిచి ప్రజలచేత నెన్నుకొనఁబడి, మూఁడు సంవత్సరము లాశాసనసభలోఁ

ప్రజలపక్షమున పనిచేసిరి. ఆంధ్రవిశ్వవిద్యాపీఠము స్థాపించగానే సెనేటులో పంతులుగారు సభ్యులైరి. ఈ ఆంధ్రవిశ్వవిద్యాపీఠమునను, చెన్నపుర విశ్వవిద్యాపీఠమునను తెనుఁగు పాఠకపుస్తకములను పరీక్షలకు నిర్ణయించునట్టి యుపసంఘములలోను సభ్యులుగా నుండుటయేగాక, బహుపరీక్షలకుఁ దెనుఁగులో పరీక్షాధికారిగా నుండిరి.

ముప్పదియొక్క సంవత్సరములు దొరతనము వారి కొలువుచేసి 1917 సం॥ జూలై నెలలో మొదటితరగతి డిప్యూటీకలక్టరుగా పింఛను పుచ్చుకొని యిరువదినాలుగు సంవత్సరములు పింఛను పుచ్చుకొని పంతులుగారు యీ ఫిబ్రవరిలో పరమపదవి నొందిరి. పింఛను పుచ్చుకొన్నతరువాత గొప్ప యుద్యోగస్థులకు మఱియొక జమీందారుని యొద్దనో, మఱియొకచోటనో యుద్యోగము చేయవలయునని తలంపు కలుగుచుండును. అందుకై వారు పాటుపడుదురు. పంతులుగారు మఱియొకచోటఁ గొలువుచేసినచో స్వాతంత్ర్యమునకు భంగమనియో, తన భాషాసేవకు నది యంతరాయము కలిగించుననియో న్యాయముగా నిదివఱకు సంపాదించినది చాలునన్న సంతుష్టికలిగియో మఱియొక కొలువునకు వా రాశపడలేదు. వారు పింఛను పుచ్చుకొన్నతరువాత నెందఱు జమీందారులయొద్దనో మంత్రిపదవులు ఖాళీవచ్చినవి. కాని వాని విషయమై పంతులుగా రెప్పుడును ప్రయత్నము చేయలేదు. గ్రంథపఠనమునందును, గ్రంథరచనమునందును, శాసనపరిశోధనమందును, వారు కాలము గడపిరి. గవర్నమెంటువారు నిరర్థకజీవులై స్వప్రయోజనపరులైన జనుల కెందఱకో బిరుదము లిచ్చిరి కాని, నిరంతరదేశసేవాపరాయణుఁడైన యీ మహనీయునకు నొక బిరుదమునైన నిచ్చినారుకారు. బిరుదము నియ్యకపోవుటయే మంచిది. బిరుదు లేకయే వారు మిక్కిలి శోభించుచున్నారు. ఆంధ్రవిశ్వవిద్యాపీఠము వా రీవడుమ కళాప్రపూర్ణ బిరుద మిచ్చి వారే కృతార్థులైరి. పంతులుగారి జీవిత మెల్లవిధముల ధన్యమైనది. ఏలయన సంపూర్ణముగా విద్యాభ్యాసము చేసిరి. గొప్ప

పదవుల నాక్రమించి, విఖ్యాతులైరి. అల్పాయుష్కులు కాక చిరకాలము జీవించిరి. అనాయాసముగా మరణించిరి. అనాయాసముగా మరణమును దైన్యములేని జీవనమును, హరిభక్తులుకానివారికి యోగులకైనను దుర్లభమని పెద్దలు చెప్పుదురు. ఈయన ఇష్టదైవము "రాముడు" అందుచేత రామయ్యపంతులుగారు హరిభక్తులు. దైన్యములేని జీవనము చిరకాలము చేసి యనాయాసముగా స్వర్గస్థులైరి. ఇంతకంటె మనుష్యునకు గావలసిన దేమి? పంతులుగారు సంస్కృతము, కన్నడము, తెలుఁగు, యింగ్లీషు, అఱవము భాషలలోఁ బ్రవీణులు. తెనుఁగులో రసవంతమైన కవిత్వము చెప్పఁగలవారు. చాలకాలముక్రిందట ముక్తీశ్వరశతకము చెప్పిరి. తరువాత భవభూతి విరచితమైన ఉత్తరరామచరితము, భోజరాజ విరచితమైన రామాయణచంపువును, అమరుకకావ్యము నాంధ్రీకరించిరి. ఈనడుమ వాల్మీకిరామాయణములోని సంక్షేపసర్గయను మొదటిసర్గను కూడ నాంధ్రీకరించిరి. వీరికవిత్వము సులభమై, రసవంతమై, పాఠకుల కానందముఁ గలుగఁ జేయుచుండును.

శ్లో. పరివర్తిని సంసారే మృతః కోవా న జాయతే
స జాతో యేన జాతేన యాతి వంశ స్సమున్నతిం.

సంసారచక్రము తిరుగుచుండఁగాఁ జచ్చినవాఁడెవ్వఁడు మరలఁ పుట్టకుండును. ఎవ్వరివలన వంశ మున్నతి పొందునో, వాఁడే పుట్టినవాఁడు. లెక్కినవారు పుట్టినను, బుట్టినవారు కారు. పేరుప్రతిష్ఠలు లేనివారు పుట్టనట్లేయని దీనిభావము.

శ్రీరామయ్యపంతులుగారు యీ శ్లోకార్థమునకు సరిగానే దేశప్రఖ్యాతిఁగాంచి వంశమునకు వన్నె తెచ్చిరి. ఈయన యాత్మకు భగవంతుఁడు శాంతినొసఁగుఁగాక. ఇటువంటి దేశోపకారపరాయణులు పలువురు మన తెలుఁగుదేశమున జన్మింతురు గాక.

చిలకమర్తి లక్ష్మీనరసింహముపంతులు.

కీ॥ శే॥ జయంతి రామయ్యపంతులుగారు

రచించిన గ్రంథములు, వ్యాసములు.

గ్రంథములు.

(1) ముక్తీశ్వరశతకము.
(2) ఉత్తరరామచరితము.
(3) ఆంధ్రచంపూరామాయణము. } ఆంధ్రీకరణములు
(4) అమరుకము.
(5) ఆంధ్రవాఙ్మయవికాసవైఖరి.
(6) Defence of Literary Telugu.
(7) Dravidian Lexicography.
(8) శాసన పద్యమంజరి (రెండుభాగములు).
(9) బాలరామాయణము.

వ్యాసములు.

(క) పరిషత్పత్రికలో వ్రాయబడినవి.

(1)	దేశచరిత్ర స్వరూపప్రయోజనములు- సంపు.	1.
(2)	రాజరాజు నందంపూడి శాసనము.	,,
(3)	గుణగవిజయాదిత్యుని ఉరుటూరుశాసనము.	,,
(4)	ఆంధ్రనిఘంటు నిర్మాణపద్ధతి.	,,
(5)	అనితల్లి కలువచేఱు శాసనము.	2
(6)	మాతృభాషాసేవ	,,
(7)	శాస్త్రపరిభాష 1	,,
(8)	సర్వలోకాశ్రయుని శాసనము.	,,
(9)	శక్తివర్మపభుబట్టుశాసనము.	,,
(10)	శ్రీకృష్ణదేవరాయల ప్రతిమ.	3
(11)	శాస్త్రపరిభాష II	,,

(3) Madras Museum plates of Vema. VIII
(4) Three Inscriptions of Reddi kings. XI
(5) Bezwada Pillar Inscription of Yuddhamalla. XV
(6) Do a further note. XIX
(7) Addanki Inscription of Pandaranga. ,,

(త) ఉపోద్ఘాతములు.

(1) రాయవాచకము.
(2) సర్వేశ్వరశతకము.
(3) కవిజనాశ్రయము.
(4) విప్రనారాయణచరిత్రము.
(5) మన్నారుదాసవిలాసము మొదలయినవి.

(థ) Annual progress reports of the Archaelogica Survey of Madras & Coorg.

(1) Antiquities of Pedamudiyam in Cuddapah district. 1904—5
(2) ,, Chilankuru ,, 1903—4
(3) ,, Devagudi ,, ,,
(4) ,, Danavalapadu ,, ,,

పరిషత్పుస్తకభాండాగారము.

మూఁడవ భాగము.

శ్రీ

ఆంధ్రవ్యాకరణ గ్రంథములు.

1. ఆంధ్రశబ్దచింతామణి—గ్రం. సం. 4183

ఈప్రతి 20 పత్రములు గలది. వ్రాఁత బాగుగనే యున్నది. పత్రములు క్రిమిదష్టములు. తొలుత పదిపత్రములు నన్నయభట్టారక విరచితమయిన ఆంధ్రశబ్దచింతామణి కారికలు (మూలముమాత్రము) ఆ వెనుక పది పత్రములు సూత్రవిభాగము-అనఁగా శ్లోకములు సూత్రములుగ విభజింపఁబడి వ్రాయఁబడియున్నవి. వ్రాయసగానిపేరు గానరాదు. తప్పు లంతగ లేవు.

ప్రారంభము:—

విశ్వశ్రేయః కావ్యం తదదోషా పరికృతౌచ వాగర్థా
సా వా గ్యా రసవృత్తిః సాధ్యో హి రసో యథాతథం కవిభిః

తుదిభాగము:—

అత్వాది తత్సమానామివ దేశ్యానాం క్రియాపదానాంచ. ౪౮
వర్ణాగమో విశేషః పురుషే ష్వర్థేషు చాపి వచనేషు. ౪౯

ఇతిశ్రీసకలభాషావాగనుశాసన నన్నయభట్టవిరచితాంధ్రశబ్దచింతామణౌ పంచమః క్రియాపరిచ్ఛేదః. ఆంధ్రశబ్దచింతామణిస్సమాప్తః.

2. ఆంధ్రశబ్దచింతామణి. 16.

ఇందు 139 పత్రములు గలవు. వ్రాఁత బాగుగనే యున్నది. తప్పు లంతగ లేవు. "శార్వరినామ సంవత్సర ఆశ్వినెల ౮ తేది రాచవెల్లు

క్రిష్ణమరాజు వ్రాసిన ఆంధ్రవ్యాకరణమున్ను వ్యాఖ్యానమున్ను సరి పూర్ణము." అని తుదిపత్రమునఁ గలదు.

క్రమముగ—27 పత్రములు ప్రాచీనపఙ్క్తి ననుసరించినసంస్కృత శబ్దమంజరి-ధాతురూపములు-సమాసచక్రములును, 17 పత్రములు పైడి పాటి లక్ష్మణకవిప్రణీతమయిన ఆంధ్రనామసంగ్రహమును, 10 పత్ర ములు రేఫరకారపదముల పట్టికయును, 25 పత్రములు గణపవరపు వేంకటకవివిరచితమయిన లక్షణశిరోమణియందలి-రెండవ యాశ్వాసము (వేంకటేశాంధ్రనిఘంటువు)ను, 31 పత్రములు, మూఁడవయాశ్వాసము (ఆంధ్రకౌముది)ను, 5 పత్రములు నన్నయభట్టవిరచి తాంధ్రశబ్దచింతా మణికారికలును, 24 పత్రములు చింతామణికిఁ దెలుఁగుటీకయును గలవు.

ఈటీకను రచియించినవా రెవరో తెలియవచ్చుటలేదు. మూల మునందు మొదటిశ్లోకము విశ్వశ్రేయః"ఇత్యాదిగ నున్నది. వ్యాఖ్యా నారంభము "ఆద్యాయాః పంచాశద్వర్ణాః" ఇత్యాదిగ నున్నది.

మచ్చునకొక శ్లోకమునకు వ్యాఖ్యానము:—

"నిరమో మహతాం లుక్చ స్యాత్"- మహత్తులయిన పదముల యొక్క, అమః-ద్వితీయైకవచనానకు, నిః-నివర్ణము వచ్చును-ఇటనుట చేతను అమహత్తులకైతేనో-అమ్మకు నువర్ణము వచ్చుననుట. లుక్చ స్యాత్-ఆ ని-ను-వర్ణములకు వికల్పాన లోపము వచ్చును. రాముని సీతను దలఁచెద, శ్యామాంగు నగణ్యపుణ్యు నన్నుతిసేతున్.

కర్మప్రవచనీయకే కూర్చిః—కర్మప్రవచనీయార్థమందు కూర్చి అనే విభక్తి వచ్చును. ద్వితీయకు-శ్రీరాముం గూర్చి తపములు, శ్రీరాజులఁజేయవలయు సేమము కొఱకై.

మహతో నిలౌ విభక్తౌ టాదౌ వచనద్వయే క్రమేణాస్తః,టాదౌ- తృతీయ మొదలయిన విభక్తౌ-విభక్తిపరమైనపుడు, వచనద్వయే-వచనద్వ యమందును, మహతః-మహత్తైన పదానకు, నిలౌ-ని,ల,అనువర్ణములు క్రమేణ-వరుసచేతను, స్తః-అవును.

మహాతః అని ఏకవచనగ్రహణసామర్థ్యముచేతను, ఏకవచనమందున్నవచ్చే నివర్ణకము మహత్తుకే కాని అమహత్తుకు రాదు; అని తెలియవలెను. బహువచనమందు వచ్చే లవర్ణము ఉభయత్ర రానే రావచ్చునని తెలిసేది.

క. రాముని చేతను బడియెను
భీమంబై నట్టి జన్యభృధిపీస్థలిలో
ధీమంతుకు దైత్యేశుఁడు
రాములచే రాముకొఱకు రాములకొఱకున్."

3. ఆంధ్రశబ్దచింతామణి—4257.

ఇందు 37 పత్రములు గలవు. వ్రాఁత చక్కనిది. తప్పు లంతగ లేవు. "పరిధావి సంవత్సర ఆషాఢ శు॥౽లు నేలటూరి వెంకయ్య త్మకు వ్రాసుకున్న ఆంధ్రశబ్దచింతామణి-సంపూర్ణము"-అని తుదిని గలదు. ఉన్నంతవఱకు పత్రములు బాగుగనే యున్నవి.

తొలుత 35 పత్రములు తెలుఁగుటీకతోఁ గూడిన చింతామణి. టీక రచియించినవారిపేరు తెలియరాదు. చింతామణి శ్లోకములు వివరణముతోఁగూడఁ దుదివఱకు నున్నవి. ఆవెనుక 2 పత్రములు నైషధ శ్లోకములకు మల్లినాథుని వ్యాఖ్యానము.

చింతామణిలోని యొకశ్లోకము-తద్వివరణమును:—

పరుషా ద్రుతప్రకృతికాత్సరళాః స్యుఃతద్ధ్రితం చ బిందుః స్యాత్. ద్రుతప్రకృతికాత్-ద్రుతప్రకృతికముకంటెఁ బరములయిన పరుషాః-క చ ట త ప లు, సరళాః-గ జ డ ద బ లు, స్యుః-అగురు. తద్ధ్రితం-దానినకారము, బిందుః-సున్నయును, స్యాత్-అగును. అనఁగా ద్రుతప్రకృతికము మీఁఁది కచటతపలు గజడదబలగు, నాద్రుతప్రకృతికముయొక్క నకారము సున్నయునగు. చకారమువలన స్వత్వ మగునని తాత్పర్యము-స్వత్వమనఁగా ని ను వర్ణములు వక్ష్యమాణసూత్రమువలన బిందుస్వత్వములు వైకల్పికములు గావున నాలుగు రూపంబులు. వచ్చెం గమలాక్షుఁడు. వచ్చెఁ గమలాక్షుఁడు. వచ్చెను గమలాక్షుఁడు. వచ్చె గ్గమలాక్షుఁడు-ఇత్యాదు లూహ్యంబులు.

చింతామణితుదిభాగము:—

వర్ణాగమో విశేషః పురుషే ష్వర్థేషు చాపి వచనేషు.

ప్రథమపురుష మొదలగు పురుషములయందును, వర్తమానార్థము మొదలగు అర్థములయందును, ఏకవచనము మున్నగు వచనములందును, వర్ణాగమంబు విశేషముగా వచ్చునని తాత్పర్యము.

ఇతి శ్రీసకలభాషావాగనుశాసన నన్నయభట్టవిరచి తాంధ్రశబ్దచింతామణౌ క్రియాపరిచ్ఛేదః.

4. ఆంధ్రశబ్దచింతామణి. 875

ఇది 20 పత్రములు గలది. వ్రాంత మంచిది గాదు. తప్పు లంతగ లేవు. అర్ధానుస్వారములు కొన్నితావుల నుంపఁబడినవి. పత్రములు మంచిస్థితిలో నున్నవి. వ్రాయసగానిపేరు గానరాదు.

సంజ్ఞాసంధిపరిచ్ఛేదములు తెలుఁగుటీకతోఁ గూడి పూర్ణముగ నున్నవి. టీక రచియించినవా రెవరో తెలియరాదు.

ప్రారంభము :—

శ్రీ వేంకటరమణసహాయము- సటీకాంధ్రశబ్దచింతామణిప్రారంభము- సంజ్ఞాపరిచ్ఛేదము-మూలము:—

విశ్వశ్రేయః కావ్యం-టీక:— కావ్యం-కావ్యము, విశ్వశ్రేయః-విశ్వ-ప్రపంచకమునకు, శ్రేయః-శ్రేయస్కరము. తాత్పర్యము:— అనఁగా కావ్యము నిఖిలలోకములకున్ ధర్మాద్యఖిలపురుషార్థప్రదంబు.

5. ఆంధ్రశబ్దచింతామణి. 971.

ఇందు 45 పత్రములు గలవు-వ్రాంత చక్కఁగ నున్నది. తప్పులు తక్కువ. అటనట నర్ధానుస్వారములు వ్రాయఁబడినవి. పత్రములు మంచి స్థితిలో నున్నవి. కారికలకు సూత్రవిభాగముచేసి టీక వ్రాయఁబడినది.

ఇందు సంజ్ఞా-సంధి-అజంత పరిచ్ఛేదములు గలవు. పిమ్మటిభాగము లేదు. టీకాకర్త యెవరో తెలియదు.

గ్రంథారంభము :—

శ్లో. వాచా మంత్రమయీనాం యః ప్రవక్తా ప్రథమోఽభవత్
ఆచార్యం తం కవీంద్రాణాం వందే వాగనుశాసనం.

సటీకాంధ్రశబ్దచింతామణి ప్రారంభము :—

సంజ్ఞాపరిచ్ఛేదము-సూత్రము:—విశ్వశ్రేయః కావ్యం. టీక-కావ్యం కావ్యము, విశ్వశ్రేయః-విశ్వ-ప్రపంచకమునకు. శ్రేయః-శ్రేయస్కరము. తాత్పర్యము-అనఁగా కావ్యము, నిఖిలలోకములకున్ ధర్మాద్యఖిల పురుషార్థప్రదం బనుట. కాఁగాఁ బైప్రతియు నిదియు నొకేవిషయమును బోధించునవిగాఁ గన్పట్టుచున్నవి.

6. ఆంధ్రశబ్దచింతామణి- బాలసరస్వతీయోపేతము. 4598.

ఇందు 33 పత్రములు గలవు. వ్రాఁత బాగుగనే యున్నది. తప్పులు మెండు. 14,15వ పత్రములలో నజంతపరిచ్ఛేదమునందలి తుది భాగము వ్రాయఁబడలేదు. వ్రాయసగానిపేరు గానరాదు. పత్రము లట నటఁ గ్రిమిదష్టములయినను మంచిస్థితిలోనే యున్నవి.

గ్రంథారంభము :—

విశ్వశ్రేయః కావ్యం తదదోషౌ పరికృతౌ చ వాగర్థౌ
సా వాగ్యా రసవృత్తిః సార్థోయోహి రసో యథాతథం కవిభిః

ఈ ఆర్యకు సూ॥ విశ్వశ్రేయః కావ్యం-అట్టి కావ్యము, సర్వ ధర్మములలో శ్రేష్ఠము. 'నా నృషిః కురుతే కావ్యం' అన్నాడు గనుకను, 'యతే ర్దృష్టిః కవే ర్వచః' అన్నాడు గనకనున్ను పవిత్రము.

సంజ్ఞాదిపరిచ్ఛేదములతుది పద్యము లున్నవి. కృత్యాదిపద్యములు మాత్రము గానరావు. కాఁగా నీప్రతిలో నైదుపరిచ్ఛేదములును గలవు.

గ్రంథాంతభాగము :—

శా. పర్వేందుప్రతిమానసుందరముఖీ పద్మోదరాంచద్విధా
....హర్యక్షరాడ్గామినీ

శర్వాంభోమహ లోచనా ప్రవిలసచ్చామీకరాగారయుక్
సర్వైశ్వర్యకరీ నగాధిపతనూజాతా జగన్మాతృకా.

ఇది శ్రీసకలకవితాస్వతంత్రభట్టారక... కూచి బాలసరస్వతికవి మహోపాధ్యాయప్రణీతంబైన యాంధ్రశబ్దచింతామణి టీకాగ్రంథంబునందు, క్రియాపరిచ్ఛేదము పరిపూర్ణము.

7. ఆంధ్రశబ్దచింతామణి—బాలసరస్వతీయము. 537

ఇందు 34 పత్రములు గలవు. వ్రాఁత చక్కనిది. తప్పులు మెండు. పత్రము లటనటఁ గ్రిమిదష్టములు. ఉన్నంతదనుక గ్రంథపాతములు లేవు. వ్రాయసగానిపేరు గానరాదు.

సంజ్ఞాసంధిపరిచ్ఛేదములు పూర్ణముగను, అజంతపరిచ్ఛేదమున 'స్వంతాన్నామ్నః కు జ్నోర్బహువచనే' ఇత్యాది యార్యతుదివఱకుఁ గలభాగ మిందు వ్రాయఁబడినది. ఆరంభమునఁ గృత్యాదిపద్యములు లేవు. సంజ్ఞాసంధిప్రకరణములతుదిని పద్యగద్యములు గలవు. వ్రాఁతయందలి మార్పులు తప్ప మిగిలిన విషయమంతయుఁ బైప్రతిని బోలియున్నది.

సంధిప్రకరణము తుదిని:—

శా. క్లీంకారాక్షరరూపిణీ నతజనక్లేశౌఘపంకావనీ
పంకేజాతసుహృద్ఘృణాసవనభృత్పాదాబ్జశశ్వన్నిరా
తంకాత్మార్జిత భోగమోక్షజనకోదంచన్మహామాయకా
హ్రీంకారాక్షర హేతుసాధచరబ్రహ్మేంద్రాదిదేవార్చితా.

ఇది శ్రీసకలభాషావాగనుశాసన నన్నయభట్టవిరచితాంధ్రశబ్దచింతామణియందు, యలకూచి బాలసరస్వతిమహోపాధ్యాయప్రణీతాంధ్రశబ్దచింతామణిటీకాగ్రంథంబునందు సంధిపరిచ్ఛేదము తృతీయము.

8. ఆంధ్రశబ్దచింతామణి—బాలసరస్వతీయము. 4597.

ఇది 34 పత్రములు కలది. వ్రాఁత చక్కనిది. తప్పు లంతగ లేవు. పత్రములున్నంతదనుక మంచిస్థితిలో నున్నవి. తొలుత నెనిమిదిపత్రము లకొనలు మాత్రము త్రుటితము లయినవి. వ్రాయసగానిపేరు లేదు.

కృత్యాదిపద్యములు, ' విశ్వశ్రేయఃకావ్యం ' ఇత్యాదిశ్లోకవ్యాఖ్యానముతోఁ గూడినభాగమును నిందు లేవు. 'స్వస్థానే' త్యాదిశ్లోకవ్యాఖ్యానములోఁ గొంతభాగము గడచినపిమ్మటఁ బ్రారంభము. అదిమొదలుగ హలంతపరిచ్ఛేదమునందలి " సంస్కృతపదేన పరిమిత మాంధ్రపదం కర్మధారయో భవతి " ఇత్యాదిశ్లోకవ్యాఖ్యానము తుదివఱకుఁ గలదు. సంజ్ఞ సంధి అజంతపరిచ్ఛేదముల తుదిపద్యములు గలవు. అజంతపరిచ్ఛేదాంతభాగము.

శా. కర్ణాంతాయత చారునేత్రకమలా కర్పూరచూర్ణాప్రపా
 వర్ణశ్రీకరయంత్ర సాదిత విభాస్వద్రూపచిద్రూప సా
 వర్ణోదంచిత మంచబింకుమయ దీప్యద్దివ్యసింహాసనాం
 తర్నిష్పంద విహారహారకలికోద్యత్కాంతికాభూషణా.

గద్య. ఇతి శ్రీసకలభాషాస్వతంత్రభట్టారక యలమూచి బాల
 సరస్వతీ కవిమహోపాధ్యాయప్రణీతంబైన శబ్దశాసనటీకా
 గ్రంథంబునందు అజంతపరిచ్ఛేదము సంపూర్ణము.

9. ఆంధ్రశబ్దచింతామణి—బాలసరస్వతీయము.

ఇందు 113 పత్రములు గలవు. వ్రాఁత బాగుగ లేదు. తప్పులంతగఁ గానరావు. పత్రము లటనటఁ గొలఁదిగఁ గ్రిమిదష్టములు. ఉన్నంతదనుక గ్రంథపాతము లేదు.

తొలుత 45 పత్రములు చింతామణి బాలసరస్వతీయమును, ఆవెనుక 6 పత్రములు చింతామణి కారికలును, పిమ్మట 62 పత్రములు అహోబలపండితీయ వ్యాఖ్యయును గలవు. అహోబలపండితీయమున సంజ్ఞాప్రకరణము ఆరంభమునుండి తుదివఱకుఁ గలదు. కృత్యాదిశ్లోకములు మాత్రము లేవు.

బాలసరస్వతీయటీక ప్రారంభము :—

ఉ. శ్రీకరశాఖమై ద్విజనిషేవితమై సుమనఃప్రజీవనం
 బై కలధౌతసుందరమహాచ్ఛదమై సుమసారవద్ద్యుతి

ప్రాకటమై ప్రశస్తపదపల్లవమై యలరారు నాశ్రితా
నీకఫలప్రదంబు హరినిర్జరశాఖ సమాశ్రయించెదన్.

సీ. చిన్నిచెందొవవిందు కన్నె సేదఁగిరేకు
దోఁపిన యందంపుఁ దురుముతోడ
సరసదూర్వాదళాంకురగుచ్ఛకచ్ఛాయ
లీను నిద్దంపు నెమ్మేనితోడఁ
గరుణారసమరంద భరసంభృతమ్ములై
తనరు నేత్రారవిందములతోడఁ
గాలాహిక్రియ సభక్తజనంబులకు భయో
త్పాదియౌ నభయహస్తంబుతోడ

గీ. హృదయమునఁ గానుపించి యభీప్సితప్ర
బంధశబ్దార్థ విజ్ఞాన భవ్యభక్తి
యొసఁగుఁ గావుతఁ దల్లి భక్తౌఘకరిత
లావి దక్షిణకాలికాదేవి నాకు.

వ. అని యిష్టదేవతాప్రార్థనంబుచేసి మున్నొక్కనాఁడు విద్యానగరిలో
నచింత్యకాపణోపాగమ స్నేహసాహాచర్యుండగు శివయోగివర్యుచే
దేవచోదనం బరిప్రాప్తమైన యంధ్రశబ్దచింతామణి గ్రంథంబు లోకో
పకారార్థంబుగాఁ టీక గావింపంగోరి నెమ్మనంబున.

ఉ. ఏమి మహాత్మ్యతం బిది హరీ హరి యెక్కడి యంధ్రశబ్దచిం
తామణిపక్కి యెక్కడి మతంగనగంబు యుగాదిసంభవం
బై మని చన్న నన్నయమహాకవి యెవ్వఁడు, సిద్ధుఁ డెవ్వఁడా
హా మదగణ్యపుణ్యసముదగ్రతఁ జేకుఱెఁ గాదె యిన్నియున్.

మ. ఇలఁ బ్రజ్ఞాధికులౌ కవుల్ మునుపు లేరే వారు వ్యాఖ్యాతక
ర్తలు గానోపరె, పెక్కువత్సరము లంతర్వ్యాప్తమై యున్న యీ
తెలుఁగువ్యాకరణంబు నాకొసఁగెఁ బ్రీతిం టీక గావింపు మం
చల సిద్ధుండు మదిష్టదేవత విహాపాళుండు నిక్కంబుగన్.

వ.- అని గణించి లోకోపకారసుకృతకీర్తిలాభవితర్కంబునం బ్రహర్షించి యాంధ్రవ్యాకరణభాష్యనిబంధనోత్సుకుండనై యందాది నస్మచ్చరిత్ర మభివర్ణించెద.

సీ. స్థిరకీర్తి నెలకూచి తిప్పనార్యుఁడు గాంచె
శుచిశీలు వల్లభసోమయాజి
నతనికిఁ దిప్పన్న యజ్ఞన్నయు ననంగ
సుచరిత్రు లిద్దఱు సుతులు పుట్టి
రాతిప్పనకు భైరవన్న నన్నయ నాఁగ
నలఘు లిద్దఱు తనూజులు జనించి
రాభైరవునకు నొజ్జర తిర్మలయ్య రా
మనయుఁ జిట్టపయు సూరనయుఁ గల్గి
గీ. రాతిరుమలేంద్రుఁ డళియరామావనీశ
దత్త మెడవిల్లి ముఖ్యసద్గ్రామహేమ
చామరచ్ఛత్రపల్యంకికామణీవి
భూషుఁడై వైదుషీస్ఫూర్తిఁ బొలుపు మించె.

ఉ. అత్యనఘుండు రామఘనుఁ డాత్మజులం గనియెన్ శుచిత్వసాం
గత్యగభీరు భైరవుని నాగన నప్పన రామధీమణిన్
ధృత్యమరాద్రిభైరవమనీషికిఁ గల్గిరి నత్కుమారు లా
దిత్యుఁడు కృష్ణసత్కవి సుధీజనవందితుఁ డబ్బనార్యుఁడున్.

గీ. పాకనాటి సకలపండిత కవిజనా
చార్యుఁడైన కృష్ణయార్యవర్యు
నకును లక్ష్మమాంబికకు నేను నాదిత్య
కవియుఁ గల్గితిమి జగన్నుతులము.

సీ. భాష్యాదిబహుశాస్త్రపరిచయోదాత్తుఁడ
గౌముదీనాటకకావ్యకవిని
భాషావివరణాఖ్యభవ్యశాస్త్రకరుండ
భాషాటస్థాననిబంధనుండఁ

జంద్రావళినయాదిసత్కృతిస్రష్టను
దీప్రవామనపురాణప్రబంధ
భ్రామరీగీతప్రబంధౌఘకర్తను
దక్షిణకాళికాతంత్రచణుఁడఁ
గీ. ప్రకటరాఘవయాదవపాండవీయ
నామకశ్లేషకవితాప్రణాయకుండ
ననఘకౌండిన్యగోత్రుండ నఖిలసుకవి
తాస్వతంత్రుండ బహుకథాధరుఁడ నేను.

వ ఆంధ్రశబ్దచింతామణి తెలిఁగించెద, నిది తొల్లి సకలకవితాప్రవర్తకుండగు శబ్దశాసనుండు సకలకవిహితంబుగా యథోచితసూత్రగర్భితంబులగు నార్యావృత్తంబులఁ బంచపరిచ్ఛేదకంబుగా నమర్చె; నేను నానేర్పుకొలందిఁ దత్సూత్ర విభాగంబును దత్ప్రమేయవివరణంబును దదుదాహరణస్వరూపంబులును, నంధ్రమయగద్యపద్యంబుల నేర్పరించి, నాయాత్మదేవతయగు నంబాదేవి కర్పించువాఁడఁ దదుపక్రమం బెట్టిదనిన "విశ్వశ్రేయః కావ్య" మిత్యాది.

గ్రంథాంతభాగము:—

శ్లో. అత్వాది తత్సమానా మివ దేశ్యానాం క్రియాపదానాం స్యాత్
వర్ణాగమో విశేషః పురుషే ష్వర్థేషు చాపి వచనేషు.

... ...

"దీని తాత్పర్యము:—దేశీయ తెలుఁగులకు ఎత్వాత్వాదులు సమాలే అవును. స్థానస్థానాల వర్ణవిశేషాలు వింత. అ దెట్లనంటె-వచ్చె ననే క్రియకు తద్ధర్మమధ్యమపురుషకు వత్తు-లృడర్థమందు రాఁగలఁడు, ప్రోచు అనే క్రియకు బహువచనమందు-ప్రోతురు - ప్రార్థనమందు ప్రోవుము - చనిరి, వినిరి - ఇత్యాది. క్రియలకు భూతార్థమందు వచ్చె ఎత్వము పరమై యుండగా ఇకారము - ఇవి మొదలయిన వర్ణాగమాలు బహువిధాలు ప్రయోగవేద్యాలు - ప్రయోగము ఆవశ్యకము ఇత్యాది."ఇతి

సకలభాషావాగనుశాసన శ్రీనన్నయభట్ట విరచితాంధ్రశబ్దచింతామణౌ క్రియాపరిచ్ఛేదః.

—: అహోబలపండితీయము :—

గ్రంథారంభము :—

విశ్వశ్రేయః కావ్యం ఇత్యాది- సమస్తశ్రేయస్సాధనం కావ్యం. శుద్ధసారోపలక్షణయా అవ్యభిచారేణ కావ్యనిష్పాదకత్వం ధ్వన్యతే. కవతి - కూయతీతి కవి స్సచ సత్కులీన శ్శుచి ర్దక్ష శ్ఛందోవ్యాకరణాదివిత్ -ప్రశాంతస్సుభగాకారో దైవజ్ఞ శ్చ కవిర్భవే దిత్యాది......

సంజ్ఞాప్రకరణము తుదిభాగము :—

ఇతి శ్రీమత్సీతారామచరణారవిందమిళిందాంతఃకరణేన శ్రీమత్పోలూరిమాధవయజ్వ సముజ్వ.........త్ప్రసాదిత సామ్రాజ్యపండితాఖ్యభరణేన ప్రభంజనవంశాబ్ధిరాకాశశాంకేన అభినవ నన్నయభట్టాచార్యేణ విరచితాయాం కవిశిరో.........చింతామణివ్యాఖ్యాయాం ప్రథమ స్సంజ్ఞాపరిచ్ఛేదః. శ్రీకృష్ణార్పణమస్తు.

10. అహోబలపండితీయము. గ్రం. సం. 3826.

ఇది నన్నయభట్టవిరచితమయిన ఆంధ్రశబ్దచింతామణికి విపులమయిన సంస్కృతవ్యాఖ్యానము. సంపూర్ణము. ఇందలి పత్రములు 142. వ్రాఁత చక్కఁగ నున్నది. తప్పులు సాధారణముగ లేవు. గ్రంథపాతము లేదు. పత్రము లటనటఁ గ్రిమిదష్టములయినను విషయ మంతయు సమగ్రముగ నేయున్నది. ఏనుగ తిమ్మనార్యుని పౌత్రుఁడగు పేరాజకవివర్యుఁడీ ప్రతి వ్రాసికొనినట్లు గ్రంథముతుదిని గద్య యొక్కటి వ్రాయఁబడినది.

"శ్రీమదమారమణకరుణాకటాక్షవీక్షాపాత్రేణ యేనుగతిమ్మనార్యపౌత్రేణ వీరభద్రామాత్యపుత్రేణ, శ్రీవీరమాంబాగర్భశుక్తిముక్తామణినా, కుకవిగర్వాంధకారదినమణినా పేరాజకవిమణినా లిఖితోఽయం-శ్రీమ న్నన్నయభట్టారకప్రణీతాంధ్రశబ్దచింతామణివ్యాకరణవ్యాఖ్యాయాం కవిశిరోభూషణాఖ్యాయాం పంచమః క్రియాపరిచ్ఛేదః."

వ్రాఁత ముగిసిన శుభదిన మెద్దియో తెలియరాదు. ఉత్కృష్టశ్లోకసంస్కారవిశిష్టుఁడయిన కవివరుఁడనుటకు నిర్దుష్టమయిన గ్రంథలేఖనము కొంత సాక్ష్య మిచ్చుచున్నది. వ్రాఁతయెల్లెడలను నిర్దుష్టముగనే యున్నది. అక్కరములు సుస్పష్టముగ నున్నవి.

గ్రంథారంభము :—

శ్లో. శ్రీమద్భూమితలోదరీ తనుభవావక్షోజసత్పంజర
స్థాయత్కీరమణి ర్గిరిప్రవరజాచిత్తాబ్జభృంగాగ్రణీః
భక్తవ్రాతమనోవ్యథాదవశిఖాప్రోద్భూతవర్షాంబుదో
రామ స్సర్వజగంతి పాతు సతతం కారుణ్యపాథోనిధిః. ౧
తాపం నోపరతా ర్ధరోజ్జ్వలశిరోలంకార పాదాంచితో
గాఢోన్నిద్రకలావిలాసవసతిః పద్మాసుహృద్ద్యోతనః
జీవాతుః సతతం సమస్తసుమనోబృందస్య మాద్యత్తమో
భేదీ శీతలగో విభాతి రమలః శ్రీరామచంద్రో విభుః

... ...

... ...

జ్ఞాత్వార్థం హ్యుభయత్ర వాక్యరచనావ్యుత్పత్తి రాకర్ణనే
నేత్రాణాంచ పురాదివర్ణనమపి శ్రేయఃప్రవక్త్వం తథా
శ్లాఘ్యత్వం భగవద్గుణాదికథనే తద్వర్జనే శ్లాఘ్యతా
తద్భేదో న పురాణవక్తృకవిరా డ్జల్పాంధ్రసత్కావ్యయోః ౧౧

పై రీతినిఁ గృత్యాదిశ్లోకము లన్నియు నిందుఁగలవు.

ఇఁక వ్యాఖ్యానారంభము.

శ్లో. విశ్వశ్రేయః కావ్యం తదదోషౌ పరిష్కృతౌ చ వాగర్థౌ
సా వా గ్యా రసవృత్తిః సార్థో హి రసో యథాతథం కవిభిః.

సర్వాణి గ్రంథే ఽస్మిన్ పద్యాన్యార్యాగీతివృత్తాని. "లక్ష్మై ర్సప్తగణాగోపేతా నేమా భవతి విషమే జః" ఇత్యాది సామాన్యలక్షణాత్, "త్రిష్వంశకేషు పాదో దళయో రాద్యేషు దృశ్యతే యస్యాః-పథ్యేతి

నామ తస్యాశ్ఛందోవిద్భి స్స్ఫుటం సమామ్నాత" మితి విశేషలక్ష ణాచ్చ, "ఆద్యర్ధసమా గీతి రితి" పైంగలసూత్రాచ్చ. గురులఘుప్ర మాణనిశ్చయాది తత్ప్రపంచనంతు వృత్తరత్నాకరే తద్వ్యాఖ్యానే లలితే చ ద్రష్టవ్యం.

విశ్వశ్రేయః కావ్యం - కీర్త్యాదిసమస్తశ్రేయస్సాధనం కావ్యం. శుద్ధ సారోపలక్షణయా అవ్యభిచారేణ కార్యనిష్పాదకత్వం ధ్వన్యతే. కవయతే వర్ణయతీతి కవిః సచ సత్కులీనః శుచి ర్దక్ష శ్ఛందోవ్యా కరణాదివిత్, "ప్రశాంతఃసుభగాకారో దైవజ్ఞశ్చ కవిర్భవే" దిత్యాది వచనోక్తగుణసంపన్నః స చ వివేకి వాచిక రాచి కార్థిక శిల్పక భూషణార్థి మార్దవానుగతాఖ్యాభి స్సప్తవిధః... ... ...

వ్యాఖ్యానాంశ్యభాగము :—

శ్లో. హంసీవ మానసా దంత ర్వాణీహంససుమానసే
సేయం కవిశిరోభూషా దూషణారేః ప్రసాదతః

శ్లో. తుష్టో భవే ద్రఘుపతి ర్మయి సత్కృపావా
న్నేత న్మదీయవచనై రపి దుష్టభావైః
హృష్టో భవే ద్ధి సుతలాలనలాలసావాన్
లోకే పితా నిజశిశో ర్వచనై రపార్థైః.

శ్లో. మత్ప్రాణబంధౌ సుగుణైకసింధౌ
శ్రీరామచంద్రే పుషితార్యచంద్రే
లగ్నాకృతి స్సేయ మశేషకాలం
లోకే వరిష్ఠాం లభతాం ప్రతిష్ఠాం.

శ్లో. శ్రీరామాయ సమస్తదైవతశిఖారత్నాయ తే మంగళం
ఘోరాఘౌఘభిదాపటిష్ఠ మధురాఖ్యానాయ తే మంగళం
పారాతీత సమస్త సద్గుణగణాధారాయ తే మంగళం
వీరా యోద్ధృతచంద్రశేఖర ధనుస్సారాయ తే మంగళం.

శ్లో. దుష్టేంద్రారిసమూహనీరదమహావాతాయ తే మంగళం
పుష్పారాత్యనుజన్మ పంకజసుహృజ్జాతాయ తే మంగళం
ఇష్టార్థప్రదచాతురీయుతకృపాశీతాయ తే మంగళం
శిష్టానుగ్రహకారిసద్గుణమణివ్రాతాయ తే మంగళం

ఉ. మంగళ మంగజాతరిపుమంజులమానసమధ్యవర్తికిన్
మంగళ మబ్జజప్రముఖ మానితదైవతచక్రవర్తికిన్
మంగళ మానతార్తికృదమంగళభంగదసాంద్రకీర్తికిన్
మంగళ మాదిమూర్తికి ఘనప్రభమూర్తికి రామమూర్తికిన్.

సీ. ఏశక్తిచే నట్టి దిట్టిది యనరాని
తేజంబు రూపమై తేజరిల్లె
నేమాయలానిచే నిది యసత్తయ్యును
సద్రీతి దృష్టిగోచరతఁ గాంచె
నేశక్తిచే జగం బిది పరిణామమై
నిగమాంతముల కెల్ల నెఱపనయ్యె
నేశక్తిమంతుచే నిజ్జగం బంతయుఁ
దలఁప వివర్తమై తెలియనయ్యె

గీ. నట్టి దంపతు లగసుతాహరహృదంబు
జాతభావితు లీమత్ప్రణీతభక్తి
నాత్మశరణంబు గావున నధికకరుణ
నెంతయుఁ బ్రసిద్ధ మవనిఁ గావింతు రెపుడు.

సీ. పంటతామరకంటిదంటకూఁతురిమోవి
పంటి తీయని తేనె జంట తేఁటి
భూధరాపత్యంపు బుణ్యంపు హృదయంపు
చారు కాసారంపు సరసహంస
బుడుతచందురు మామ పువ్వుఁదాల్పు శిరంబు
నెడయని మదిలోని బెడఁగుమాటు
ప్రాచీనశాస్త్రంపు బహుళోక్తిమర్మంబు
మహిమంపు బలుపెంపు మాయలాఁడు

గీ. గాలిబిడ్డని పాలింటి గగనతరువు
వేవెలుంగుల దొరచూలి వేల్పుగిడ్డి
నిడుద కురువర్ణములు రెండు నుడువువాఁడు
పురుషుఁ డొక్కఁడు మత్కృతిఁ బొదలఁజేయు.

చ. అగతనయాగిరీశ హృదయాంబుజహంస లఖండచిన్మయుల్
జగదవనక్రియాధిక విచక్షణ మానుషవేషసుందరుల్
నిగమశిఖావచోనిచయ నిశ్చితవైభవులైన దంపతుల్
మిగిలినకూర్మి మత్కృతి రచింతురుగాక సత్ప్రసిద్ధిగన్.

గీ కవిశిరోభూషణం బన్న కను భయమున
జిహ్మగులు గొందు లింగుట చిత్రమేమి ?
కవిశిరోభూషణంబన్న కను భయమున
జిహ్మగులు గొందు లింగుట సిద్ధ మరయ.

సీ. కర్కశతర్కవాక్కర్కశాకుంఠిత
విశదమేధావిభాసిలసనంబు
ఫణిరాజఫక్కికా ప్రముఖశబ్దగ్రంథ
సారసర్వస్వవిజ్ఞానపటిమ
యుభయమీమాంసార్థ విభవానుసంధాన
బంధురమేధాధురంధరతయు
వల్మీకసంభవ వ్యాకృత్యలంక్రియా
కోశాదిపరిచిత కౌశలంబు

గీ. సరసకవితామహామార్గ సతతగమన
చతురిమయుఁ గల్గుపండిత జనులకెలమి
నెలవు గానఁజేయు జగతిలో లలితసూక్తి
భూషణంబైన కవిశిరోభూషణంబు.

కం. పోషించి మాధవార్యమ
నీషి ననుఁ సంస్కృతాది నిర్మలభాషా

భాషి నొనర్చి త్రిలిఙ్గజ
భాషాసామ్రాజ్య పట్టభద్రుని జేసెన్॥

ఉ. ఆదిమభాషనన్ను ముదమందఁగఁజేసి మదీయమైత్రి సం
పాదనచేసి మత్కృపకుఁ బాత్రతఁడాసి జనుల్ మెలంగఁగా
రాదె త్రిలిఙ్గభాష కథ రాఁగ మదీయదయానిరీక్షణా
సాధనదక్షులందఱు విచారణ నవ్యులు లేరుగా కిలన్.

చం. అకుటిలకీర్తి నిర్మలత నంచితుఁ డాథళపండితుండు వే
ఱొకఁడగు శబ్దశాసనుఁ డహోయని నన్నన నీడుసేయఁగాఁ
బ్రకటము సాహసంబు కవిరాజులకెల్లనదెట్లు లన్నఁదా
వికృతికి మూలమై యతఁడు విశ్రుతవక్రసమాఖ్యఁ గాంచఁడే.

ఉ. గాదిలి నన్నభట్టన వికారపుఁబేరిడి కూడదంచు లో
నాదరణంబు మానక మహామహులార! గుణాగ్రహైకద
త్తాదరులార! యాదర సహాయులరౌచుఁ గనుంగొనుండు స
మ్మోదవిధానసాధన మపూర్వము మద్రచితంపుఫక్కికన్.

ఉ. వేరనలేదు ధారుణినవీనతరాంధ్ర కవిత్వసంపదా
ధారరసజ్ఞులైన కవితల్లజులైన వినుండు; పాండితీ
పారగులార! మోపరమబంధువులార! తదీయశబ్ద సం
భారము పారముం దెలియఁ బాల్పడ నేన సుఁడీ జగంబునన్.

కం. గట్టిగ నభినవనన్నయ
భట్టాచార్యాభిధాన పటుబిరుదాంకం
బిట్టట్టనక వహించిన
దిట్టను నను బోలఁగల సునీమణి లేరి ?

శా. దాక్షీపుత్త్రిఫణీశముఖ్య కృతులందప్పంచు నొక్కొక్కచో
నాక్షేపింపఁగఁ జాలువారలకు మీ కస్మత్కృతిం జూడఁగా
నాక్షేపంబులు పుట్టనేరవె? సునీహార్యత్తులారా! వినుం
డాక్షేపంబునకు దన్నిరాకృతియు నీయుంచన్మనీషాగతుల్.

క. వేల్పులకు మాఱు వేల్పుల
వేల్పులఁజేనికిని మాఱు వేల్పులఁజేనిన్
గల్పింతు ననుచు నుండఁగ
వేల్పులు మును లేఁగుదెంచి వినయోక్తులచేన్. ౨౧౮

క. గురుశాపవంచితుండై
కరమరుదుగ మాలఁ డయ్యెఁ గావున నితఁ డీ
సురపురి నుండఁగ నర్హుఁడె
పరికింపుము మౌనివర్య ! పావనచర్యా ! ౨౧౯

వ. అనిన విశ్వామిత్రుం డిట్లనియె. ౨౨౦

క. ఈ నరవరు సశరీరుం
గా నాకమునందు నిలుపఁ గలవాఁడ నటం
చే నందఱు వినఁ బల్కితిఁ
గాన మదీయోక్తి నిజముగా నిర్వేశన్. ౨౨౧

శా. ఏ కల్పించిన నాకమందు ప్రమదం బేపారఁగాఁ దారకా
నీకాభ్యంతరసీమ నూర్ధ్వపదవిన్ నిర్నిద్రుఁడై యీతఁ డ
స్తోకప్రాభవుఁడై యధోగతశిరస్కుండై యిరేడైన యీ
లోకంబుల్ గల యన్నియేకులు సుశీలుండై సుఖంబుండెడున్. ౨౨౨

గీ. అనిన నతఁ డట్టులుండుట కాత్మలోన
ననుమతించుచుఁ దదనుగ్రహంబుఁ బొగడి
యమ్మహాత్ముని వీడ్కొని హర్ష మెసఁగ
మునులు సురలు నిజస్థానములకుఁ జనిరి. ౨౨౩

వ. అంత. ౨౨౪

గీ. అనఘుఁ డాకౌశికుండు నిజాశ్రమస్థ
మానులను గాంచి యిచట సమ్మర్ద మింకఁ
గలుగు నెటకైన మన మరుగంగవలయు
ననుచు నచ్చోటు వెలువడి యతిరయమున. ౨౨౫

క. రమణీయ విశాలానగ
రమునం జెలువారు పుష్కరక్షేత్రమునన్
శమదమయుతవినుతంబగు
సమధికనిష్ఠం గొని తపము సలుపుచు నుండెన్. ౭౬

వ. అనంతరంబ. ౭౬

సీ. ధర్మశీలుం డయోధ్యానాథుఁడగు నంబ
రీషుండు మఖ మొనరించుచుండ
నా క్రతుపశువు జంభారాతి ముచ్చిలె
నప్పుడా నృపుఁగని యాజకుండు
పలికె నిట్లవనీశ పటుమదంబున నీవు
పశువు నేమఱియుంటి పశువు లేక
యున్న ప్రాయశ్చిత్త మొగిఁ జేయఁదగు నొండె
పశువున కొక నరుఁ బశువుఁ జేసి

గీ. యాగ మొనరింపవలయు నీ యధ్వరమున
కంతరాయంబు గల్గిన యాగకర్త
కెడయుఁ గావున నధ్వరం బెడయకుండఁ
బశువు వేవేగఁ దెప్పింపు పార్థివేంద్ర. ౭౬

వ. అనిన నమ్మహీశ్వరుండు పుత్త్రకళత్రపరిజనసమేతుండై సత్వరంబుగా
నగరంబు వెలువడి పురగిరిసరిజ్ఝరీగుహాగహనవాపీకూపతటాకవల్మీక
గోష్ఠాదిప్రదేశంబుల నన్వేషించి, యెందునుంగానక చింతాకులమాన
సుండై చనుదెంచి, యొక్కెడ రుచికుండను మహాత్మునిం జూచి,
యతని కిట్లనియె. ౭౬

గీ. క్రతుపశువు నెల్లచోటులఁ గలయ వెదకి
కానలేనైతిఁ గాన నీ సూను నొకని
పశువుగా నిమ్ము దీనికిఁ బ్రతిగ నీకు
లక్ష గోవుల నిచ్చెద నీక్షణమున, ౭౭

వ. అనవుడు. ౨౨౧

క. జనకుం డగ్రతనూజుని
జనని కనిష్ఠాత్మభవుని చన నియ్య మటం
చును జెప్పిరి ముందుగ న
త్తనయులు తమ కిష్టులగుట తగ వాకిడుచున్. ౨౨౨

క. జననీజనకులపల్కులు
విని మధ్యమపుత్త్రు నన్ను విడిచిరి వీరల్
జనవలసె పశువునై నే
నను మ శునశ్శేఫుఁ డిట్టు లని నాన్పుతోన్. ౨౨౩

క. పెద్దకుమారుఁడు తండ్రికిఁ
దద్దప్రియుఁడు చిన్నకొడుకు తల్లికిఁ బ్రియుఁ డీ
యిద్దఱు వదలినవాఁడన్
మద్దెముఁడను వత్తునేను మానవనాథా! ౨౨౪

వ. అని మఱియు నిట్లనియె. ౨౨౫

గీ. సీవొసంగెద నన్నట్టి గోవుల నిఁక
వీరలకు నిమ్మటన్న నద్ధారుణీశ
వర్యుఁ డా లక్షగోవులు వారికిచ్చి
యతని రథమున నిడికొని హర్ష మెసఁగ, ౨౨౬

వ. సత్వరంబుగాఁ జనుదెంచి, పుష్కరక్షేత్రంబున విడిసియున్న సమయం
బున నచ్చటఁ దపోనిష్ఠాగరిష్ఠుండై యున్న గాధేయుసమీపంబునకుం
జని, శునశ్శేఫుం డతివినయంబున దండప్రణామంబు లాచరించి, దీన
వదనుండై యతని కిట్లనియె. ౨౨౭

క. మా తండ్రి పెద్దకొమరుని
మా తల్లియుఁ జిన్నసుతుని మక్కువఁగని యీ
రీతి నను నంబరీషున
కాతత మఖపశువుగాఁగ నమ్మిరి మామా! ౨౨౮

క. కలుషాత్ములు వారెక్కడి
తలిదండ్రులు నాకు నీవ తలిదండ్రివి కే
వలవిధివి నృపతిమఖమున
ఫలమొసరిచి నన్నుఁ గరుణ బ్రతికింపఁగదే. ౭౭౯

క. అని దీనవృత్తి నభయం
బనివారణ వేఁడుచున్న నల్లుని ఖీతా
త్ముని నాదరించి కౌశిక
ముని తన సూనులను జూచి ముదమునఁ బలికెన్. ౭౮౦

సీ. తనుభవులార ! యిమ్మనికుమారుఁడు నాకు
నల్లుండు శరణార్థి యయ్యెఁ గాన
మీలోన నొకఁడు నెమ్మిని యాగసిద్ధికై
పశువయి బ్రతికింపవలయు నితని
భువిలోనఁ బురుషుండు పుత్త్రులఁ గాంచుట
పరలోకసౌఖ్యంబుఁ బడయఁగాదె
యితని మీరలు గృప నీక్షించి బ్రోచుట
పరలోక మిదె నాకుఁ బరమపదము

గీ. మఱియు నిది బంధుకృత్యం బమర్త్యవహ్ని
తర్పణంబును నభయప్రదాన మధ్వ
రావన బును మద్వచనాదరంబు
గాన ధర్మంబు మీకింతకంటెఁ గలదె. ౭౮౧

వ అనిన వారు సమ్మతింపక తండ్రి కిట్లనిరి. ౭౮౨

క. త్రాతల మంచును నిజ తను
జాతులఁ దనుమాసి యన్యజన్ముల బ్రోవం
జూతురె యెవ్వారైనన్
దాతుడ (?)వీవైన నగుము తగ విప్రులుకుల్. ౭౮3

వ. అనిపలుకుచున్న నిజనందనులం జూచి కోపించి మద్వచనాతిక్రమ
ణంబుచేసితిరి గావున, మీరింక సహస్రవత్సరంబులు శునకమాంసంబు
భక్షించుచు, బహుదుఃఖంబులంబడి చరింపుఁడని శపించి, విశ్వామి
త్రుండు కరుణాసమేతుండై శునశ్శేఫునిం గాంచి యిట్లనియె. ౨౮౪

గీ. రెండు మంత్రంబులిచ్చెద నిందు వేల్వ-
వాని జపియింపఁగా భద్రమౌను నీకు
యాగఫల మబ్బు సరపతి కనుచు వాని
నిచ్చి పంచిన సతఁ డేఁగె మెచ్చు గులుక. ౨౮౫

చ. బలయుతుఁడైన రాజట విభావరిఁబుచ్చి, ప్రభాతవేళఁ దా
నెలమి మఘక్రియాదేశమున కేఁగి మునీంద్రజు యూపమందు సొం
పలరఁగఁ గట్టి గంధకుసుమాదులచేఁ బహుపూజచేసి ని
శ్చలమతి యాజకోత్తముల వెసన్ విశసింపఁ దలంప నంతలోన్. ౨౮౬

మ. తాపసనాథసూనుఁడు యథావిధి సమ్మహనీయమంత్రములే
వేఁబఠియింప నింద్రుఁడు నుపేంద్రుఁడు నాడకు వచ్చి వేల్పుచే
భూపతిఁ గాంచి, తత్సవనపూర్ణఫలంబు నొసంగి యాశున
శ్శేఫుని ప్రాణరక్షణముచేసి దివంబున కేఁగి రంతటన్. ౨౮౭

చ. అనఘుఁడు కౌశికుం డధికమైన తపంబు సహస్రవర్షముల్
ఘనతర నిష్ఠఁజేయు నల కంజభవుండును నిర్జరుల్ రయం
బునఁ జనుదెంచి నీతపము పూజ్యమగున్ ఋషివైతి వంచు వేఁ
జన ముదమంద కెప్పటికిఁ జండతపం బతఁ డాచరింపఁగన్. ౨౮౮

ఉ. మీనవిలోచనంబులు సమిద్ధతటిల్లతికాభమైన నె
మ్మేను ప్రసూనగుచ్ఛముల మించు కుచంబులు నీల వేణి చం
ద్రానన ముల్లసత్కటి సమంచితహాసముఁ గల్గి వెల్గు న
మ్మేనక వచ్చి చెంగట గమింపఁగఁ గన్గొని మోహితాత్ముఁడై. ౨౮౯

ఉ. చేడియ నామనంబుఁజొరఁ జిత్తభవుండు శరంబు లేయుచు
న్నాఁడు రతిప్రసంగముల నాకు ముదం బొనరింపు మంచుఁ బూఁ

బోఁడినిఁగూడి కోరికలు పూర్ణములై వెలయన్ దశాబ్దముల్
క్రీడ యొనర్చి, యాత్మఁ బరికించి ఘనంబగు తెల్విఁ గాంచుచున్. ౭౯౦

క. ఈ నెపమున నా తపముని
మానుపఁ దలపోసి సురలు మానితయగు ని
మ్మానినిఁ బంపి రటంచును
మానిని నమ్మగువఁ బంచె మగుడన్ దివికిన్. ౭౯౧

క. పంచి విజితేంద్రియుఁడనై
పంచాస్త్రు జయింతు ననుచు భావించి హిమా
భ్యంచితశైలము వెనుకన్
వంచనలేకుండఁ దపము వర్ధిలఁ జేసెన్. ౭౯౨

వ. అట్లు కౌశికీతీరంబునందు. ౭౯౩

ఉ. ఘోరతపంబుఁ జేయఁ గనుఁగొంచు సురల్ భయసంవృతాత్ములై
నీరజగర్భుఁ గాంచి యిఁక నీవు మహర్షి వనంగఁ గౌశికుం
డారయ నర్హుఁడన్న నటులయ్యెడు నంచు నతండు గాధిజుం
జేరి మహర్షివైతి వనఁ జెచ్చెర ధాతకు నాతఁ డిట్లనెన్. ౭౯౪

క. నను బ్రహ్మర్షి వటంచున్
బనివడి తథ్యముగ నీవు పలికెదాఁకన్
ఘనదీక్షఁ దపముఁ జేసెద
దినకరతేజోగరిష్ఠ ! దేవజ్యేష్ఠా ! ౭౯౫

క. అన విని యౌఁగాక యటం
చును బంకజసంభవుండు సురలాత్మనివే
శనములకు నరుగ వెడియు
ఘనమాత్సర్యంబుతోడఁ గౌశికుఁ డచటన్. ౭౯౬

సీ. అతినిష్ఠవే నిరాహారుండు నూర్ధ్వబా
హుండునై శీతున నుదకములను

వేసవులను బంచవీతిహోత్రులమధ్య
మునను బ్రావృట్కాలమునను బయట
నుండి వెయ్యేడు లత్యుగ్రమౌతప మొన
రింపఁగా నంత నిలింపవిభుఁడు
రంభను గాంచి యోరామ నిర్జరహిత
కార్యంబుఁ జేయంగఁ గడఁక నరిగి
గీ. కౌశికుఁ డొనర్చు తప మంత గాసిచేసి
రమ్మనఁగ నన్నుశపియించు నమ్మునీంద్రుఁ
డధికరోషాత్ముఁ డచటికి నరుగ వెఱతు
ననినఁ గ్రమ్మఱ దానికిట్లనియె నతఁడు. ౭౯౭
క. నీ కింత వెఱవ నేటికిఁ
బ్రాకటముగఁ దోడునీకుఁ బంచెద నానా
లోకజయకాముఁ గామున్
గోకిలముల వెనుక నేను గోరిక వత్తున్. ౭౯౮
వ. అనిపలికిన. ౭౯౯
సీ. రాకాశశాంకు నిరాకరించు మొగంబు
కలువఱేకుల నేలు కన్నుదోయి
బింబికాఫలసన్నిభంబైన యధరంబు
ఘనమండలముఁబోలు కచభరంబు
కరికుంభముల మించు గబ్బిచన్నంతులు
గగనభాగము నెన్నఁదగిన నడుము
పల్లవశ్రీ ల్వెదచల్లు హస్తంబులు
సరసిజంబులఁ గేరు చరణయుగము
గీ. పరభృతంబుల వంచించు భాషణములు
నంచబోదల నిరసించు యానములును

కనకలతికోపమంబైన కాయ మలర
రంభ చనుదెంచెఁ గౌశికారామమునకు. ౨౦౦

వ. ఇట్లు చనుదెంచి. ౨౦౧

క. మకరాంకుఁడు సుమనస్సా
యకములు వడి నేయు పికచయంబులు గూయన్
సకలజనమోహసంధా
యకమగు గానం బొనర్చు చండఁజనింపన్. ౨౦౨

క. కనుఁగొని కౌశికుఁడు మనం
బునఁ గడుఁ దలపోసి మత్తపోధంగను దా
నొనరింపఁ నింద్రుఁ డనిచిన
ఘనగర్వముఁ బూనివచ్చెఁగద యిది యనుచున్. ౨౦౩

క. రోషానలదీప్తుండై
యోషామణిఁ జూచి దుర్గుణోపేతమహా
దోషా! పదివేలేఁడులు
పాషాణమ వగు మటంచు పరఁగ శపించెన్. ౨౦౪

గీ. అట్లు శపియించి శాపకాలాంత మగుడుఁ
బడఁతి యొక విప్రువలన శాపంబు దొలఁగు
ననుచు వచియింపఁగా శిల యయ్యె రంభ
యట నిలవలేక సరగున నరిగె మరుఁడు. ౨౦౫

వ. అంత. ౨౦౬

సీ. తనతపం బటు కొంత దఱిఁగిన వగవక
యజుఁడు బ్రహ్మర్షి వీవై తివనుచు
ననుఁ బల్కునందాఁక ఘననిష్ఠఁగై కొని
హానివిహీన సహస్రహాయనములు

నిర్జితేంద్రియుఁడనై నిశ్చలచిత్తుండ
నై నిరాహారుండ నగుచు నుండి
యూర్పులు పుచ్చక యురుతపం బొనరింతు
ననుచు నుత్తరదిశ నపుడు విడిచి
గీ. తూర్పుదెసకు నేఁగి నేర్పుమీఱంగ సి
ద్ధాశ్రమ స్థలంబునందుఁ జేరి
వరుసతో సహస్రవత్సరంబులు నింక
నుగ్రతప మొనర్చి యొక్కనాఁడు. ౧౦౭
క. పారణఁ జేయఁదలంచిన
వారిదవాహనుఁడు విప్రవరుఁడై దన కా
హారము వేఁడిన ముద మే
పారఁగ నిడ నన్న మంత యతఁడు భుజించెఁ. ౧౦౮
వ. అనంతరంబ. ౧౦౯
ఉ. పాయని నిష్ఠఁ గౌశికుఁ డపారతపంబు సహస్రవర్షముల్
చేయుచునుండ మూర్ధమునఁ జిత్రకరాతిభయంకరాగ్నికీ
లాయుతసాంద్రధూమనికరంబులు వెల్వడి వెక్కసమూహమై
హాయసగహ్వరీ ఘనతరాంతర మంతయు నాక్రమింపఁగన్. ౧౧౦
క. నక్షత్రంబులు రాలెను
సక్షోభములయ్యె సప్తజలధులు జగముల్
విక్షేపించెను మిడుఁగురు
లక్షణములగుచుఁ బర్వ పతనులు వడిమెఁ. ౧౧౧
క. నగములు తావులు దప్పెను
ఖగములు మృగములును బన్నగంబులు సోలెన్
వెగడొందె దివిజవర్గము
గగనము మొఱవెట్టె ధరణి కంపముఁ జెందెన్. ౧౧౨
గీ. అపుడు సురముని గంధర్వ లబ్జభవుని
కడకు వెసనేఁగి తత్పాదకమలములకు

భక్తిచే మ్రొక్కి మా విన్నపంబు లింకఁ
గరుణఁ గైకొనుమని చెప్పఁగడఁగి రిట్లు. ౮౧౩

శా. విశ్వామిత్రుఁడు బ్రహ్మమహా తపముఁ గావింపంగఁ బూనెన్; మరా
ళాశ్వా! యిమ్మెఁక నమ్మహామునికి బ్రహ్మర్షిత్వ మైనన్ మహా
శశ్వద్వైభవశాలి బ్రహ్మపురరాజ్యంబైన నీవేని నీ
విశ్వంబుల్ దెగుఁ దత్తపోనిలసఖావిఖ్యాతకీలాలి చేన్. ౮౧౪

గీ. అనినఁ బద్మజుండు మునిసురయుక్తుఁడై
వచ్చి గాధితనయు నిచ్చఁ జూచి
పటుతపోబలమున బ్రహ్మర్షి వీవైతి
విట్టి ఘోరతప మిఁకేల యనుడు. ౮౧౫

వ. కౌశికుండు వాగీశున కిట్లనియె. ౮౧౬

గీ. బ్రహ్మసంభవుండు బ్రహ్మర్షివరుఁడగు
నవ్వసిష్ఠుఁ డిచటి కరుగుదెంచి
పరఁగ నన్నుఁ గాంచి బ్రహ్మర్షి వైతి వీ
వనక నమ్మనేర నయ్య జియ్య! ౮౧౭

వ. అనిన విని బ్రహ్మాదిదేవత లవ్వసిష్ఠమునీంద్రునిం బిలిపించిన, ౮౧౮

ఉత్సాహ. తర్షితైవ వసిష్ఠుఁ డటకుఁ దరలివచ్చి గాధిజున్
హర్ష మొప్పఁగని తపోమహత్త్వమునకు నీవు బ్ర
హ్మర్షి వైతి వింక సందియంబు మాను మన జితా
మర్షుఁడగుచుఁ గౌశికుం డమందసంధితాత్ముఁడై. ౮౧౯

క. ఘనుఁడైన వసిష్ఠుని పద
వనజయుగంబునకు భక్తి వందన మిడి పూ
జన మొనరించి నుతించెన్
జని రంతట నెలవు సరసిజప్రముఖసురుల్. ౮౨౦

వ. అనిచెప్పి, శతానందుండు వెండియు నిట్లనియె. ౮౨౧

గీ. తపముబల్మిని గాధిసంతతి సలిపిన
కార్యములు చెప్పఁగా ననేకములు గలవు
రూఢిగా నెన్న హరియొ హరుండొ కాక
యతఁడు కేవలమానియే యినకులేంద్ర! ౧౨౨

క. అని చెప్పిన దాశరథులు
జనకుం డచ్చోటనున్న జనులుఁ మునులున్
విని మనముల నరుదందుచు
వినుతించిరి ఘనచరిత్రు విశ్వామిత్రుఁ. ౧౨౩

వ. అంత రామచంద్రుండు శతానందున కిట్లనియె. ౧౨౪

క. అందమ్మగుపేర శతా
నందుడ వతివిశదవాగ్గణంబులను శతా
నందుఁడవు పరబ్రహ్మా
నందుఁడ వీ వక్షపాదనందన! తలఁపన్. ౧౨౫

వ. అని యనేకవిధంబుల వినుతించుచున్నయవసరంబున సరోజబాంధవుం డస్తగిరిమస్తకాంతరితుం డగుటయు నారాత్రి చనిన మఱునాఁడు కౌశికమునీంద్రుండు కాలోచితంబులు దీర్చి రామలక్ష్మణసమేతుండై జనకమందిరంబున కరిగి జనకకృతసత్కారసంతుష్టమానసుండై జనకున కిట్లనియె. ౧౨౬

గీ. జనకభూపాల! నీయింటఁ దనరుచున్న
రాజశేఖరచాప మీరాజసుతులు
గనుఁగొనెడు వేడ్క వచ్చిరి గాన నిటకు
సరగఁ దెప్పింపు మావిల్లు జనులచేత. ౧౨౭

వ. అనిన జనకుండిట్లనియె. ౧౨౮

క. శివునకు దక్షాధ్వరమున
నవభాగము లొసఁగకున్న శంకరుఁడు మహా
హవమున నీధను వందుచు
దివిజావలిఁ బాఱఁద్రోలెఁ దీవ్రాస్త్రములన్.

క. అంతట గీర్వాణు లుమా
కాంతుని శరణంబువేఁడఁ గరుణాయుతుఁడై
శాంతిఁగని సురలకెల్లను
గంతుహరుం డభయమొసఁగె ఘనమోదమునన్. ౨౩౦

వ. తదనంతరంబ. ౨౩౧

సీ. అనఘ మత్కులపూర్వుఁడగు దేవరాతున
కిచ్చె నీకోదండ మిందుధరుఁడు
నాఁ డాదిగా మునినాథ యీచాపంబు
మాయింటనుండు సన్మాన్యలీలఁ
గ్రతుభూతలంబు నాఁగట నేను దున్నుచు
నుండంగ నందొక్క యువిద పుట్టె
సీతాంతరంబునఁ జెలువ జన్మించుట
సీతాభిధానంబు చేసి తనయ

తే. గాఁగఁ బెంచితిఁ బరిణయకాల మగుడు
శంకరశరాస మెక్కిడఁజాలువాని
కిత్తు నాకూఁతునని యెల్లయెడలఁ జాటఁ
బంచినాఁడ స్వయంవరం బంచితముగ. ౨౩౨

శా. ఆవార్తల్విని రాజనందనులు నెయ్యంబొప్ప నీప్రోలికిన్
వేవేగన్ జనుదెంచి బాహుబలమున్ వీర్యంబు శోభిల్లఁగా
నా విల్లంది కదల్పలేక మదిలో నాశ్చర్యమేపారఁగాఁ
బోవంజొచ్చిరి వారిదేశములకున్ బుణ్యాత్మ! లజ్జించుచున్. ౨౩౩

ఉ. కొందఱు మేదినీపతులకుంఠితవిక్రమ మొప్ప వారణ
స్యందనవాజిసద్భటచయంబులతోఁ జనుదెంచి నేను మె
చ్చం దగఁ జాప మెక్కిడఁగఁజాలక యాలముసేయఁబూని నా
ముందఱ నిల్వలేక బలముల్ చెడిపోయిరి వచ్చుత్రోవలన్. ౨౩౪

ముత్కరుఁ డీరాముఁడు శశి
భృత్కోదండంబు నెక్కు వెట్టిన నిపుడే
మత్కన్య నితని కిచ్చెద
సత్కర్మలు నన్ను సత్యశాలి యనంగన్. ౮౩౫

వ. అనిచెప్పి జనకనృపాలుం డా శరాసనంబుఁదగువారిం బనిచి తెప్పించి
సభాతలంబునందుఁ బెట్టించి, విశ్వామిత్రున కిట్లనియె. ౮౩౬

గీ. గరుడగంధర్వయక్షరాక్షసులకైన
సమరులకునైన దుర్భరంబైన యీ శ
రాసనం బెత్త మనుజుల కలవియగునె
యైన రాఘవులకుఁ జూపు మనఘ ! దీని. ౮౩౭

వ. అనిన విని కౌశికమునీంద్రుండు రామభద్రున కిట్లనియె. ౮౩౮

గీ. దశరథాత్మజ యిటు చూడు దండహస్త
చండకిస్మయఖండనోద్దండఖండ
పరశుకోదండ మిది దీని బలిమి నెత్తి
యెక్కు వెట్టుము ఘనకీర్తి దక్కు నీకు. ౮౩౯

చ. అని ముని పల్క, రాముఁడు శరాసనముం గని చేరి దానిపైఁ
దనరుచునున్న కప్పు ప్రమదంబొదవన్ వెడలించి ధాత్రి న
ద్ధనువిడి నారిఁగూర్చి సుకృతంబగుముష్టిని బట్టి యెత్తి లీ
లను దెగఁదీయఁగా విరిగె లస్తకసీమకు విల్లు గొబ్బునన్. ౮౪౦

సీ. పుండరీకాక్షుండు చండధామాన్వయ
మండనుండగు రాఘవుండు సభను
ఖండేందుధరునికోదండంబు నడిమికి
ఖండించి తనదైన గండుఁ జూపు
చుండఁ గార్ముక మహోద్దండనిర్ఘోషంబు
మెండుగా బ్రహ్మాండభాండమెల్ల
నిండంగ నిద్ధరామండలంబు వడంకెఁ
గొండలు గదలె నక్కుండలపతి

గీ. బెండుపడె దేవదైత్యుల గుండె లవిసెఁ
గాండనిధులు గలంగ మార్తాండసోమ
మండలము లధ్వముల్ దప్పియుండె బ్రుక్క
కాండములు రాలె వడగళ్ళపిండులట్ల. ౧౮౧

గీ. అమ్మహారావ మాలించి యధికసత్వ
రాజితుండైన జనకధరావిభుండు
కౌశికుండును రామలక్ష్మణులుదక్క
నెల్లవారలు సభను మూర్ఛిల్లి రపుడు. ౧౮౨

వ. అంత ముహూర్తమాత్రంబునకుఁ దెలివినొందిన దండంబులందలరారు
సభాసదులు తమలోన. ౧౮౩

సీ. శివుని కార్ముక మెత్తి యవలీల విఱువంగ
శివునంతవానికిఁ జెల్లుఁగాక
యన్యుల వశమౌనె యనువారు రాజశే
ఖరు విల్లు రాజశేఖరుఁడు విఱిచె
చిత్ర మేమనువారు చేరిమహాబలుం
డతిసమర్థతచే శరాసనంబు
విదళించునట్టు లివ్వేళ మహాబలుం
డగు సీతఁదెలమి శరాసనంబు

గీ. శకలములుచేసె మునుపున్న సరణిగాదె
యనెడువారు మహాసాధ్య మనెడువారు
హరిపరాక్రముఁ డీరాముఁ డనెడువారు
పూరుషోత్తముఁ డితఁ డనువార లైరి. ౧౮౪

వ. ఇట్లనేకు లనేకవిధంబుల రామభద్రుం బ్రశంసించుచున్న విని జనక
మహీశుండు కౌశికమునీంద్రున కిట్లనియె ౧౮౫

ఉ. ఓమునినాథ ! నీకృప మహోన్నతభాగ్యము నేఁడు గల్గె నీ
రాముని విక్రమంబు మది రంజిలఁ గంటిని నామనోరథం
బీమనుజేంద్రు నల్లునిగ నిప్పుడు గైకొన నొప్పు దేవతా
స్తోమము మెచ్చ నాపలుకు సూనృతమై యలరారు నిమ్మహిన్. ౧౮౬

చ. అన విని కౌశికుండు ముదమందిన డెందముతోడ నాతనిం
గనుఁగొని యిట్లుపల్కు; జనకక్షితిపాలక! నీదు వాక్యముల్
వినఁదగుఁ బెండ్లియత్న మిఁక వేగముసేయుము సీతరాజకుం
బెనిమిటి రాఘవుండగుటఁ బెంపువహించు భవద్యశం బిలన్. ౧౪౭

క. నారాయణుండు దుగ్ధాం
భోరాశికి నల్లుఁడైన పోలుపున ధరలో
సీరాముఁడు నీయల్లుం
డై రాజిల నీదుభాగ్య మభినుతికెక్కున్. ౧౪౮

క. అని ముని పల్కిన వినుచును
జనకుం డెద ముదము గదియ సచివులఁ గనుచున్
ఘనులార మీ రయోధ్యకుఁ
జని దశరథుఁగాంచి వినయచాతురి మెఱయన్. ౧౪౯

గీ. తగిన మాట లాడి తనయుల పెండ్లికిఁ
దర్లిరం డటంచు దశరథేశుఁ
బిలువ నేఁగుఁ డనినఁ జెలఁగుచు సరగ న
యోధ్యకేగి మంత్రు లుచితగతిని. ౧౫౦

వ. దశరథేశ్వరుఁ బొడగని యిట్లనిరి. ౧౫౧

చ. జనకనృపాలు డంపినవెసం జనుదెంచితిమయ్య వేడ్కన
మ్మనుజవరేణ్య మంత్రులము మావచనంబు లతండు పల్కుచొ
ప్పన మది నెంచఁగా వలయు భూరిశుభం బొనగూడు నీకుఁగొ
బ్బున నెఱిఁగింతు మవ్విధముఁ బొందుగ భాస్కరవంశవర్ధనా! ౧౫౨

సీ. దశరథేశ్వర నీదు తనయులు రామల
క్ష్మణులు విశ్వామిత్ర మౌనివెనుకఁ
జనుదెంచి పెక్కండ్ర దనుజులఁ బరిమార్చి
కౌశికసవనంబు గాచి పిదప

గౌతమముని జనగ్రామణీ భామినీ
శాపంబు దొలఁగించి జనకనృపతి
యొనరించు యాగంబు గనఁగొన మిథిలకు
నేతెంచి రచ్చట భూతనాథు

గీ. విల్లు రాముండు నిజ భుజవీర్యమునను
విరువ జనకమహీశుఁ డవ్వేళ మిగుల
సంతసించుచు సుతను భూజాత పూత
సీత రామునిజాయఁగాఁ జేయఁ దలఁచె. ౮౫౩

క. అటు దలఁచి నెమ్మది మహో
త్కట సంతోషమునఁ బొంగి కౌశికమునితోఁ
బటుమతిఁ దెల్పఁగ శుభ మిటు
ఘటియిల్లు నటంచుఁ బల్కెఁ గరుణ న్మునియున్. ౮౫౪

వ. అట్లగుటం జేసి, ౮౫౫

క. వేవేగ మిమ్ముఁ దోడ్కొని
రావలయు నటంచు మమ్ము రహి నజజనక
త్మాన్మవరుఁడు పనిచెఁ గావున
భూవర విచ్చేయవలయుఁ బోలుపుగ నటకున్. ౮౫౬

మ. అని దెల్పంగ నజాత్మసంభవుఁ డమందానంద చేతస్కుఁడై
జనకత్మాన్మవిభుమంత్రిముఖ్యులకు విస్తారాంబరంబుల్ మణుల్
కనకంబుల్ దగనిచ్చి రాఘవుల సత్కల్యాణవార్తన్ బురం
బునఁ జాటించిన వించుఁ బౌరనికరంబుల్ సంతసిల్లెన్ గడున్. ౮౫౭

వ. అంత దశరథమహీకాంతుండు పురాలంకరణంబు సేయించి దివ్యాం
బరాభరణంబులు ధరించిన వసిష్ఠవామదేవకశ్యపమార్కండేయ
కాత్యాయనాత్రి జాబాలి ప్రముఖమహామునులును, సుమంత్రాది
మంత్రులుం బరివేష్టింప, భూసురాశీర్వాదనాదంబులు సెలంగ,
నపరిమితోత్సాహంబునఁ బుణ్యాంగనాసముదయంబులు పౌరజనం
బులతోడ నేతేర, మిథిలాపురప్రయాణోన్ముఖుఁ డగుటయు, ౮౫౮

గీ. కనకమణిభూషణార్చులు కాయములను
నిండ, ముత్తెంపు గొడుగులనీడ లమర,
భరత శత్రుఘ్ను లురుతరభద్రగజము
లెక్కి వచ్చిరి తండ్రికి నింపుమిగుల. ౮౬౯

సీ. ఘనతర నిస్సాణ కాహళభేరికా
వరమృదంగధ్వనుల్ వఱలుచుండ
వైణికగాయకవాంశికాదులు కను
సైఁగలచతురతల్ సారెఁ దెలుప
వారకాంతామణీవర్గంబు నర్తన
గానచాతుర్యముల్ పూని నడువ
వంది మాగధ సూత బృందంబు లిరువంక
లందుండి సన్నుతు లాచరింప

గీ. గజతురంగశతాంగసంఘములఁ గూడి
భటులు నిశితాయుధంబులు పట్టి కొలువ
ఛత్రచామరముఖ్య లాంఛనము లలరఁ
బురము వెలువడె నారాజపుంగవుండు. ౮౭౦

వ. ఇట్లయోధ్యాపురంబు నిర్గమించి, సపరివారుండగు నాదశరథేశ్వరుండు మార్గంబులఁ బురంబులు విపినంబులు మహానదులాదిగాఁ గలుగు నవియెల్ల నతిక్రమించి, కతిపయప్రయాణంబుల విదేహనగరంబుఁ బ్రవేశించిన నవ్వార్త యెఱింగి యప్పుడు. ౮౭౧

క. ఎదురేఁగి జనకనరపతి
మది మోదము గదుర నజకుమారు నుతించెన్
మృదుతరభాషణములచేఁ
ద్రిదశేంద్రునిఁ బొగడు వరుణదేవునిమాడ్కిన్. ౮౭౨

గీ. సన్నుతించి యథావిధి సత్కరించి
ఘనవసిష్ఠాదిమునిజన గ్రామణులకు

వినతు లొనరించి వారి దీవనలు గాంచి
తగిన నెళవున విడియింపఁ దలఁచి యంత. ౨౬౩

క. విడిదలఁ జూపఁగఁ గనుఁగొని
వడివడి లెండనుచు భద్రవాద్యస్వనముల్
కడుఁ జెలఁగ దశరథుఁడుఁ బరు
వడి నచ్చటఁ జేరె సపరివారుం డగుచున్. ౨౬౪

వ. ఆసమయంబున. ౨౬౫

చ. కుశకులసంభవుండు ననఘుండగు గాధిసుతుండు వేడ్కనా
దశరథుఁ జూడఁగోరి వితతప్రభులన్ జనమాన్యులన్ మహా
యశులను రామలక్ష్మణుల నర్మిలిఁ గైకొని రాఁగ నాతఁడున్
భృశవినయంబునన్ మునివరేణ్యునిపాదము లంటి మ్రొక్కుచున్.

క. మునివర నీకారుణ్యము
నను శుభములఁ గంటి ధరణినాథస్తవముల్
గొనఁదగు కీర్తులఁగంటిని
నిను వినుతింపంగ నేర్తునే ధీరమణీ. ౨౬౭

చ. అని పలుకంగ పూని ముదమందుచు దీవనలిచ్చి వంశపా
వన వినుఁ; నీకు ధాత్రి నరివత్తురె పార్థివులంచుఁ బల్కి స
య్యనఁగని రామలక్ష్మణుల నయ్యకు మ్రొక్కుఁ డటంచుఁ దెల్పఁగా
వినయముతోడ వారు పృథివీపతికిన్ దగ మ్రొక్కి నిల్చినన్. ౨౬౮

క. నందనులఁ గౌఁగిలించి య
మందానందంబుతోడ మనుజేంద్రుఁడు సం
క్రందనతుల్యుఁడు వారల
నందుగ దీవించె నంత నాతనితోడన్. ౨౬౯

గీ. కౌశికుఁడు పల్కె నాదుయాగంబుఁ బ్రోచి
దివిజు లభినుతిసేయంగఁ దేజరిల్లి

జనకుఁడొనరించు సవనంబు నరవిఁజూడ
నరుగుదెంచిరి నీసుతు లవనినాథ. ౮౭౦

ఉ. రాముని విక్రమంబు సచరాచరమైన జగంబులో మహో
ద్దామ మటంచు నెన్నఁదగ ధర్మగుణాన్వితు సాధురక్షకున్
శ్రీమహితాంగు సన్నుతవిశేషచరిత్రుని నిర్మలాత్ముని
రామునిఁ బుత్త్రుగాఁబడసి రంజిలుచుంటివి వైభవంబునన్. ౮౭౧

క. సత్యవచనంబు దప్పక
నిత్యము బుధవినుతిఁగాంచి నెగడెదు ధరణీ
పత్యవతంసమ భవదా
న్నత్యముఁ బొగడంగవశమె నలువకునైనన్. ౮౭౨

క. అనిపలుక నంత జనకుం
డినకులవల్లభునిఁ జూచి యిట్లను నృప నీ
ఘనతరసంబంధము నా
మన మలర ఘటిల్లె నేఁడు మద్భాగ్యమునన్. ౮౭౩

గీ. అనుచు జనకనృపాలుండు వినయరీతిఁ
బలుకు నమ్మాట కలరుచుఁ బంక్తిరథుఁడు
వినుము నరపాల నీవు నావియ్యమగుట
నామహోన్నతి జగతి నెన్నంగవశమె. ౮౭౪

చ. అనివచియింప వించు జనకావనిపాలకుఁ డా నృపాలు వీ
డ్కొని తనమందిరంబునకు గొబ్బున నేఁగి యమాత్యవర్గమున్
గనుఁగొని పెండ్లియత్నమిఁక గ్రక్కున సేయవలెంగదా యటం
చును దగనాడ నీమత ముచొప్పున యత్నములయ్యె నన్నియున్ ౮౭౫

వ. అనిచెప్పిన సంతోషించి, యమ్మఱునాఁడు జనకభూపాలుండు సకల
జనంబులు పరివేష్టింప సభాస్థితుండై మంత్రులంగనుంగొని దశర
థేశ్వరుం దోడ్కొని రండని పంచిన వార లరిగి ప్రభాకరవంశరత్నా
కరచంద్రుఁడగు నమ్మానవేంద్రునిం గని, జనకవచనప్రకారం బెఱింగిం

చిన సభేందు వసిష్ఠాదిమహామునులును పుత్త్రమిత్త్రామాత్యాది
జనంబులును గొలువ నేతెంచి జనకునియాస్థానంబునఁ బ్రవేశించిన
వారల కందఱకు నుచితసత్కారంబులు గావించి సముచితాసనం
బులఁ గూర్చుండనియమించి, యానందభరితమానసుండై జనకుండు
దశరథున కిట్లనియె. ౮౭౬

గీ. పరగఁ బెండ్లికి లగ్ననిశ్చయముఁ జేయ
వలయు మీకింకఁ బెద్దలవలనఁ దెలిసి
యనిన ముదమంది యర్కవంశాభిరాముఁ
డగు నృపాలుండు జనకున కనియె నిట్లు. ౮౭౭

క. నరపాలక విను మస్మద
భిరతుల్ సుమతుల్ వసిష్ఠవిశ్వామిత్రుల్
గురుతరతపోధనుల్ ముని
వరు లేతత్కార్యభారవాహకులుగదా ! ౮౭౮

వ. కావున వీరలు సకలప్రయోజనంబులు నిర్వహింపంగలవారని పల్కి,
దశస్యందనుండు వసిష్ఠవిశ్వామిత్రుల కిట్లనియె. ౮౭౯

సీ. మునివర్యులార ! రాముని వివాహము తోడఁ
దక్కిన మువ్వురు తనయులకును
బరిణయంబులు సేయ భావించితిని గాన
మీమనంబుల నిట్టిమేలు దలఁచి
జనకనందన నూర్మిళను లక్ష్మణునకును
వరగుణుండగు కుశధ్వజుని సుతల
భరతశత్రుఘ్నుల కిరవొంద నిమ్మని
జనకభూపాలుని సరవి నడుగుఁ

గీ. డనిన వా రట్ల యగునని యడుగ జనకుఁ
డాత్మ నెంతయు సంతోషమంది యట్ల

నాతనూజల నొసఁగెద నాఁగ, వినుచుఁ
బఙ్క్తిరథుఁడాత్మ సంతసంబడియె నంత. ౮౮౦

క. అమ్మునివరు లాత్మల యం
దిమ్ములఁ బరికించి విబుధు లెన్నఁగ శుభల
గ్నమ్మొకటి నిశ్చయించిరి
యమ్మనుజాధిపులు మిగుల హర్షింపంగన్. ౮౮౧

వ. అంత దశరథేశ్వరుండు జనకమహీపాలు వీడ్కొని, సపరివారుండై విడిదల కరిగి స్నానసంధ్యాద్యనుష్ఠానభోజనాదికరణీయంబులు సల్పుచు సుఖంబుండె; జనకుండును గొల్వు చాలించి, యభ్యంతర మందిరంబున కరిగి, యథోచితప్రవర్తనుండయ్యె ననంతరంబ. ౮౮౨

గీ. కౌసలేయు వివాహంబుఁ గనఁగ మాకు
ననిమిషత్వంబు సార్థకంబగును రండ
టంచు దివిజులఁ బిలువంగ నరుగుకరణిఁ
దరణి యస్తాద్రిమరువున కరిగె నంత. ౮౮౩

క. శ్రీరామ పరిణయోత్సవ
మాహ్లాదింజూడఁ దలఁచి యమరులు ముద మే
పారఁగ వెలిఁగించు మతా
బాణీలని మింటఁ గుముదబాంధుఁడు పొడమెన్. ౮౮౪

ఉ. ఆసమయంబునన్ మునికులాగ్రణియైన వసిష్ఠుఁ డర్మిలిన్
భాసురతేజుఁ బఙ్క్తిరథు భానుకులాగ్రణిఁ జూచి పల్కె నో
వాసవతుల్య! పుత్త్రులవివాహము లొప్పఁగఁ జేయు మియ్యెడన్
డాసెను భద్రలగ్నమనినన్ మునిపల్కులు వించు నెమ్మితోన్. ౮౮౫

క. మునులున్ భూసురులున్ దన
తనయులు మిత్త్రులు సమాత్యతతులు పురంధ్రీ
జన కవిగాయకభటులున్
దనతోఁ జనుదేర వెడలి దశరథుఁ డంతన్. ౮౮౬

సీ. వందిమాగధులు కైవారంబులొనరింపఁ
బౌరాంగనలు సేసఁబ్రాలఁ జల్ల
వారాంగనలు నాట్యవైఖరిఁ జెన్నొంద
భూసురాశీర్వచస్స్ఫూర్తు లమర
వేణువీణాశంఖవివిధధ్వనులు గ్రాలఁ
గరదీపికానీకకాంతు లడర
ముందటికేఁ దెంచి కొందఱు సుందరుల్
హాళిమీఱంగ నివాళు లిడఁగ

గీ. కాహళీభేరికా మృదంగ స్వనములు
మిన్నుముట్టంగ మేడల మెలఁగు రాజ
బింబవదనలు చూచి మోదంబుఁ జెందఁ
జెలఁగి వీథులయందు వేంచేయుఁదొడఁగె. ౧౧౭

గీ. బాణకారులు వేడ్కతో బార్లుదీర్చి
వరఁగ లంకాపురుల్ మతాబాలు చిచ్చు
బుడ్లు జువ్వలు గాల్పఁదద్భూరి రుచులఁ
బట్టపగలని తోఁచె నప్పట్టుసంకు. ౧౧౮

క. జువ్వలు గగనంబునకున్
రివ్వనఁ జని యచట విస్ఫులింగచయంబుల్
నివ్వటిలఁ జేయఁగా నవి
యవ్వేళను దార లనఁగ నగపడుచుండెన్. ౧౧౯

గీ. పౌరవీథులయం దిట్లు భద్రవైభ
వంబు దీపింప వేవేగ వచ్చివచ్చి
సకల జనములతో దశస్యందనుండు
జనకభవనంబు దరిఁజేరుసమయమునను. ౧౨౦

ఉ. అంగన లంతరంగములయందు ముదంబులు పెంపుఁజెంద సా
రంగగతిప్రచారములు రాజిలుభూషల మేను లొప్పఁగా

ముంగలి కేఁగుదెంచి తమముద్దుమొగంబులు తేటలూరఁగా
బంగరుపళ్లెరంబులను బట్టిరి చిత్రముగాఁగ నారతుల్. ౨౯౧

ఉ. ఆరతి యిచ్చువేళ నొకయంగన నల్లని కల్వఱేకులన్
సారెకుఁ గేరుకన్నులను జక్కని బంగరుపళ్లెరంబుమేల్
తీరు గనంగ నం దమరు దీపము లోచనకాంతియుక్తమై
చారుసురేంద్రనీలమణిచందముఁ గనుఁబట్టు నింతగన్. ౨౯౨

వ. అనంతరంబ. ౨౯౩

గీ. చారుసహకారపల్లవతోరణములఁ
దనరు పందిళ్లు ద్వారముల్ దాఁటి సరగఁ
బ్రకటమౌక్తికరంగవల్లికలనొప్పు
గలుగు భవనాంగణమ్ములు గడచి చనుచు. ౨౯౪

క. పరిణయయోగ్య చతుర్మం
దిర మధ్యప్రాంగణంబు దివ్యాభరణాం
బరవనితాతతి నజ్జన
వరుఁడు ప్రవేశించె సపరివారుం డగుచున్. ౨౯౫

వ. అంత. ౨౯౬

క. మునివరుఁ డరుంధతీపతి
యినకులభవులైన మానవేంద్రుల క్రమముల్
శుభతరతల్లక్షణములు
వినిపించెన్ సకలజనులు వేడుక నొందన్. ౨౯౭

సీ. మానితగుణుఁడు శతానందుఁ డంతట
జనకభూపాలు వంశక్రమంబు
నెమ్మిఁ జెప్పఁ దలంచి నిమిచక్రవర్తి మొ
దలుగాఁగ నాతని కులమునందుఁ
గలుగు రాజన్యులఁ గ్రమముగాఁ జెప్పుచు
వారి సత్యవినీత్యవార్యశౌర్య

ధైర్యసత్కీర్తి గాంభీర్యాదిగుణములు
దెల్పిన విధువా రనల్పగతిని
గీ. సంతసించుచునుండ నాజనకనృపతి
పెండ్లికొమరులకును దగు పెండ్లికాంతు
లకును మంగళస్నానములను ఘటింపఁ
డనుచుఁ బుణ్యాంగనలఁ బల్క వినుచు వేగ. ౨౯౮
సీ. శ్రీకరకలిత చామీకరకంకణ
నాదముల్ చెవుల కానంద మొసఁగఁ
జనుదోయి భారంబు సైఁపని సన్నంపుఁ
గౌను లేఁదీగలు కంప మొందఁ
జెలువైన గబ్బిగుబ్బల పైనిఁదీసగాఁ
దారహారంబులు తాండవింపఁ
దమ్ములపై మరందము జాలువాఱిన
మాడ్కి మోములను జెమ్మటలు జార
గీ. రాజమండలముఖులు శ్రీరామునకును
వసుమతీజకుఁ దక్కినవారలకును
బరిమళించుచునున్న సంపంగినూనె
తోడఁ దల లంటి రెదల సంతోష మొదవ. ౨౯౯
గీ. పిదపఁ గస్తూరితోడను మెదిచినట్టి
చందనంబులు మేనుల యందు నలిచి
యలరు పన్నీట జలకంబు లాడఁజేసి
కురుల తడిమొత్తి క్రొమ్ముడుల్ గూర్చి మఱియు. ౩౦౦
క. తిలకములు దిద్ది చందన
మలఁది వరాంబరముదీర్చి హాటకరత్నో
జ్జ్వలభూషల నిడి యంబర
ములుగట్టి సుగంధమాల్యములువైచి రహిన్. ౩౦౧

వ. మఱియును బరిణయసమయోచితాలంకరణంబు లన్నియుం గావించి
యమ్మిమ్మంచుబోల్లు పెండ్లికొడుకులఁ బెండ్లికూఁతులం గై సేసితిమని
జనకున కెఱింగించిన, నతండు ముదితుండై శతానందసహితుండగుచు
మృగమదగంధబంధురంబును, విమలమౌక్తికరంగవల్లీవిరాజితంబును,
సువర్ణమణిగణ రమణీయస్తంభాభిరామంబును, భద్రకుంభ శోభి
తంబును నవ్యభవ్యద్రవ్యభాసురంబును, సమస్తజనపరివృతంబునునగు
వివాహవేదికం గనకాసనంబుల శ్రీరామ లక్ష్మణ భరత శత్రుఘ్నులం
గూర్చుండంజేసి యున్నసమయంబున. ౬౦౨

క. ఇదె సుముహూర్తం బిప్పుడె
గదిసెను బరిణయముసేయఁ గావలె ననుచున్
ముదమున నార్యులు దెల్పఁగ
ముదిరధ్వను లట్ల తూర్యముల రొదలొప్పన్. ౬౦౩

క. జనకధరాపతి రామున
కును మధుపర్కంబు లొసఁగి కోర్కులు మీఱన్
వనజాతములను బోలు న
తనిపదములు గడిగి విమలతరసలిలములన్. ౬౦౪

గీ. కనక పాత్రాంతరాళసంకలితములగు
రామపాదోదకములు శిరంబునందుఁ
దాల్చి ధన్యుఁడనైతి నిద్ధాత్రి నంచు
సంతసించునుఁ బిదప సజ్జనులు పొగడ. ౬౦౫

చ. కనకాంగిన్ హరినీలకుంతల లసత్కంజాతపాణిన్ సులో
చనయుగ్మన్ గజరాజగామిని శరచ్చంద్రాననన్ భూమిజా
తను సీతారమ ధారవోసెఁ దనుమధ్యన్ రాఘవోర్వీశనం
దనచూడామణి రామమూర్తికి సుధాంధస్తుత్యసత్కీర్తికిన్. ౬౦౬

వ. అప్పుడు. ౬౦౭

శా. వారాంభోజముఖుల్ నటింపఁ గవులున్ వర్ణింప గాతల్ మహో
దారుల్ గీతము లుచ్చరింప మునిబృందం బాత్మమోదింపఁగాఁ
బారావారమురీతి వాద్యతతి నిస్సాణంబుఁ బెంపన్ "ధృవం
తేరాజావరుణో" యటంచు విబుధుల్ దీవింపఁగన్ సొంపుగన్. ౯౦౮

క. అంగజనిభుఁడగు రాముఁడు
రంగద్గుణశాలి లోకరక్షణమతి సీ
తాంగనకంఠమునం దిడె
మంగళసూత్రంబు ప్రౌఢిమం గళలొప్పన్. ౯౦౯

వ. అయ్యవసరంబున. ౯౧౦

క. అచ్చరలాడిరి పాడిరి
ముచ్చట గంధర్వు లెల్ల మునివరు లెదలన్
జెచ్చెర సంతోషించిరి
హెచ్చుగ నాదిత్యభేరు లెల్లన్ మ్రోసెన్. ౯౧౧

క. క్షితిజాత లక్ష్మి, రాముఁడు
సితకమలాక్షుండు, వీరిచే మాకు మహో
న్నతసౌఖ్య మబ్బు ననుచున్
గుతుకంబునఁ బుష్పవృష్టి గురిసి రమర్త్యుల్ ౯౧౨

వ. అంత. ౯౧౩

సీ. సాధుసన్నుతుఁడైన జనకభూపతి దన
తనుజకుఁ దమ్ముని తనయలకును
బరిణయంబులు సేయ భావించి వరులకు
మధుపర్కము లొసంగి మఱియుఁదగిన
సత్కారములు చేసి సరగున నూర్మిళ
సౌమిత్రి కిచ్చెను సంభ్రమమున
మాళవి భరతకుమారుని కర్పించె
శ్రుతకీర్తి నిచ్చె శత్రుఘ్ననకును

గీ. వరుసఁ దత్కన్యకలఁ గొని వారు దమకుఁ
బుడమివేల్పులు దీవన లిడుచునుండ
నిగమవచనోక్తవిధినిఁ గన్నియలమెడలఁ
గలిత మంగళసూత్రముల్ గట్టి రెలమి. ౯౧౪

క. అంతట రాముఁడు సీతా
కాంతయు నొండొరుల మస్తకములఁ గడు ని
శ్చింతత ముత్తెపుఁదలఁబ్రాల్
వింతగఁ బోసి రెల్ల విబుధులు మెచ్చన్ ౯౧౫

శా. గౌరీపూజ లొనర్చి మానసములన్ గళ్యాణ మర్థించి తి
త్సారానుగ్రహలబ్ధశోభనము సందంబొప్పఁగాఁ బూనుచున్
దా రాజిల్లుచు నున్న చంద్రముఖి సీతానామహారాద్యలం
కార న్రాముఁడు సప్తపాదములు ద్రొక్కంజేసెనుత్సాహియై. ౯౧౬

క. పూజితచరిత్రయగు ను
ర్వీజాసతిఁగూడి జాతవేదునియందున్
లాజలహోమము చేసెను
రాజన్మతి రాఘవుండు రహి నవ్వేళన్ ౯౧౭

క. క్షితిపతినుతుఁడగు రాముఁడు
ఘృతసమిధాదికములవలనఁ గీలిని సంత
ర్పితుఁ జేసె నిగమవచనో
దితపద్ధతి దప్పకుండఁ దేజం బెసఁగన్. ౯౧౮

వ. అవ్విధంబున లక్ష్మణభరతశత్రుఘ్నులును, వైవాహిక క్రియాపర
తంత్రులై దమ్ముంజూచుచున్న సకలజనంబులకు నేత్రోత్సవంబు
సంపాదించుచుండి, రిట్లు పాణిగ్రహోత్సవానందిత హృదయారవింద
లగు నలుగురు పెండ్లికొమరులుం బెండ్లికూఁతులును బ్రదక్షిణపూర్వ
కంబుగా హీతిహోత్రున కరుంధతీవసిష్ఠులకుఁ గౌశికాదిమునిజనంబుల
కుం దశరథజనకులకు, మఱియుం దగిన విద్వత్సమూహంబులకుం

పురంధ్రీమణులకుం గ్రమంబున నమస్కరించి, తదాశీర్వచనంబులం
గైకొనుచుఁ దేజరిల్లుచుండి రనంతరంబ. ౯౧౯

సీ. దశరథావనిపతి ధరణీసురవర్యులఁ
గనుఁగొని మోదంబు గడలుకొనఁగ
నమితసంఖ్యల సువర్ణాంబర మాణిక్య
భూషణంబు లొసంగి పొల్పుమీఱఁ
గవిశిఖామణులకు గాయకోత్తములకుఁ
గామితార్థములిడి గారవించి
వందిమాగధులకు వైతాళికులకును
వారకాంతామణీ వర్గములకు

గీ. వలయు నన్నిపదార్థముల్ వరుస నొసఁగి
మఱియుఁ దగువారి కందంద మాన్యలీల
సకలవస్తువు లిచ్చుచు సాధునుతులు
గాంచి వెలయుచునుండె నఖండమహిమ. ౯౨౦

క. సీతాకల్యాణోత్సవ
మీతతిఁ గనుఁగొనుటచే నహీనప్రమదో
పేతులమైతి మటంచును
గీతంబులు పాడి రపుడు కిన్నరులు నరుల్. ౯౨౧

గీ. తనయులకుఁ బెండ్లి గావించు దినములందు
జనకభూతలపతి సర్వజనములకును
షడ్రసోపేతములగు భోజనము లిడుచు
దేవమానవవినుతుఁడై దేజరిల్లె ౯౨౨

వ. ఇట్లతిరమణీయంబై పరిణయమహోత్సవంబు ప్రవర్తిల్లుచుండ వాస
రచతుష్టయానంతరంబున వజ్రవైడూర్యవిద్రుమనీలగోమేధిక పుష్య
రాగపద్మరాగమరకతమౌక్తికరత్నంబులచేత రచియించిన ప్రోలియం
దు నవ్వధూవరులు ప్రవేశింప నాకబలివిధానంబును యథాక్రమం
బున నయ్యె; నయ్యవసరంబున ౯౨౩

క. సంచితజనమోదములై
వంచితసురభేరికాంబువహ వాదములై
పంచమహావాద్యంబు లు
దంచితగతి వెలయుచుండెఁ దఱుచుగ నచ్చోన్. ౯౨౪

క. కాంతలు సమయోచితగతి
స్వాంతంబుల నంకురించు సంతసములచే
నింతైన శంకలేక వ
సంతంబులు జల్లులాడ సాఁగిరి తమలోన్. ౯౨౫

వ. అప్పుడు రామలక్ష్మణ భరతశత్రుఘ్నులం దత్కళత్రంబులం గాంచి
యానందించుచున్న బుధజనులు వారలం గ్రమంబున వర్ణింపఁబూని
రెట్లనిన. ౯౨౬

క. కంటిరె రాముని నీతని
వంటి మహాపురుషు ధీరవరు గుణశాలిన్
గంటిమె మెచ్చఁటనైనన్
వింటిమె పరికింప నితఁడు విష్ణుండుఁగదా! ౯౨౭

గీ. కుందమందారధవళారవిందబృంద
చందనసుకీర్తి రాజన్యవందనీయుఁ
డిందిరాజాతసుందరుం డిందువదనుఁ
డిందిరాజాతిఁగూడి చెలొవ్వొందె నహహ! ౯౨౮

సీ. నీరజాతాక్షుఁడై నీలధారాధర
శ్యాముఁడై హేమవస్త్రములఁ దనరి
శ్రీగల నామంబుఁజెంది సర్వజ్ఞుఁడై
రాజశేఖరుఁ డనఁ దేజరిల్లి
అజపితామహ వరాఖ్యాశోభియగుచును
సుమతి వాక్పతి యన సొంపు మీఱి
వసుపతియై యరివ్రజహర్షదుండై ప్ర
తాపియై లోకబాంధవతి నలరి

గీ. యున్నసీరాము వర్ణింపఁ బన్నగేంద్ర
ధాతలకునైన వశమౌనె తథ్యమరయ
హరిహరబ్రహ్మ పంకజాప్తాత్ముఁ డితఁడు
గాకయుండినఁ దత్సమఖ్యాతిఁ గనునె. ౨౯

ఉ. మందరశైలధీరు నసమాన పరాక్రమశాలి మాలికా
చందనభూషణాన్వితు విశాలయశున్ నవహాటకోల్లస
త్సుందరమూర్తి నాత్తపరిశోభితకాంచనవస్త్రయుగ్ము నె
న్నందగు వాని లక్ష్మణుఁ గనందగు సీతని నూర్మిళాపతిన్. ౩౦

క. భరతుని ముఖలీలాజిత
భరతుని సద్గుణమణీవిభాస్వచ్చరితున్
సరసాగ్రణిఁ గనుఁగొంటిరె
వెరవొప్పఁగ నున్న మాళవీనాయకునిన్. ౩౧

క. అన్నలకడఁ గడుభక్తిని
మన్ననసేయుచును మెలఁగు మాన్యుని నితనిన్
దిన్నగ నవలోకింపరె
సన్నుతు శ్రుతకీర్తివరుని శత్రుఘ్నాఖ్యున్. ౩౨

క. ఇందిర యనఁగాఁ దగు నిం
దిందిరసమవేణి ఘనమతిం జంద్రాస్యన్
కుందరదనాళి లసదర
విందాక్షిన్ సాధ్వి సీత వీక్షించితిరే. ౩౩

గీ. విబుధగణము లెపుడు వినుతింపఁ దగియెడు
మగఁడు గలుగఁగోరి జగతిలోన
విబుధగణము దన్ను వినుతింప మెలఁగు సీ
రామభార్య గాదె రామభార్య. ౩౪

సీ. చక్రవాకద్వంద్వచారుపయోధర
వారిజవదన యావర్తనాభి

కంబుకంఠి తరంగకమనీయవళి హంస
యాన సత్కోకనదారుణోష్ఠి
సైకతశ్రోణి విసారవిలోచన
చంచరీకాలకజాల రమ్య
భాసురకల్హారపాణి ఫేనస్మిత
మధురామృత విరాజమానవాణి

గీ. గానవిశ్రాంత వాహినిగాఁగ నొప్పు
నట్లు గాకున్న నూర్మిళ యనఁగఁదగునె
లక్ష్మణునిపత్ని దీనిసులక్షణముల
వర్ణనముసేయఁ దరమె యెవ్వారికైన. ౯౩౫

క. సిరిగల కన్నులుగలిగిన
తరుణీమణి యిదియగానఁ దథ్యముగాఁగన్
బరఁగెను మాలవినాఁగను
భరతునిసతి జగతినిట్టి భామిని గలదే. ౯౩౬

క. తనసాటి వారిలోపల
ఘనకీర్తులు గలిగి వెలయు కాంతామణిగా
వున శ్రుతకీర్తి యనంగాఁ
దనరున్ శత్రుఘ్నపత్ని దర్శింపంగన్. ౯౩౭

వ. అని యిట్లనేకు లనేకవిధంబులం బ్రశంసించుచున్నంత సహోదరస
హితుండై జనకమహీశుండు దశరథేశ్వరున కిట్లనియె. ౯౩౮

క. మాకన్నెలఁ గోడండ్రుగఁ
గైకొంటివిగాన మేము కడుధన్యులమై
లోకములో వెలసితిమి ది
వాకరకులజాత నృపతివర్గవతంసా ౯౩౯

వ. అనిన నతం డతని కిట్లనియె. ౯౪౦

గీ. ధర్మగుణశాలి వరకుశధ్వజ వరుండు
తతభుజాటోపజితకుశధ్వజపరుండు
జనకుఁడను వార్తమించె నిజ్జగతియందు
నీచరిత్రంబు నాకు వర్ణింప నగునె. ౯౪౧

క. నీతనయుల నీతనయుల
నీతతి నానందనులకు నీ వొసఁగుటచే
నీతివిశారద జనకమ
హీతలవర మత్కులంబు హెచ్చె ధరిత్రిన్ ౯౪౨

వ. అని యగ్గించుచున్న సమయంబునం గౌశికమునీంద్రుండు సంతుష్టాంతరంగుండై జనకదశరథుల నాశీర్వదించి, వసిష్ఠాదిమహామునులం దక్కినవారల వీడ్కొని హిమశైలంబున కరిగె; నంత మిథిలాధీశ్వరుండును గూఁతులకు నుచితవాక్యంబుల నయవిశేషంబు లుపదేశించి, నూతనదివ్యాంబరాభరణ మణికనకచందనాగరు కస్తూరికాదు లొసంగి రాఘవులకుఁ గరితురగరథపదాతి కనకాంబరాదులు కానుకలిచ్చి మన్నించి దశరథేశ్వరు వీడ్కొల్పిన నతండు పుత్రవధూమిత్రామాత్య బంధుగణవాహినీ సమేతుండై యయోధ్యాపురంబునకు నరుదెంచునెడ మార్గంబున, ప్రళయకాల కీలిపగిది దక్షాధ్వరసమయచండకోపసహిత వీరభద్రుమాడ్కి వెలుఁగు భార్గవరాము కుఠారచాపబాణధారిఁ గనుచు. ౯౪౩

క. అందఱు డెందములందున్
గొందలపడుచుండ నంత గొబ్బునఁ బత్తి
స్యందనుఁ డెదురేఁగుచు మది
యందున్ గడుభక్తి వెలయ నారామునకున్. ౯౪౪

గీ. అర్ఘ్యపాద్యము లొసఁగిన నాదరింప
కతఁడు రాఘవుచెంతకు నరుగుదెంచి
దీప్తపావకుచందానఁ దేజ మెసఁగ
నిలిచి యున్నంత రఘురాముఁ డలమి మ్రొక్కి ౯౪౫

వ. అతని తేజోవిశేషంబున కచ్చెరుపడుచుండ రామచంద్రునకుఁ బరశు
రాముం డిట్లనియె, ౯౪౬

ఉ. నీవరవిక్రమంబు విని నెమ్మదిలోన సహింపలేక నీ
లావు గనంగ వచ్చితిని లక్ష్మణుఁ డీవును గూడి చాపవి
ద్యావిదులైతి రంట విబుధస్తుతు లొందితిరంట బల్మిచే
శైవశరాసనంబు లఘుపారముఁ జేసితివంట రెంటుగన్. ౯౪౭

క. విలు విఱుచు మాత్రమున ని
న్నలఘుబలుం డనుచు జనకుఁ డాత్మఁ దలఁచుచున్
లలి నొసఁగె నీకుఁ దనసుత
నలివేణిని సీత నృపతు లవివేకులు గా ౯౪౮

గీ. చివుకు విల్లు విఱచి సీతను జేకొను
నంతమాత్ర గర్వ మందరాదు
చేవగలుగు నాదుసింగాణి యెక్కిడి
శరముఁగూర్చి గర్వపరుఁడ వగుము. ౯౪౯

క. సీతోడ రణముఁ జేయుఁగఁ
జేతోమోదంబుగలిగి చేరితి నిటకున్
నా తెఱఁ గిటు లెఱిఁగించితి
భీతిల్లక నిలిచిపోరు బీర మెలర్పన్. ౯౫౦

క. ముయ్యేడుమార్లు నృపతుల
కయ్యంబులఁ దునిమినట్టి ఘనుఁడను నను నీ
వియ్యెడ ననదుగఁ జూడకు
మయ్యా భృగురాముఁ డనఁగ నమరినవాఁడన్. ౯౫౧

క. రాముఁడన నే నొకండన
భూమిస్థలి వీరులందుఁ బొగడిక గంటిన్
వేమఱు మదస్యవీరుని
రాముని గీముని నెఱుంగ రఘువంశభవా! ౯౫౨

క. అనవుడు దశరథుఁడెంతయు
మనమున బెగడొంది యతని మాన్యచరిత్రున్
ఘనతరకుఠారధారా
వినిహతనృపు రాము నిట్లు వేఁడఁదొడంగెన్. ౯౩

ఉ. బాలుఁడు రామచంద్రుఁడు కృపాయుత! క్రొత్తగఁ బెండ్లియైనవాఁ
డీలలితాంగుఁ బ్రోవ నిఁక నెవ్వరు గల్గుదు రీవె కాక ము
న్నాలము చేసి నేరఁడు మహాత్ములజాడ లెఱుంగ లేఁడు నీ
జాలిగ వేఁడుకొందు నను సమ్మతిఁజూచి కుమారుఁ బ్రోవవే. ౯౪

క. వరగుణుఁడగు కశ్యపునకు
ధరయెల్ల నొసంగినట్టి దాతవుగాన
కర మర్థి నిన్ను వేఁడెదఁ
జిరపుణ్యా యోగివీరశేఖరగణ్యా. ౯౫

క. శ్రుతులన్ని చదివి తద్గత
మతి విజితేంద్రియుఁడ వగుచు మానివరుఁడవై
సతతము సన్నుతిఁ గనుసీ
కతికోపము దగునె యిటు లహఃపతితేజా! ౯౬

గీ. అనుచుఁ బ్రార్థింప నమ్మాట లాదరింప
కపుడు జమదగ్నిమునిసుతుం డధికరౌద్ర
రసము దీపించుచుండఁగా రామభద్రు
సుజనరక్షావినిద్రుని జూచి పలికె. ౯౭

గీ. నాకు గురుఁడైనయట్టి పినాకిధనువు
విఱిచినాఁడవుగాన నివ్వేళ నిన్ను
నిగ్రహించెద నిఁక రా దనుగ్రహంబు
కోరి భీతిని బ్రతిమాలుకొనిన విడువ. ౯౮

గీ. రాజశబ్దంబు మత్కర్ణరంధ్రమునను
బడిన ఘృతదీప్తిఁ బావకుభంగి రోష
మడరు రాజవు రాముఁడవైన నిన్నుఁ
గాంచి యూఱక యెట్లు సహించియుందు ౯౫౯

వ. అదిగావున. ౯౬౦

క. అండజపతిగమను ధను
ర్దండము మత్కరమునందుఁ దనరుచునుండన్
దండములు మాని యిదె కో
దండముఁగొని బల్మిఁజూపు దశరథపుత్రా! ౯౬౧

చ. అనుడు విభాకరాన్వయమహాంబుధిసోముఁడు రాఘవుండు పా
వనచరితుండు దివ్యమునివంద్యుఁడు భార్గవుఁ బల్కె నీకు నే
ముని వని పెద్దవాఁడవని మ్రొక్కితిఁగాని ధనుర్ధరుండనై
యని యొనరింపలేకద భయంపడి కాదు కృశాత్మభూసురా! ౯౬౨

వ. అనిపల్కి తదవసరంబున. ౯౬౩

ఉ. వాసవవిక్రముండు రఘువర్యుఁడు భార్గవరాము వేఁడి బా
ణాసన మందికొంచు రయమారఁగ సజ్యముచేసి బంధురో
ల్లాసముతోడ వాల్పఁగొని లాఘవ మొప్పఁగఁ గర్ణమంద రాఁ
దీసి గుణధ్వనుల్ సలిపి దివ్యశరంబు సమర్చి లీలతోన్. ౯౬౪

క. నావిశిఖ మమోఘం బిది
గావున నీపాదయుగము ఖండింపుదు భూ
దేవా భార్గవ! యనినన్
దా విని భృగురాముఁ డెదను దల్లడపడుచున్. ౯౬౫

క. బలతేజోరహితుండై
చల ముడిగిన మతిని రామచంద్రునితోడన్
బలికెను మృదుతరభాషణ
ముల సాత్త్వికవృత్తి నిక్కముగఁ దోఁపంగన్. ౯౬౬

సీ. రామ రాఘవ పాండురాజీవలోచన
రాజవందిత పదాంభోజయుగళ
తాటకాంతక బాణదళితనిశాచర
శరదిందుచంద్రికాచారుకీర్తి
కౌశికయాగరక్షాదక్ష యాత్మ ద
ర్శనపవిత్రీకృతమునికళత్ర
వర్షావసరవారివాహసన్నిభగాత్ర
సారసమిత్ర లసత్ప్రతాప
గీ. దశరథావనిపాలనందన మహాత్మ
పాలితాఖిలలోక కృపాసముద్ర
భూసురావననిరత సీతాసమేత
నిన్ను నతిసేయ నేర్తునే నిగమవినుత. ౯౬౭
గీ. జానకీనాథ నీవు నిశ్చయముగాఁగ
మనుజరూపముఁ గనినట్టి మాధవుఁడవు
గాక యుండిన నా చేతికార్ముకంబు
నెక్కు వెట్టంగ శక్యమే యేరికైన. ౯౬౮
క. నీకును వానికి భేదము
లేకుండఁగ నిట్లు కుండలిశయాంశము చే
లోకమునఁ బుట్టినారము
వైకుంఠునిమహిమ నెన్నవశమే విధికిన్. ౯౬౯
క. నిన్నొకటి వేడుకొనియెదఁ
గ్రన్నన నామనవి నీవు గైకొనవలయున్
సన్నుతగుణ మణిభూషణ
యన్నాయని పొగడి మఱియు నతఁడిట్లనియెన్. ౯౭౦
గీ. తొలుతఁ గశ్యపునకు నిలయెల్ల నొసఁగితి
నవని విడిచి యేఁగుమనియె నతఁడు

తాన మనములో ముదంబొప్పఁగ మహేంద్ర
నగనివాసినై తి నాఁటఁగోలె. ౯౭౧

వ. అదిగావున. ౯౭౨

సీ. ప్రతిదినంబు మహేంద్రపర్వతంబునకు సా
యంకాలమునకు నే నరుగవలయుఁ
గాన నాపాదయుగంబు దున్మాడక
కరుణింపవలయు నీ వురుబలాఢ్య
రాఘవ నీకు శరం బమోఘముగాన
నరగున మత్పుణ్యసంచయంబు
విదళింపు మనిపల్కి వినుము నారఘురాముఁ
డతఁడు గోరిన యట్టులాచరింపఁ

గీ. పరమసంతోషకలితుఁడై భార్గవుండు
రామచంద్రునివలనొని రయముతోడ
దశరథేశ్వరు చెలిమి నొందఁగ నతించి
వినయరీతి నిజస్థానమునకుఁ జనియె. ౯౭౩

వ. అంతకుమున్న మహావీరులగు రఘురామ భృగురాముల పరాక్ర
మంబు లరయుటకు నరుగుదెంచియున్న పంకజాసనపాకశాసనప్ర
ముఖ బృందారకులును గరుడగంధర్వకిన్నరకింపురుష యక్షరక్షస్సిద్ధ
చారణాదిదేవయోనులును బహువిధంబులగు సాధువాదంబుల
నారామభద్రుం బ్రశంసించి కుసుమవర్షంబులుగురియించి, యంతర్ధా
నంబు నొందిరనంతరంబ. ౯౭౪

క. తనతనయు విక్రమమునకు
మనమున మోదించిగుణసమంచితుఁ డజనం
దనుఁడు సపరివారుండై
చనుదెంచె నయోధ్యకడకు సన్నుతులొప్పఁగ. ౯౭౫

గీ. ఇట్లువచ్చిన నవ్వార్త యెఱిఁగి పౌరు
లెలమి నెదురేఁగి బహువిధంబుల నుతించి
తోడుకొని రాఁగ నాలంవు వేడుకలరఁ
బురముఁ జొచ్చెను నవపురందరుఁ డనంగ ౯౭౬
వ. ఇట్లు పురంబుఁ బ్రవేశించి ౯౭౭.
క. రాజీవముఖులు వెస నీ
రాజనము లొసంగ వందిరాజి నుతింపన్
రాజిత గణికాజనమణి
రాజిలు నటియింపఁ దూర్యరవము లు చెలఁగన్. ౯౭౮
మ. జగతీనాయకుఁ డాత్మమందిరము నిచ్చంజొచ్చె నవ్వేళఁ ద
న్మృగనేత్రల్ సకళత్రులైన సుతులన్ వీక్షింప నేతెంచిరన్
నగవుల్ మోముల నంకురింపఁగ మహానందాప్తులై వారలున్
దగఁగౌసల్యకుఁ గైకకున్ వరసుమిత్రాదేవికిన్ మ్రొక్కినన్. ౯౭౯
గీ. పుడమితేని సతులు కొడుకులఁగోడండ్రఁ
గాంచి ప్రేమరసము లంచితముగ
మించియుండఁ గౌఁగిలించుచు దీవించి
సంతసించి రాత్మసరసిజముల. ౯౮౦
వ. తదనంతరంబ. ౯౮౧
చ. సతులు తనూజులున్ దనయజాయలు నాత్మల మోదమందఁగా
సతతము శోభనంబుల నిశాంతము శోభిలుచుండఁగాఁ బురో
హితులునుబంధువుల్ హితులు హెచ్చుగ మెచ్చఁగ మంత్రివర్గముల్
క్షితితల మెల్ల నేలె నృపశేఖరుఁ డెంతయు నీతిచాతురిన్. ౯౮౨
క. అనిచెప్పిన విని పుట్టం
జనియించిన యట్టిమౌని సరసిజభవనం
దనుఁగని యవ్వలికథ నా
కనఘా! కృపతోడఁ జెప్పుమని పల్కుటయున్. ౯౮౩

గర్భస్రగ్విణీభుజంగప్రయాతద్రుతవిలంబిత వృత్తసీసము:—

ఈశానభూధరా ధీశ్వరోద్భూత దా
　　　రాస్వతాశాకుంజరాస్యజనక
ధీశాలి మాధవత్రీశసన్మానిత
　　　ప్రాభవాఢ్యా భర్గభావజారి
యవిరళద్యోధర ణ్యాదికాస్తోకత
　　　స్వష్టకార్యావసిస్థాదివినుత
యగచాపగోపురి స్థారి రాష్ట్రోరదో
　　　ర్గర్వహారీశరత్కంధరాధ
శివమహేశ్వర శ్రీకళ చిన్మయాత్మ
భువనరక్షణ భోగివిభూషణాళి
దివిజవంద్య నదీధర దీనపాల
ధవలసన్మృదుభాషణ భద్రదాత. ౯౮౪

సగర్భ మత్త కందసీసము:—

విజితనాగాసుర వీరపంచముఖ భ
　　　స్మీభూత పుష్పాయుధాధవాఖ్య
మహిత నారాయణ మార్గణా యనఘన
　　　ర్వేపాగిరీశా శివా శరణ్య
వితతకారుణ్య సువిక్రమానిటలనే
　　　త్రాపన్నగేడ్భూషణా పురారి
సుకృతి సంస్తుత్యవిశుద్ధమానసపినాకి
　　　పార్వతీవల్లభా—పరార్థ్య
హర కువలయాప్త శేఖర సరసిజభవ
హరిహయాద్యజరవరవంద్యా సురుచిర
గురుతరయశ శుభకర సుచరితసకల
వరద కరిముఖజనకా దివాకరాభ. ౯౮౫

కందమణి గణనికరము:—

సురనుత పురహర సురుచిర
కరుణాకర కరతలధృతఘనతరహరిణా
చిరతర గురుయశఃక్షితిధర
శరణాగత హృదయ కమలజనుతచరణా! ౧౮౬.

గద్య:—ఇతి శ్రీమదుమామహేశ్వర కరుణాకటాక్షసంలబ్ధసరస కవితా
ధారాసుధారసపాత్ర హరితసగోత్ర పవిత్రాపస్తంబసూత్రవినుత
బుధసమాజ మంత్రిప్రగడ వంశరత్నాకర ద్విజరాజ
శరభరాజామాత్యపుత్ర వివిధ విద్వజ్జనవిధేయ
సూర్యప్రకాశ నామధేయ ప్రణీతంబైన
సీతారామ చరిత్రంబను మహా
ప్రబంధంబునందు బ్రథ
మాశ్వాసము.

శ్రీ భీమలింగేశ్వరార్పణమస్తు.

ఆంధ్రసాహిత్యపరిషత్తు - ప్రతిష్ఠాపకులు.

శ్రీశ్రీ మహారాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు పిఠాపురము మహారాజావారు. పరిషద్యావజ్జీవాధ్యక్షులు.

హి. హై. శ్రీ వేంకటగిరి మహారాజావారు.

హి. హై. శ్రీ బొబ్బిలి మహారాజావారు.

ఉద్ధారకులు.

శ్రీరాజా వేంకటాద్రి అప్పారావుబహద్దరువారు- ఉయ్యూరు జమీందారువారు.

కార్యదర్శులు.

కిడాంబి రాఘవాచార్యులుగారు, ఎం. ఏ., బి. ఎల్.

వింజమూరి వేంకన్నపంతులుగారు, ఎం. ఏ.

కార్యనిర్వాహకసభాసభ్యులు.

దివాన్ బహద్దర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తినాయుడుగారు (కోశాధ్యక్షులు)

పెద్దాడ రామస్వామిగారు, ఎం. ఏ.

చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు.

సాహిత్యవిశారద కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు.

కో గా శివరాధశాస్త్రిగారు.

నిడుదవోలు వేంకటరావుగారు, బి. ఏ.

అళక్కి వెంకట్రామయ్యగారు.

కేశవరపు కామరాజుగారు.

పిళ్ళారిశెట్టి రంగబ్రహ్మరావునాయుడుగారు.

ప్రతివాదిభయంకరం పార్థసారథిగారు, బి. ఏ., బి. ఎల్.

శ్రీసూర్యరాయాంధ్రనిఘంటువు.

ద్వితీయసంపుటము.

ముద్రితమై విక్రయమునకు సిద్ధముగా నున్నది.

ఈ సంపుటమున 'క' మొదలు 'జ' వఱకు శబ్దములున్నవి.

సాదాప్రతి మూల్యము 4-0-0. మేలుప్రతి (Art paper) 5-0-0.

పోస్టువ్యయము ప్రత్యేకము. వర్తకులకు కమీషను ఈయబడును.

లక్షణసారసంగ్రహము.

చిత్రకవి పెద్దనకవిచే రచింపఁబడినది. చిరకాలమునుండి కాలగర్భమున నణఁగియున్న యీయమూల్యమైన లక్షణగ్రంథము నేఁటికి వెలువడినది. ఇది విపులమగు పీఠికలతోఁ గూడి చక్కఁగ ముద్రింపఁబడినది డెమీ్మ సైజు. పుటలు 146. మూల్యము 0-8-0 మాత్రమే.

కావ్యాలంకారచూడామణి.

పా ఠ భే ద ము లు.

పరిషత్పుస్తక భాండాగారమునందలి వ్రాఁతప్రతులలోని పాఠముల నెత్తి ముద్రితపాఠములతోఁ పాటు ముద్రించినారము. ఈగ్రంథము పరీక్షార్థులకు, విమర్శకులకు విశేషముగ నుపయోగించును.

వెల 0—6—0 మాత్రమే.

Printed by N. Achutaramiah at the Cocanada Printing Works Cocanada and Published by K. Raghavacharyulu, Secretary, Telugu Academy, Cocanada.